అక్షర విజేత

Email: vijethatelugudaily@gmail.com

రిపోర్టర్స్ కావలెను

బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885



తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231

RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

కావలెను

విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.

సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231



హైదరాబాద్ సంపుటి:05 సంచిక :168 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ శనివారం- 20 - డిసెంబర్ - 2025


## విజయవాడ-విశాఖ ఎయిరిండియా విమానం రద్దు




- విజయవాడ నుంచి విశాఖ వెళ్లాల్సిన ఎయిర్ ఇండియా విమానం రద్దు
- టేకాఫ్‌కు ముందు సాంకేతిక లోపాన్ని గుర్తించిన పైలట్
- ప్రయాణికుల భద్రత ద ృష్ట్యా సర్వీసును నిలిపివేసినట్లు ప్రకటన
- ప్రయాణికులకు హెూటల్ వసతి, టికెట్ రీఫండ్ ఆప్పన్లు
- ఇటీవల ఎయిర్ ఇండియా విమానాల్లో తరచూ తలెత్తుతున్న సమస్యలు

విజయవాడ నుంచి విశాఖపట్నం వెళ్లాల్సిన ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానాన్ని చివరి నిమిషంలో రద్దు చేశారు. టేకాఫ్‌కు సిద్ధమవుతున్న సమయంలో విమానంలో సాంకేతిక సమస్య తలెత్తడంతో ఈ నిర?యం తీసుకున్నట్లు సంస్థ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. వివరాల్లోకి వెళితే, విమానం బయలుదేరడానికి ముందు నిర్వహించే తనిఖీల్లో పైలట్ సాంకేతిక లోపాన్ని గుర్తించారు. మిగతా..2లో

## హైదరాబాద్ ఓల్డ్ సిటీలో రూ.400 కోట్ల విలువైన భూమిని కాపాడిన హైడ్రా



- పాతబస్తీలో 7 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం
- భూమి విలువ రూ.400 కోట్లు ఉంటుందని అంచనా
- దశాబ్దాలుగా కబ్జాలో ఉంచిన వారిని ఖాళీ చేయించిన అధికారులు
- హైడ్రా చర్యలపై స్థానిక ప్రజల హర్షం
- చెరువు, నాలాలను కూడా పునరుద్ధరించాలని విజ్ఞప్తి

హైదరాబాద్ : హైదరాబాద్ పాతబస్తీలో దశాబ్దాలుగా కబ్జాలో ఉన్న అత్యంత విలువైన ప్రభుత్వ భూమికి విముక్తి లభించింది. సుమారు రూ.400 కోట్ల విలువైన 7 ఎకరాల స్థలాన్ని హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ అండ్ రీసెర్చ్ అథారిటీ (హైడ్రా) శుక్రవారం స్వాధీనం చేసుకుంది. కోర్టు కేసులు, పోలీసు ఫిర్యాదులను సైతం లెక్కచేయకుండా ఆక్రమణదారులు ఏర్పాటు చేసిన మిగతా..2లో

## ప్రజావాణిలో 74శాతం ఫిర్యాదులు పరిష్కరించాం



- ప్రజావాణి ప్రారంభించిన రెండేళ్లల్లో ఇప్పటి వరకు 74 శాతం ఫిర్యాదులు
- ప్రజావాణికి స్పందన లేదని విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని ఆక్షేపించారు.

హైదరాబాద్: ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా సమస్యల పరిష్కారమే రాష్ట్ర ప్రభుత్వం ధ్యేయమని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ప్రజావాణి ప్రారంభించిన రెండేళ్లల్లో ఇప్పటి వరకు 74 శాతం ఫిర్యాదులు పరిష్కరించామని తెలిపారు. బేగంపేట ప్రజాభవన్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి ప్రజావాణి 2వ వార్షికోత్సవానికి భట్టి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మిగతా..2లో

# పేద విద్యార్థిని కోసం సొంత ఇల్లు తాకట్టు పెట్టిన హరీశ్ రావు

- పేద టైలర్ కుమార్తె పీజీ వైద్య విద్యకు ఆర్థిక కష్టాలు
- ఆదుకునేందుకు ముందుకొచ్చిన మాజీ మంత్రి హరీశ్ రావు
- సొంత ఇంటిని తాకట్టు పెట్టి రూ. 20 లక్షల లోన్ మంజూరు
- వ్యక్తిగతంగా మరో లక్ష రూపాయల ఆర్థిక సాయం
- హరీశ్ రావు దాత ృత్వంపై సర్వత్రా ప్రశంసలు




హైదరాబాద్: మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు మరోసారి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. ఓ నిరుపేద విద్యార్థిని ఉన్నత చదువుకు ఆర్థిక సమస్యలు అడ్డురావడంతో, తన సొంత ఇంటినే బ్యాంకులో మార్టిగేజ్ చేసి విద్యా రుణం ఇప్పించారు. రాజకీయ నేతగా మాత్రమే కాకుండా మానవతావాదిగా తన ప్రత్యేకతను మరోసారి నిరూపించుకున్నారు. వివరాల్లోకి వెళితే... సిద్దిపేటకు చెందిన టైలర్ కొంక రామచంద్రం కుమార్తె మమత ఎంబీబీఎస్ పూర్తి చేశారు. తాజాగా పీజీ ప్రవేశ పరీక్షలో ఉత్తీర?త సాధించి, మహబూబ్‌నగర్‌లోని ఎస్వీఎస్ మెడికల్ కళాశాలలో ఆప్తమాలజీ విభాగంలో

## అదే నిజమైతే 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించు



- 66 శాతం ప్రజలు కాంగ్రెస్‌తోనే ఉన్నారని రేవంత్ రెడ్డి చెప్పారన్న కేటీఆర్
- అదే నిజమైతే 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు రావాలని సవాల్
- ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సిరిసిల్లలో కాంగ్రెస్ 10 సీట్లు గెలవలేదన్న కేటీఆర్
- ఇప్పుడు బీఆర్ఎస్ 80 గ్రామాల్లో గెలిచిందన్న కేటీఆర్

హైదరాబద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. రాష్ట్రంలో 66 శాతం ప్రజలు కాంగ్రెస్‌తోనే ఉన్నారని రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనను ఆయన తప్పుబట్టారు. నిజంగా అంత మద్దతు ఉంటే, బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. అప్పుడు తెలంగాణ ప్రజానీకం ఎవరి వైపు ఉందో తెలుస్తుందన్నారు. సిరిసిల్ల నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, వార్డు సభ్యులతో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమావేశమయ్యారు. ఈ సందరర్బంగా ఆయన మాట్లాడుతూ, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సిరిసిల్ల జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కనీసం 10 సీట్లు కూడా గెలవలేదని గుర్తు చేశారు. మిగతా..2లో

## 20ఏళ్ల పథకాన్ని ఒక్కరోజులోనే కూల్చిన మోదీ సర్కార్



- మన ప్రధానికి ఆ వ్యాధి!: కాంగ్రెస్
- ప్రధాని మోదీపై కాంగ్రెస్ వ్యంగ్యాస్త్రాలు

ఢిల్లీ : 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్'(వీబీ-జీ రామ్ జీ) బిల్లుకు పార్లమెంటు ఆమోదం లభించడంపై కాంగ్రెస్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తీవ్ర వ్యంగ్యాస్త్రాలు సంధించింది. ప్రస్తుతం ప్రధాని 'అక్యూట్ ఎక్రోనిం-ఐటిస్' అనే వ్యాధితో బాధపడుతున్నారని వ్యాఖ్యనించింది. 20 ఏళ్ల మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని(ఎంజీనరేగా) మోదీ ప్రభుత్వం మిగతా..2లో

## నియామకాల్లో పారదర్శకత ముఖ్యం

హైదరాబాద్‌లోని రామోజీ ఫిలిం సిటీ వేదికగా పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ల జాతీయ సదస్సును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుక్రవారం ప్రారంభించారు. ఈ సదస్సు శనివారం ముగియనుంది. దీనికి భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాక ృష?న్ హాజరుకానున్నారు.



హైదరాబాద్, డిసెంబర్ 19: నియామకాల్లో పారదర్శకత, ప్రజల్లో విశ్వసనీయత పెంచడంపై ద ృష్టి సారించాలని పబ్లిక్ సర్వీస్ కమిషన్లకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సూచించారు. మిగతా..2లో

## ఎక్స్‌లో మోదీ మార్క్ టాప్ 10 లైక్డ్ ట్వీట్లలో 8 ప్రధాని ఖాతావే!

- గత 30 రోజుల్లో భారత్‌లో అత్యధిక లైక్స్ సాధించిన టాప్ 10 ట్వీట్లలో 8 ప్రధాని మోదీ పోస్టులే
- మోస్ట్ లైక్డ్ ఫీచర్‌లో ఇతర రాజకీయ నేతలకు చోటు లేదు!



ఢిల్లీ : గత 30 రోజులుగా సోషల్ మీడియా ప్లాట్?ఫామ్ ఎక్స్?లో ప్రధాని నరేంద్ర మోదీ పోస్టులు భారీ స్థాయిలో స్పందన పొందుతున్నాయి. భారత్‌లో అత్యధికంగా లైక్స్ వచ్చిన టాప్ 10 ట్వీట్లలో ఎనిమిది ట్వీట్లు ప్రధాని మోదీ ఖాతా నుంచే రావడం విశేషం. ఎక్స్ తాజాగా తీసుకొచ్చిన మోస్ట్ లైక్డ్ ఫీచర్ ప్రకారం, ఆ జాబితాలో మోదీ తప్ప మరే ఇతర రాజకీయ నేత పోస్టులు చోటు దక్కించుకోలేకపోయాయి.

### పుతిన్?కు భగవద్గీత అందించిన ట్వీట్ టాప్?!

ఆ జాబితాలో అత్యధిక మిగతా..2లో

## జనసేన ఎమ్మెల్యేలతో పవన్ కల్యాణ్ సమీక్ష




- నియోజకవర్గాల అభివ ృద్ధి, సమస్యలపై ప్రధానంగా చర్చ
- 9 మంది శాసనసభ్యులతో ముఖాముఖి భేటీలు
- మండలి బుద్ధ ప్రసాద్‌తో మొదలైన సమావేశాల పరంపర

అమరావతి : డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ తమ పార్టీ ఎమ్మెల్యేలతో సమావేశమవుతున్నారు.

## సులభంగా, సౌకర్యవంతంగా సినిమాల నిర్మాణానికి తెలంగాణ అనుకూలం

- ఐమ్యాక్స్‌లో ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివెల్ ప్రారంభం
- ఫెస్ట్ నిర్వహించడం తెలంగాణకు మైలురాయిగా పేర్కొన్న మంత్రి
- రేపు, ఎల్లుండి ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్ట్



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో సినిమాలు సులభంగా, సౌకర్యవంతంగా నిర్మించుకునేందుకు అనుకూలమైన వాతావరణం ఉందని రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని ప్రసాద్ ఐమ్యాక్స్‌లో హైదరాబాద్ ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ మొదటి ఎడిషన్‌ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజుతో పాటు పలువురు సినీ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణలో సినిమా, టెలివిజన్ ఎకో సిస్టంను మరింత అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని తెలిపారు. ఇక్కడ ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ నిర్వహించడం తెలంగాణకు ఒక మైలురాయిగా ఆయన పేర్కొన్నారు. యువ ప్రతిభావంతులను వెలికితీయడానికి, కొత్త ఆలోచనలకు అంకురార్పణ చేయడానికి లఘు చిత్రాలు దోహదపడతాయని ఆయన అన్నారు. సినిమాలలో ప్రజల సంస్కృతి, జీవన విధానం ప్రతిబింబించాలని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఎఫ్‌డీసీ, దాదా సాహెబ్ ఫాల్కే స్కూల్ ఆఫ్ ఫిల్మ్ స్టడీస్, తెలంగాణ టూరిజం శాఖ ఆధ్వర్యంలో ఐమ్యాక్స్‌లో రేపు, ఎల్లుండి ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో చిత్రాలను ప్రదర్శించనున్నారు. దాదాపు 10 దేశాల నుంచి 700కు పైగా లఘు చిత్రాలు ప్రదర్శనకు రాగా, జ్యూరీ సభ్యులు ఉత్తమ చిత్రాలను ఎంపిక చేసి ప్రదర్శిస్తారు.

## ఎవరికి ఎప్పుడు ముహూర్తం పెట్టాలో నాకు తెలుసు

- చట్టాన్ని ఉల్లంఘించిన వారిని వదిలిపెట్టబోమని లోకేశ్ హెచ్చరిక
- టీడీపీలో 'అలక' అనే జబ్బు ఉందని వ్యాఖ్య
- గత ప్రభుత్వంలో తమ నేతలను తీవ్రంగా వేధించారని ఆరోపణ
- కార్యకర్తల త్యాగాల వల్లే 164 సీట్లు వచ్చాయని స్పష్టీకరణ



అమరావతి : చట్టాన్ని ఉల్లంఘించి గతంలో అక్రమాలకు పాల్పడిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని, ఎవరికి ఎప్పుడు ముహూర్తం పెట్టాలో తనకు బాగా తెలుసని ఏపీ మంత్రి నారా లోకేశ్ హెచ్చరించారు. ఈరోజు రాజమండ్రిలో జరిగిన టీడీపీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందరర్బంగా లోకేశ్ మాట్లాడుతూ.. టీడీపీని భూస్థాపితం చేస్తామన్న వారి కలలు నెరవేరలేదని, ఎన్టీఆర్ స్థాపించిన ఈ పార్టీ మరో వందేళ్లు బలంగా నిలబడుతుందని ధీమా వ్యక్తం చేశారు. టీడీపీలో 'అలక' అనే ఒక జబ్బు ఉందని, దానిని వీడాలని కార్యకర్తలకు సూచించారు. మిగతా..2లో

## మొదటి పేజి తరువాయి

# విజయవాడ-విశాఖ ఎయిరిండియా విమానం రద్దు

దీంతో ప్రయాణికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, విమానాన్ని తిరిగి ర్యాంప్ వద్దకు తీసుకువచ్చారు. అనంతరం, ముందుజాగ్రత్త చర్యగా విమాన సర్వీసును పూర్తిగా రద్దు చేస్తున్నట్లు ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ప్రతినిధి తెలిపారు. విమానం రద్దు కావడంతో ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నట్లు సంస్థ పేర్కొంది. ప్రయాణికులందరికీ హోటల్‌లో వసతి, భోజన సదుపాయాలు కల్పించామని వెల్లడించింది. అలాగే, టికెట్ డబ్బులు పూర్తిగా వెనక్కి తీసుకోవడం (ఫుల్ రిఫండ్) లేదా మరో విమానంలో ఉచితంగా ప్రయాణించేందుకు అవకాశం కల్పించడం వంటి ఆప్షన్లు అందించినట్లు వివరించింది. ఈ వారం ప్రారంభంలో కూడా జెడ్డా నుంచి కోజికోడ్ వెళ్లాల్సిన ఎయిర్ ఇండియా విమానం టైరు దెబ్బతినడంతో కొచ్చిలో అత్యవసరంగా ల్యాండ్ అయిన విషయం తెలిసిందే. జెడ్డా విమానాశ్రయంలోని రన్‌వేపై ఉన్న ఏదో వస్తువు తగలడం వల్ల ఈ సమస్య తలెత్తిందని అప్పట్లో సంస్థ పేర్కొంది. మరోవైపు, ఉత్తర భారతదేశంలో పొగమంచు కారణంగా విమాన సర్వీసులకు అంతరాయం కలగొచ్చని ప్రయాణికులకు సూచనలు జారీ చేస్తోంది.

# ఎవరికి ఎప్పుడు ముహూర్తం పెట్టాలో నాకు తెలుసు

"ఎమ్మెల్యేపై అలగడం కంటే, ఆయనతో పోరాడాలి. నాలుగు గోడల మధ్య తప్పులను సరిదిద్దాలి" అని హితవు పలికారు. మంగళగిరి, రాజమండ్రి నియోజకవర్గాలు టీడీపీకి కంచుకోటలని, ఇక్కడ పార్టీని ఓడించడం ఎవరి తరమూ కాదని ఆయన స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఆదిరెడ్డి వాసు, ఆయన తండ్రి ఆదిరెడ్డి అప్పారావును అన్యాయంగా జైల్లో పెట్టి వేధించారని లోకేశ్ ఆరోపించారు. అసెంబ్లీ సాక్షిగా అప్పటి ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీని, నా తల్లిని కూడా అవమానించారు, ఆ విషయాలన్నీ నేను గుర్తుంచుకున్నాను అని తెలిపారు. టీడీపీ అధినేత చంద్రబాబును 53 రోజుల పాటు అక్రమంగా జైలులో నిర్బంధించినప్పుడు రాజమండ్రి కార్యకర్తలు తమ కుటుంబానికి అండగా నిలిచారని కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తల త్యాగాల వల్లే కూటమి 164 స్థానాల్లో చారిత్రక విజయం సాధించిందని కొనియాడారు. ఈ కార్యక్రమం అనంతరం పార్టీ కోసం కష్టపడిన కీలక కార్యకర్తలను లోకేశ్ సత్కరించి, వారి నుంచి వినతిపత్రాలు స్వీకరించారు.

# నియామకాల్లో పారదర్శకత ముఖ్యం

శుక్రవారం హైదరాబాద్‌లోని రామోజీ ఫిలిం సిటీలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ల జాతీయ సదస్సును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. నియామకాల్లో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని కమిషన్ చైర్మన్లకు స్పష్టం చేశారు. నియామకాల్లో ఎదురవుతున్న సవాళ్లకు త్వరితగతిన పరిష్కరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. 2047 వికసిత భారత్ లక్ష్య సాధనలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ల పాత్ర కీలకమని పేర్కొన్నారు. అలాగే నియామకాల్లో పారదర్శకత, నైతికత అవసరమని స్పష్టం చేశారు. నైపుణ్యాలు నేర్పవచ్చుని కానీ సమగ్రత లోపాన్ని మాత్రం భర్తీ చేయలేమన్నారు. టెక్నాలజీ సవాళ్లను ఎదుర్కొనేలా పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని కమిషన్ చైర్మన్లకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సూచించారు. రెండు రోజుల పాటు ఈ సదస్సు జరగనుంది. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్లు.. ఈ సదస్సుకు హాజరయ్యారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ఎదుర్కొంటున్న సవాళ్లు, పరీక్షల నిర్వహణలో అనుసరించాల్సిన పద్ధతులు, పరస్పర సహకారంపై ఈ సదస్సులో చర్చించనున్నారు. ఈ సదస్సుకు హాజరైన రాష్ట్రపతి ముర్ముకు రామోజీ ఫిలిం సిటీలో ఘన స్వాగతం పలికారు. ఆమె వెంట తెలంగాణకు చెందిన పలువురు మంత్రులతోపాటు ఉన్నతాధికారులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ జిషు?దేవ్ వర్మ, సీఎం రేవంత్ రెడ్డి, యూపీఎస్సీ చైర్మన్ అజయ్‌కుమార్, యూపీఎస్సీ కార్యదర్శి శశి రంజన్ కుమార్ తదితరులు హాజరయ్యారు. ఈ సదస్సు శనివారం (20-12-2025)తో ముగియనుంది. ఈ సదస్సుకు భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష?న్ హాజరుకానున్నారు.

# హైదరాబాద్ ఓల్డ్ సిటీలో రూ.400 కోట్ల విలువైన భూమిని కాపాడిన హైడ్రా

ఇనుప రేకుల ప్రహరీని తొలగించి, ఆ స్థలం ప్రభుత్వానిదని బోర్డులు ఏర్పాటు చేశారు. బండ్లగూడ మండలం, కందికల్ గ్రామంలోని మహమ్మద్‌నగర్-లలితాబాగ్ ప్రాంతంలో సర్వే నంబర్ 28లో మొత్తం 9.11 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో ఇప్పటికే 2 ఎకరాలు కబ్జాకు గురై నివాసాలు వెలిశాయి. మిగిలిన 7 ఎకరాలను ఆర్. వెంకటేష్ కుటుంబ సభ్యులు, వారి నుంచి కొనుగోలు చేశానని చెబుతున్న పట్టాభి రామిరెడ్డి తమ ఆధీనంలో ఉంచుకున్నారు. సర్వే ఆఫ్ ఇండియా మ్యాపుల ప్రకారం ఇక్కడ ఒక చెరువు ఉండేదని, దానిని కబ్జాదారులు మట్టితో పూడ్చివేశారని అధికారులు గుర్తించారు. ఈ ఆక్రమణలపై గతంలో రెవెన్యూ అధికారులు భవానీ నగర్ పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు చేశారు. ప్రభుత్వ భూమిని తమదని వాదిస్తూ కోర్టు సమయాన్ని వృథా చేసినందుకు ఆక్రమణదారులకు న్యాయస్థానం కోటి రూపాయల జరిమానా కూడా విధించింది. అయినప్పటికీ వారు భూమిని ఖాళీ చేయలేదు. తాజాగా హైడ్రా అధికారులు పోలీసు బందోబస్తు మధ్య కబ్జాదారుల చెర నుంచి భూమిని విడిపించారు. ఈ చర్యపై స్థానికులు, కుమ్మరివాడి పీస్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్‌కు వారు ధన్యవాదాలు తెలిపారు. ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇక్కడి చెరువు, నాలాలను పునరుద్ధరిస్తే వరద ముప్పు తప్పుతుందని స్థానికులు కోరుతున్నారు.

# జనసేన ఎమ్మెల్యేలతో పవన్ కల్యాణ్ సమీక్ష

శుక్రవారం నుంచి ఆయన పార్టీ శాసనసభ్యులతో వన్ టూ వన్ (ముఖాముఖి) భేటీలు నిర్వహిస్తున్నారు. నియోజకవర్గాల్లో క్షేత్రస్థాయి పరిస్థితులు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై ఆయన ప్రధానంగా దృష్టి సారించారు. ఈ సమావేశాల పరంపర మండలి బుద్ధప్రసాద్‌తో మొదలైంది. ఈ సమీక్షల్లో భాగంగా, ప్రతి నియోజకవర్గంలో ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు తీరు, కొనసాగుతున్న ప్రాజెక్టుల వివరాలను పవన్ కల్యాణ్ అడిగి తెలుసుకోనున్నారు. అదేవిధంగా, నియోజకవర్గాల్లో ఇంకా పరిష్కారం కాని సమస్యలు, పార్టీ కార్యక్రమాల నిర్వహణ వంటి అంశాలపై ఎమ్మెల్యేలతో చర్చిస్తారు. ఈ రోజు మొత్తం తొమ్మిది మంది ఎమ్మెల్యేలతో పవన్ కల్యాణ్ సమావేశం కానున్నారు. మండలి బుద్ధ ప్రసాద్ అనంతరం దేవ వరప్రసాద్, లోకం నాగ మాధవి, గిడ్డి సత్యనారాయణ, పంతం నానాజీ, సీహెచ్ వంశీకృష్ణ, నిమ్మక జయకృష్ణ, పంచకర్ల రమేశ్ బాబు, సుందరపు విజయ్ కుమార్ లతో ఆయన ముఖాముఖి భేటీ అవుతారు.

# పేద విద్యార్థిని కోసం సొంత ఇల్లు తాకట్టు పెట్టిన హరీశ్ రావు

కన్వీనర్ కోటాలో సీటు దక్కించుకున్నారు. అయితే, ఏటా రూ. 7.50 లక్షల ఫీజు చొప్పున మూడేళ్లపాటు చెల్లించాల్సి ఉండగా, ఆ కుటుంబం అంత పెద్ద మొత్తాన్ని భరించే స్థితిలో లేదు. బ్యాంకులు కూడా ఆస్తులు లేకుండా రుణం ఇచ్చేందుకు నిరాకరించాయి. ఫీజు చెల్లింపు గడువు దగ్గర పడటంతో ఏం చేయాలో తెలియక వారు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ కష్టాన్ని మమత తండ్రి హరీశ్ రావు దృష్టికి తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న ఆయన వెంటనే స్పందించారు. సమయం తక్కువగా ఉండటంతో సిద్దిపేటలోని తన నివాసాన్ని యూనియన్ బ్యాంకులో మార్టిగేజ్ చేసి రూ. 20 లక్షల విద్యా రుణం మంజూరు చేయించారు. అంతేకాకుండా హాస్టల్ ఫీజుల కోసం మరో లక్ష రూపాయలను తన సొంత నిధుల నుంచి అందించి ఆ విద్యార్థిని చదువుకు భరోసా ఇచ్చారు. హరీశ్ రావు తన ఇంటిని తాకట్టు పెట్టడం ఇది తొలిసారి కాదు. గతంలో సిద్దిపేట ఆటో కార్మికుల సంక్షేమం కోసం కూడా ఇలాగే తన ఇంటిని మార్టిగేజ్ చేసి, వారి కోసం 'ఆటో క్రెడిట్ కో-ఆపరేటివ్ సొసైటీ' ఏర్పాటుకు తోడ్పడ్డారు. ఒక నిరుపేద విద్యార్థిని డాక్టర్ కావాలన్న కలను సాకారం చేసేందుకు హరీశ్ రావు చూపిన చొరవపై సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

# ప్రజావాణిలో 74శాతం ఫిర్యాదులు పరిష్కరించాం

ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష?రావు, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ప్రజావాణి ఇన్‌ఛార్జి దివ్యదేవరాజన్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు లబ్ధిదారుల తమ అనుభవాల పంచుకున్నారు. అంకితభావంతో సేవలు అందించి.. ఫిర్యాదుల పరిష్కారానికి కృషి చేసిన అధికారులను సన్మానించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ... రాష్ట్రంలోని వివిధ వర్గాల నుంచి వస్తున్న అనేక సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్ రూపొందించి, అన్ని శాఖలతో సమన్వయం చేస్తున్నామని తెలిపారు. ప్రజావాణికి స్పందన లేదని విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని ఆక్షేపించారు. ఎంత దుష్ప్రచారం చేసినా ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. అధికారానికి దూరమైన విపక్షం ఎన్ని విమర్శలు చేసినా.. తాము మరింత ముందుకు వెళ్తామన్నారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో వనరులు ప్రజలకు ఉపయోగపడేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజావాణి విజయవంతం చేసిన చిన్నారెడ్డి, దివ్యాదేవరాజన్‌కు భట్టి అభినందనలు తెలిపారు.

# మెదడుకు మైక్రాన్ చికిత్స!

మానవ శరీరంలోని గుండె, కళ్లను అత్యంత సూక్ష్మస్థాయిలోనూ వైద్యులు చూడగలుగుతున్నారు.. చికిత్సలు చేస్తున్నారు. మరి.. మెదడును అంతే సూక్ష్మ స్థాయిలో చూడగలుగుతున్నారా..? అంటే లేదనే సమాధానం వస్తోంది. కపాలంలో ఉండే ఈ భాగంపై విస్తృతస్థాయి సూక్ష్మ పరిశోధనలు లేకపోవడమే అందుకు కారణం. దీన్ని ఐఐటీ మద్రాస్ సవాల్‌గా తీసుకుని పరిశోధనలు సాగిస్తూ.. పురోగతి సాధిస్తోంది. ఐఐటీ మద్రాస్‌లోని సుధా గోపాలకృష?న్ బ్రెయిన్ సెంటర్ (ఎస్‌జీబీసీ) కీలక పరిశోధనల దిశగా అడుగులు వేస్తోంది. మెదడు లోపలి పొరల్లో కణజాల ఆకృతి ఎలా ఉంది? సాధారణ వ్యక్తుల్లో, జబ్బుపడిన వారిలో వస్తున్న మార్పులేంటనేది అత్యంత సూక్ష్మంగా పరిశీలన చేస్తున్నారు. 3డీ ఇమేజీల్ని తీస్తున్నారు. అమెరికాకు చెందిన పరిశోధకులతో పాటు వేలూరు క్రిస్టియన్ మెడికల్ కాలేజీ, బెంగళూరు నిమ్‌హాన్స్, చెన్నై సవిత మెడికల్ కాలేజీ, మెడిస్కాన్ తదితర సంస్థలతో కలిసి ఈ పరిశోధనల్ని విస్తృతం చేశారు. ఎస్‌జీబీసీ పరిశోధకుల ప్రకారం.. ప్రస్తుతం మెదడులోని భాగాల్ని ఎంఆర్ఐ ద్వారా చూడగలుగుతున్నారు. ఇందులో మిల్లీమీటర్ల స్థాయి వరకే చూడొచ్చు. మెదడులోని కణజాలాల్ని బాగా చూడాలంటే మైక్రాన్ల సైజుకు వెళ్లాలి. ఒక్కో కణజాలం 5-10 మైక్రాన్లు ఉంటుంది. అంటే మానవుని వెంట్రుకలో 5-10వ వంతు.

## మొదటి పేజి తరువాయి

# కేంద్రమంత్రులతో సీఎం చంద్రబాబు భేటీ



అందించి ఏపీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు వచ్చే బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని, పోలవరం-నల్లమల సాగర్ ప్రాజెక్టుకు చేయూత అందించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో మూడు వర్కింగ్ ఉమెన్ హాస్టళ్ల నిర్మాణాల పూర్తికి నిధులివ్వాలన్నారు. సాస్కి కింద రెండో విడత రూ.10,054 కోట్ల నిధులు మంజూరు చేయాలని, మౌలిక సదుపాయాల నిర్మాణానికి నిధులు కీలకమన్నారు.నిధులు కీలకం: రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మార్చేందుకు రూ.41 వేల కోట్ల ఆర్థిక సహకారం అవసరమని, కేంద్ర బడ్జెట్‌లో రాయలసీమ హార్టికల్చర్ డెవలప్‌మెంట్ ప్యాకేజీ ప్రకటించాలని ప్రతిపాదించారు. పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టును 3 దశలుగా చేపట్టేందుకు అయ్యే వ్యయాన్ని వివరిస్తూ ఆర్థికమంత్రికి సీఎం లేఖ అందించారు. ప్రాజెక్టును చేపట్టేందుకు ఇప్పటికే జలహారతి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రాథమిక ప్రాజెక్టు రిపోర్టును కూడా కేంద్ర జలశక్తి శాఖకు సమర్పించినట్లు తెలిపారు. కేంద్ర జలశక్తి మంత్రితో చర్చలో భాగంగా ఆయన పోలవరం సహా రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన అనుమతులు, వివిధ పథకాలకు నిధుల విడుదల గురించి మాట్లాడారు. ప్రత్యేకించి విభజన హామీల్లో భాగంగా ఆమోదం పొందిన ప్రాజెక్టులకు తక్షణమే ఆర్థిక సాయం అందించాలని, పెండింగ్ అంశాలపై ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించాలని కోరారు. అదనంగా రూ.1,000 కోట్ల ప్రతిపాదన: రాష్ట్రానికి నీటి భద్రత అత్యంత కీలక అంశమని రాష్ట్రంలో సాగు, తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని కేంద్రం సానుకూల నిర?యాలు తీసుకోవాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్టులపై కేంద్ర-రాష్ట్ర సమన్వయం మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి జల్ జీవన్ మిషన్ అమలు కోసం రాష్ట్రానికి అదనంగా రూ.1,000 కోట్లు కేటాయించాలని సీఎం కోరారు. రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ.524.41 కోట్లు ఖర్చు చేశామని దీనికి సంబంధించిన కేంద్ర వాటా నిధులను కూడా విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. సీఎం వెంట కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఏపీ మంత్రులు నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్, పలువురు ఎంపీలు ఉన్నారు. షిప్‌బిల్డింగ్ రంగం బలోపేతం: కేంద్ర పోర్టులు, షిప్పింగ్, జలరవాణా, ఆయుష్ శాఖల మంత్రి సర్బానంద సోనోవాల్‌ను కలిసిన సీఎం చంద్రబాబు దుగరాజపట్నం షిప్‌బిల్డింగ్ క్లస్టర్, ఫిషింగ్ హార్బర్లకు కేంద్ర సాయంపై చర్చించారు. 'చిప్ టు షిప్' విజన్‌కు అనుగుణంగా షిప్‌బిల్డింగ్ రంగం బలోపేతం చేయాలని వినతి పత్రం అందజేశారు. దుగరాజపట్నంలో నేషనల్ మెగా షిప్‌బిల్డింగ్, షిప్ రిపేర్ క్లస్టర్ అభివృద్ధికి సహకరించాలని, దాని ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సన్నద్ధంగా ఉన్నామన్నారు. ఈ ప్రాజెక్టు కోసం 3,488 ఎకరాల భూమి సమకూర్చేందుకు అంగీకారం లభించిందన్నారు. ప్రాజెక్టుకు సంబంధించిన టెక్నో ఎకనామిక్ ఫీజిబిలిటీ రిపోర్ట్ సిద్ధమైందన్నారు. ఫేజ్-1లో చేపట్టిన 4 ఫిషింగ్ హార్బర్లకు అదనపు నిధులు కేటాయించాలని కోరారు. జువ్వలదిన్నె హార్బర్‌కు మాత్రమే కేంద్రం నుంచి రూ.138.29 కోట్లు మంజూరయ్యాయని వెల్లడించారు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం రూ.782.29 కోట్లు ఖర్చు చేసిందని వివరించారు. మిగిలిన మూడు హార్బర్లకు కేంద్ర సాయం ఇంకా అందలేదన్నారు. ఫేజ్-1 పూర్తి కోసం ఇంకా రూ.440.91 కోట్లు అవసరం ఉందని తెలిపారు. వాడరేవు ఫిషింగ్ హార్బర్ నిర్మాణానికి, సహా సాగరమాల పథకం కింద రూ.150 కోట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. మొత్తం రూ.590.91 కోట్లు కేంద్రం నుంచి సహాయంగా అందాల్సి ఉందని విరించారు. కేంద్ర మంత్రి మనోహర్? లాల్? ఖట్టర్?తో సీఎం: అనంతరం కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో సీఎం భేటీ అయ్యారు. విశాఖ, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టులు ఆమోదించాలని కోరారు. సవరించిన డీపీఆర్‌లను కేంద్రం ఆమోదానికి పంపినట్లు చంద్రబాబు తెలిపారు. విశాఖ, విజయవాడలో మెట్రో రైలు ఆవశ్యకతను కేంద్రమంత్రికి వివరించారు. హరిదీప్‌సింగ్ పురితో సీఎం చంద్రబాబు: కేంద్ర పెట్రోలియం మంత్రి హరదీప్‌సింగ్ పురితో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. ఈక్రమంలో నెల్లూరు జిల్లాలో బీపీసీఎల్ గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ శంకుస్థాపనకు ఆహ్వానించారు. అది రూ.96,862 కోట్ల పెట్టుబడితో అతిపెద్ద ఇంధన ప్రాజెక్టుగా నిలుస్తుందని వివరించారి. దానికోసం రాష్ట్రం ఇప్పటికే 6 వేల ఎకరాలు, ప్రోత్సాహకాలు ప్రకటించిందన్న చంద్రబాబు తెలిపారు. ప్రాజెక్టుకు సంబంధించిన పబ్లిక్ హియరింగ్ విజయవంతంగా పూర్తయ్యిందని, పర్యావరణ అనుమతులు కూడా త్వరలోనే రానున్నాయన్నారు. ప్రాజెక్ట్ అన్ని దశల్లో వేగంగా ముందుకు సాగుతోందని, ఈ ప్రాజెక్ట్ ద్వారా ఉద్యోగావకాశాలు, పారిశ్రామిక అభివృద్ధి, రాష్ట్ర ఆర్థిక వృద్ధికి గణనీయమైన తోడ్పాటు లభించనుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.'నవీన్ నాయకత్వంలో బీజేపీ మరింత అభివృద్ధి చెందాలి': బీజేపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నవీన్‌ను కలిసిన సీఎం చంద్రబాబు అతడికి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త అధ్యక్షుడు నితిన్ నవీన్ బాధ్యతలు స్వీకరించడం ఎంతో శుభప్రదమన్నారు. నవీన్?ను కలవడం ఆనందంగా ఉందని ఆయన యువకుడు, ఉత్సాహవంతుడని అన్నారు. నితిన్ నవీన్‌కు మనసూర్తిగా అభినందనలు తెలుపుతున్నట్లు సీఎం చంద్రబాబు వివరించారు. ఆ తర్వాత సీఎం మీడియాతో మాట్లాడారు. "ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో దేశం అత్యంత వేగంగా ముందుకు సాగుతోంది. ఈ ప్రయాణంలో అందరం కలిసికట్టుగా పని చేశాం, ఇకపై కూడా అలాగే నిలబడతాం. మనదేశానికి ఇది చాలా కీలకమైన సమయం. భారత్ బ్రాండ్‌ను ప్రపంచమంతటా గుర్తించే స్థాయికి మోదీ తీసుకెళ్లారు. అభివృద్ధి, సంస్కరణలతో భారత్‌ను ప్రపంచం గుర్తించే స్థాయికి చేర్చారు. రైట్ టైమ్, రైట్ లీడర్, రైట్ డెసిషన్? అది నరేంద్ర మోదీ." - చంద్రబాబు, ముఖ్యమంత్రి టీడీపీ ఎంపీలతో సీఎం చర్చ : రాష్ట్రంలో చేపడుతున్న సంక్షేమ పథకాల విషయంలో జగన్‌కి ఎదురుదెబ్బలే ఎక్కువగా తగులుతున్నాయని ఏపీ సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. దిల్లీ పర్యటనలో ఉన్న ఆయన రాష్ట్రానికి చెందిన కూటమి ఎంపీలతో సమావేశమయ్యారు. టీడీపీ పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో సుమారు 40 నిమిషాల పాటు వివిధ అంశాలపై వారితో మాట్లాడారు. ఒక్క వైద్య కళాశాలల పీపీపీ వ్యవహారం మాత్రమే వైఎస్సార్సీపీకి దొరికిందన్నారు. ఆ విషయంలో కూడా ప్రజలు వాళ్లకి అవకాశం ఇవ్వలేదని, కోటి సంతకాల పేరుతో డ్రామా చేయాలని జగన్ చూశారని ధ్వజమెత్తారు. కానీ అది కూడా ఫెయిలైందని, దిల్లీ స్థాయిలోనూ పీపీపీ విధానంపై ఎంపీలు అధ్యయనం చేయాలని చంద్రబాబు సూచించారు. ప్రస్తుతం దిల్లీ, గుజరాత్ రాష్ట్రాల్లో పీపీపీ పద్ధతిలో ఆస్పత్రులు నడుస్తున్న విషయాన్ని పలువురు ఎంపీలు సీఎంకు వివరించారు. మనకు గుర్తింపు పెరుగుతున్న కొద్దీ బాధ్యత ఎక్కువ అవుతుందని చంద్రబాబు అన్నారు. మరింత బాధ్యతతో పని చేయాల్సిన అవసరముందని చెప్పారు. బొబ్బిలి వీణతో సత్కారం : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు దిల్లీ చేరుకున్న తర్వాత విమానాశ్రయంలో చంద్రబాబును ఎంపీలు ఘనంగా సన్మానించారు. 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్' అవార్డుకు ఎంపిక కావడంపై శుభాకంక్షలు తెలిపారు. సీఎం చంద్రబాబును బొబ్బిలి వీణతో తెలుగుదేశం పార్టీ ఎంపీలు సత్కరించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుకు పుట్టిన రోజు శుభాకాంక్షలను సీఎం తెలియజేశారు. విమానాశ్రయంలోనే రామ్మోహన్‌నాయుడితో సీఎం కేక్ కట్ చేయించారు.

# ఎక్స్‌లో మోదీ మార్క్- టాప్ 10 లైక్డ్ ట్వీట్లలో 8 ప్రధాని ఖాతావే!

## మొదటి పేజి తరువాయి

లైక్స్ సాధించిన ట్వీట్ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు ప్రధాని మోదీ భగవద్గీత ప్రతిని బహూకరించిన సందరానికి సంబంధించినది. భారత్ పర్యటనలో భాగంగా పుతిన్‌కు గీతను అందజేస్తూ మోదీ చేసిన ఈ పోస్ట్‌కు ఏకంగా 6.7 మిలియన్ రీచ్, 2.31 లక్షల లైక్స్ వచ్చాయి. "రష్యన్ భాషలో భగవద్గీత ప్రతిని అధ్యక్షుడు పుతిన్‌కు అందించాను. గీత బోధనలు ప్రపంచవ్యాప్తంగా కోట్ల మందికి ప్రేరణనిస్తాయి" అని ప్రధాని ఆ పోస్ట్‌లో పేర్కొన్నారు.

పుతిన్‌కు దిల్లీకి స్వాగతించిన వేళ!

అదే విధంగా, పుతిన్‌ను దిల్లీకి స్వాగతిస్తూ ప్రధాని చేసిన మరో ట్వీట్ కూడా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ ట్వీట్‌కు 10.6 మిలియన్ రీచ్, 2.14 లక్షల లైక్స్ లభించాయి. "నా మిత్రుడు, అధ్యక్షుడు పుతిన్‌ను భారత్‌కు స్వాగతించడం ఆనందంగా ఉంది. ఈ రోజు, రేపు జరిగే చర్చల కోసం ఎదురుచూస్తున్నాను. ఇండియా రష్యా స్నేహం కాల పరీక్షను తట్టుకుని ప్రజలకు ఎంతో మేలు చేసింది" అని మోదీ పేర్కొన్నారు.

అయోధ్యలో ధ్వజారోహణ ఉత్సవం

ఇక అయోధ్య శ్రీరామ జన్మభూమి ఆలయంలో జరిగిన ధ్వజారోహణ ఉత్సవంపై ప్రధాని చేసిన ట్వీట్ కూడా విశేష స్పందన దక్కించుకుంది. ఈ పోస్ట్‌కు 3.1 మిలియన్ రీచ్, 1.40 లక్షల లైక్స్ వచ్చాయి. "శ్రీరామ జన్మభూమి మందిరంలో ధర్మ ధ్వజారోహణ ఉత్సవాన్ని చూడటం కోట్ల మంది ఎదురుచూసిన క్షణం. అయోధ్యలో చరిత్ర సృష్టించబడింది. ఇది ప్రభు శ్రీరాముడు చూపిన మార్గంలో ముందుకు సాగేందుకు మరింత ప్రేరణనిస్తుంది" అని ప్రధాని పేర్కొన్నారు.

అభినందన ట్వీట్ కూడా టాప్ 10లో!

అదే విధంగా, ఇండియన్ బ్లైండ్ మహిళల క్రికెట్ జట్టు తొలి బ్లైండ్ మహిళల టీ20 ప్రపంచకప్ గెలుచుకున్న సందర్భంగా ప్రధాని చేసిన అభినందన ట్వీట్ కూడా టాప్ 10లో చోటు దక్కించుకుంది. ఈ పోస్ట్‌కు 5.5 మిలియన్ రీచ్, 1.47 లక్షల లైక్స్ వచ్చాయి. "తొలి బ్లైండ్ మహిళల టీ20 వరల్డ్‌కప్‌ను గెలిచి చరిత్ర సృష్టించిన భారత బ్లైండ్ మహిళల క్రికెట్ జట్టుకు అభినందనలు. సిరీస్‌లో ఓటమి లేకుండా నిలవడం మరింత ప్రశంసనీయం. ఇది కష్టపడి సాధించిన గొప్ప విజయానికి నిదర్శనం" అని మోదీ కొనియాడారు. వీటితోపాటు మరికొన్ని ట్వీట్లు కూడా ఉన్నాయి.

### 29కు చేరిన పురస్కారాల సంఖ్య



ఇదిలా ఉండగా, ప్రధాని నరేంద్ర మోదీ జోర్డాన్, ఇథియోపియా, ఒమన్ దేశాల పర్యటన ఇటీవల ముగించుకుని దిల్లీ వచ్చారు. ఆ సమయంలో రెండు దేశాల నుంచి అత్యున్నత పౌర పురస్కారాలు అందుకున్నరు. దీంతో ప్రధాని మోదీకి లభించిన విదేశీ అత్యున్నత పౌర పురస్కారాల సంఖ్య 29కు చేరింది. ఇది ఆయన వ్యక్తిగత దౌత్యనైపుణ్యానికి, అంతర్జాతీయ వేదికపై భారత్?కు పెరుగుతున్న ప్రభావానికి నిదర్శనంగా నిలుస్తోంది. ఇప్పటి వరకు మోదీ ఇథియోపియా 'గ్రేట్ హానర్ నిషాన్ ఆఫ్ ఇథియోపియా', నమీబియా- 'ఆర్డర్ ఆఫ్ ది మోస్ట్ ఏన్షియంట్ వెల్విట్షియా మిరబిలిస్', బ్రెజిల్- 'గ్రాండ్కాలర్ ఆఫ్ ది నేషనల్ ఆర్డర్ ఆఫ్ ది సదర్న్ క్రాస్', ట్రినిడాడ్ అండ్ టొబాగో- 'ఆర్డర్ ఆఫ్ ది రిపబ్లిక్', ఫ్రాన్స్- 'గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది లెజియన్ ఆఫ్ ఆనర్', రష్యా- 'ఆర్డర్ ఆఫ్ సెయింట్ ఆండ్రూ ది అపోస్టల్', అమెరికా- 'లెజియన్ ఆఫ్ మెరిట్', సౌదీ అరేబియా- 'ఆర్డర్ ఆఫ్ కింగ్ అబ్దుల్ అజీజ్', యూఏఈ- 'ఆర్డర్ ఆఫ్ జాయెద్', ఈజిప్ట్- 'ఆర్డర్ ఆఫ్ ది నైల్', భూటాన్- 'ఆర్డర్ ఆఫ్ ది డ్రుక్ గ్యాల్పో', శ్రీలంక- 'మిత్ర విభూషణ', పాలస్తీనా, అఫ్గానిస్థాన్, కువైట్, మాల్దీవులు, సహా అనేక దేశాల నుంచి పురస్కారాలు అందుకున్నారు.

# 20ఏళ్ల పథకాన్ని ఒక్కరోజులోనే కూల్చిన మోదీ సర్కార్

## మొదటి పేజి తరువాయి

ఒక్క రోజులోనే కూల్చివేసిందని ఆరోపించింది. సరిగ్గా పరిశీలించకుండానే పార్లమెంట్?లో వీబీ జీ రామ్? జీ 2025 బిల్లుకు ఆమోదం పొందిందని రాహుల్ గాంధీ ఆరోపించారు. అంతేకాకుండా దీనిని గ్రామ వ్యతిరేక బిల్లుగా అభివరి?ంచారు ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు. 'ఈ కొత్త పథకం హక్కుల, డిమాండ్ ఆధారిత హామీని కూల్చివేసింది. దిల్లీ నుంచి నియంత్రించే రేషన్ పథకంగా మారుస్తుంది. ముఖ్యంగా వెనుకబడిన వర్గాల బలాన్ని బలహీనపరచడం, అధికారాన్ని కేంద్రీకరించడం, ఆపై సంస్కరణల పేరుతో నినాదాలను అమ్ముకోవడమే ప్రధాని మోదీ లక్ష్యాలు. నరేగా పథకం వల్ల దోపిడీ బాధ, వలసలు తగ్గాయి. వేతనాలు పెరిగి, పరిస్థితులు మెరుగుపడ్డాయి. అదే సమయంలో గ్రామీణ మౌలిక సదుపాయాలను నిర్మించి పునరుద్ధరించాయి. ఆ పరపతిని ఈ ప్రభుత్వం విఛిన్నం చేయాలనుకుంటోంది. కొవిడ్ సయమంలో నరేగా అంటే ఏమిటో చూశాం. ఆ సయమంలో జీవనోపాధి లేనప్పుడు కోట్లాది మంది ఆకలి, అప్పుల ఊబిలో కూరుకుపోకుండా కాపాడింది. ఇది మహిళలకు ఎక్కువగా సహాయపడింది. బిల్లును స్టాండింగ్ కమిటీకి పంపాలనే ప్రతిపక్ష డిమాండ్ తిరస్కరించబడింది. కోట్లాది మంది కార్మికులను ప్రభావితం చేసే గ్రామీణ సామాజిక ఒప్పందాన్ని తిరిగి మార్చే చట్టాన్ని కమిటీ పరిశీలన, నిపుణుల సంప్రదింపులు, ప్రజా విచారణలు లేకుండా ఎప్పటికీ అమలు చేయకూడదు. ప్రపంచంలోనే అత్యంత విజయవంతమైన పేదరిక నిర్మూలన, సాధికారత కార్యక్రమాలలో నరేగా ఒకటి. ఈ ప్రభుత్వం గ్రామీణ పేదల చివరి రక్షణ రేఖను నాశనం చేయనివ్వం. ఈ చట్టాన్ని ఉపసంహరించుకునేలా దేశవ్యాప్తంగా ఒక ఫ్రంట్‌ను నిర్మించడానికి మేం కార్మికులు, పంచాయతీలు, రాష్ట్రాలతో కలిసి నిలబడతాం' అని రాహుల్ గాంధీ పోస్ట్?లో రాసుకొచ్చారు.

### పేదలకు హానికరం : ప్రియాంక గాంధీ

జీ రామ్? జీ పథకం పేదలను చాలా హానికరమని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ అన్నారు. నరేగా పథకం దాని నిర్మాణ విధానం కేంద్రం 90శాతం నిధులను చెల్లించింది. ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక. పేదలకు, ఉపాధి పొందడంలో ఇబ్బంది పడుతున్న ప్రజలకు మద్దతు. 20 ఏళ్లుగా ఇది పేద ప్రజలకు ముఖ్యంగా ఏమీ లేని వారికి సహాయం చేసిన మంచి పథకాల్లో ఒకటి. ఇప్పుడు ఈ కొత్త బిల్లు రూపంలో మీరు కేంద్ర నుంచి వచ్చే నిధుల కేటాయింపులు తగ్గించినప్పుడు రాష్ట్రాలు దానిని భరించలేవు. దీని అర్థం అసలు పథకమే అనవసరం. అలాగే చాలా హానికరం అవుతుంది' అని ప్రియాంక గాంధీ విమర్శించారు.

### 'బిల్లు ఆమోదం పొందడం దురదృష్టకరం'

ప్రధాని తీవ్రమైన ఎక్రోనిం ఐటిస్ అనే వ్యాధితో బాధపడుతున్నారని కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్?ఛార్జ్ జైరాం రమేశ్ ఎక్స్?లో కార్టూన్ పోస్ట్ చేశారు. ఈ బిల్లు ఆమోదం పొందడం దురదృష్టకరమని కాంగ్రెస్ ఎంపీ కార్తీ చిదంబరం అన్నారు. 'ఈ బిల్లు జాతిపిత స్మృతిని అవమానిస్తోంది. మహాత్మా గాంధీ - జాతిపిత పేరు మీదుగా ఎంజీఎన్ఆర్ఈజీఏకు ఆ పేరు పెట్టారు. ఇప్పుడు, వారు వీబీ-జీ రామ్ జీ అనే కొత్త పేరుతో ముందుకు వచ్చారు. ఇది నాలుక తిరగని, చెత్త అక్షరాల సమ్మేళనం' అని ఆరోపించారు.

# అదే నిజమైతే 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించు

## మొదటి పేజి తరువాయి



కానీ, ఇప్పుడు బీఆర్ఎస్ 80 గ్రామాల్లో విజయం సాధించిందన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు ముగిశాయి కాబట్టి, ఎన్నికల నాటి విభేదాలను పక్కన పెట్టి కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. సిరిసిల్లలో ఉన్న 57 ఎంపీటీసీ స్థానాలను గెలుచుకునేలా కార్యకర్తలు కృషి చేయాలని కేటీఆర్ సూచించారు. కాంగ్రెస్‌పై ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ గెలుపును చూసి కాంగ్రెస్ ఆందోళన చెందుతోందని ఆయన అన్నారు. ఓటమి పాలైన అభ్యర్థులు ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట మార్చేస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలాగే ఫిరాయింపు ఎమ్మెల్యేలు కూడా మాటలు మారుస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌లో చేరానని కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్ రెడ్డి చెప్పారని గుర్తు చేశారు. ఇప్పుడు మాటమార్చి బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నామని చెబుతున్నారని విమర్శించారు. ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని పరిస్థితిలో కడియం, పోచారం ఉన్నారని ఎద్దేవా చేశారు. స్వార్థపూరిత పదవుల కోసం వారు పాకులాడుతున్నారని ఆరోపించారు. గెలుపు కోసం కాంగ్రెస్ ఎన్ని అరాచకాలు చేసినా ప్రజలు మాత్రం బీఆర్ఎస్ వెంటే ఉన్నారని కేటీఆర్ స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా రెపరెపలాడటమే దీనికి నిదర్శనమని పేర్కొన్నారు. సర్పంచ్ అయినా, ఎమ్మెల్యే, ఎంపీలు అయినా ప్రజల కోసమే పనిచేయాలని సూచించారు. ప్రతి పైసా ప్రజల కోసమే ఖర్చు చేయాలన్నారు. గ్రామ పంచాయతీ నిధులు ఫైనాన్స్ కమిషన్ నుంచి వస్తాయని, వాటిని ఆపే అధికారం ముఖ్యమంత్రితో సహా ఎవరికీ లేదని తేల్చి చెప్పారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు వచ్చినప్పుడు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మాదిరిగానే పోరాడదామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జనవరిలో ఎన్నికలు వస్తే ఆ దిశగా ముందుకు సాగుదామని, లేదంటే బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు, కొత్త గ్రామ, మండల, జిల్లా కమిటీలను వేసుకుందామని తెలిపారు. యువతకు, సీనియర్లకు సమానంగా అవకాశాలు కల్పిద్దామని ఆయన పేర్కొన్నారు.

# ప్రకృతి నిర్మలమైన మనసుతో చూడు ప్రకృతి మాట్లాడుతుంది



**అక్షర విజేత :** గాలితో కలసి నాట్యం చేస్తు పాటలే పాడుతుంది కాలాన్నే మైమరిపిస్తుతోంది మన తీపి జ్ఞాపకాలను తట్టిలేపుతుంది కాని మన స్వార్ధ కార్యకలాపాల వల్ల ప్రక ృతి వైపరీత్యాలకు కారణమవుతున్నాం తరుముకొస్తున్న ప్రళయాన్ని ముంచుకొస్తున్న విలయాన్ని కనిపెట్ట లేక పోతున్నాం ప్రక ృతి ఆరాధనే మన బ్రతుకుబాటకు పూలబాట కాబట్టి మొక్కలు నాటుతు పక ృతిని కాపాడుకుంటూ సంతోష సిరుల ప్రక ృతితో కలసి సాగుదాం రచన మంజుల పత్తిపాటి మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డ్కెరెక్టర్ యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణా రాష్ట్రం చరవాణి 9347042218

# జంగం సంగయ్య పై జరిగిన హత్యాయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా

### బి ఆర్ ఎస్ పార్టీ కోట్ పల్లి మండల అధ్యక్షులు సుందరి అనిల్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** జంగం సంగయ్యపై జరిగిన హత్యాయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాననీ కోటిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సుందరి అనిల్ అన్నారు. శు క్రవారం కోటిపల్లి మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సుందరి అనిల్ మీడియాతో మాట్లాడుతూ,ఇది కేవలం రాజకీయ దురుద్దేశాలతో కక్షసాధింపు చర్యల అని పిస్తోందనీ , సర్పంచ్ గా ఆయన భార్య విజయాన్ని, ప్రమాణ స్వీకరణ కాకముందే ఇలాంటి చర్యకు పాల్పడ్డారు అంటే దీని వెనుక రాజకీయ కోణం ఉండే ఉంటుందని అన్నారు.పోలీస్ అధికారాలు వెంటనే దుండగులను పట్టుకోవాలని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులుగా డిమాండ్ చేస్తున్నట్లు చేస్తున్నట్లు స్పష్టం చేశారు.అధికారంలో ఉన్నా సర్పంచ్ భర్త కే న్యాయం చెయ్యకపోతే సామాన్య ప్రజలకు పోలీస్ అధికారులు న్యాయం ఎలా అందిస్తారు అని ప్రజల్లో పోలీస్ వ్యవస్త పై అనుమానం రాకముందే వెంటనే దుండగులను, పట్టుకోవాలని డిమాండ్ చేశారు.

# మొగదుంపూర్ గ్రామ సర్పంచిని సన్మానించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు



**అక్షర విజేత నారాయణపేట జిల్లా/ ఊట్కూర్ :** యువత రాజకీయాల్లోకి రావాలని, ఈ దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని తెలుపుతూ దేశం అభివ ృద్ధి చెందాలంటే ముందుగా పల్లెలు అభివ ృద్ధి చెందాలని గ్రామ అభివ ృద్ధికి తప్పకుండ తన వంతు సహకారం అందిస్తానని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాం చందర్ రావు పిలుపునిచ్చారు. ఈ క్రమంలో ఉట్కూరు మండలం మొగ్ధంపూర్ గ్రామంలో సర్పంచి గా గెలిచినటువంటి తిరుమలేష్ ను హైదరాబాద్ పార్టీ కార్యాలయం లో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో పలు గ్రామాల నుండి కొత్తగా ఎన్నికైన గ్రామ సర్పంచిలు మరియు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భాస్కర్,సంజీవ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు...

# కేశంపేట గ్రామపంచాయతీ అభివృద్ధి నా బాధ్యత

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.



**అక్షర విజేత షాద్నగర్ :** ఎమ్మెల్యేను కలుసుకున్న కేశంపేట సర్పంచ్ బోజ్జం శ్రీశైలం. బొజ్జం శ్రీశైలం తదితర వార్డు సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే శంకర్. కేశంపేట గ్రామపంచాయతీ అభివ ృద్ధి బాధ్యత తనదని గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివ ృద్ధి చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్ బొజ్జం శ్రీశైలం తదితర వార్డు సభ్యులు శు క్రవారం షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే శంకర్ సర్పంచ్ శ్రీశైలం తదితర వార్డు సభ్యులను అభినందించి వారిని శాలువాలతో సన్మానించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు ప్రభుత్వ సహకారంతో అనేక అభివ ృద్ధి కార్యక్రమాలను పంచాయతీ ద్వారా చేపట్టేందుకు నిధులను తగినంతగా కేటాయిస్తామని స్పష్టం చేశారు. గ్రామాల్లో ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు ఉండాలని ఆ తర్వాత అందరూ కలిసికట్టుగా పనిచేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రామాల్లో ఐక్యత ద్వారానే అనేక అభివ ృద్ధిని సాధించవచ్చు అని ఆయన సూచించారు. గెలిచిన ప్రజాప్రతినిధులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా గ్రామ స్వరాజ్యాన్ని కాపాడేందుకు గ్రామపంచాయతీలను పటిష్టం చేసేందుకు క ృషి చేస్తుందని స్పష్టం చేశారు..

# సరస్వతి పుత్రిక పై హరీష్ కటాక్షం..!!







**అక్షర విజేత, సిద్దిపేట ప్రతినిధి :** పేద విద్యార్థిని పీజీ వైద్యవిద్య రుణం కోసం బ్యాంకులో తన స్వగ ృహాన్ని మార్టిగేజ్ చేసిన మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు మమత అనే అమ్మాయికి పీజీ ఎంట్రన్స్ లో సీటు వచ్చినా ట్యూషన్ ఫీజులకు ప్రతీఏటా రూ.7.50లక్షలు చెల్లించాలన్న కళాశాల యాజమాన్యం. బ్యాంకు రుణం కోసం వెళ్లగా ఏదైనా ఆస్థిని తనఖా పెడితేనే రుణం మంజూరు చేస్తామనే బ్యాంకర్స్.. ఈనెల 18వ తేదీన ట్యూషన్ ఫీజు చెల్లించి కాలేజీలో చేరకుంటే పీజీ సీటును తిరస్కరించే పరిస్థితి, ఇదే విషయాన్ని హరీశ్ రావు ద ృష్టికి తీసుకెళ్లిన విద్యార్థిని మమత, ఆమె తండ్రి కొంక రామచంద్రం. క్షణం ఆలస్యం చేయకుండా సిద్దిపేటలోని తన స్వగ ృహాన్ని బ్యాంకులో తనఖా పెట్టి రూ. 20 లక్షల ఎడ్యూకేషన్ లోన్ మంజూరు చేయించిన హరీశ్ రావు. హాస్టల్ ఫీజు లక్ష రూపాయలు ఇచ్చిన హరీష్ రావు నాడు ఆటో కార్మికుల కోసం నేడు నిరుపేద విద్యార్థిని చదువు కోసం హరీష్ రావు ఆపన్నహస్తం. మరో గొప్ప మానవతా ఔదార్యాన్ని చాటి చెప్పిన హరీష్ రావు. మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు మరోసారి తన మానవతా ఔదార్యాన్ని చాటిచెప్పారు. ఆపదలో ఉన్నారంటే ఆగమేఘాల మీద స్పందించే హరీశ్ రావు గారు తాజాగా ఓ నిరుపేద వైద్యవిద్యార్థిని భవిష్యత్తుకు చేయూత అందించారు. ఆ విద్యార్థినికి బ్యాంకు రుణం దక్కడానికి ఏకంగా తన సొంత ఇంటినే తనఖా పెట్టి పెద్దమనసు చాటుకున్నారు. సిద్దిపేటకు చెందిన కొంక రామచంద్రం టైలరింగ్ వ ృత్తి చేస్తూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఆయన పెద్ద కుమార్తె మమత విజయవాడలోని సిద్ధార్థ మెడికల్ కళాశాలలో ఉచితంగా ఎంబీబీఎస్ సీటు సాధించి చదువు పూర్తి చేసింది. పీజీ ఎంట్రన్స్ పరీక్ష రాయగా మహబూబ్నగర్ లోని ఎస్వీఎస్ మెడికల్ కళాశాలలో ఆప్తమాలజీ విభాగంలో పీజీ సీటు వచ్చింది. ప్రభుత్వ కన్వీనర్ కోటా లోనే సీటు వచ్చినప్పటికీ మూడేళ్ల పాటు ప్రతి సంవత్సరం రూ. 7.50 లక్షల చొప్పున ట్యూషన్ ఫీజు చెల్లించాలి. ఈనెల 18వ తేదీ చివరి గడువు ఉంది. ఆర్థిక స్తోమత లేని రామచంద్రం అంత డబ్బు చెల్లించలేక మనోవేదనకు గురయ్యాడు. బ్యాంకులో ఎడ్యుకేషన్ లోన్ కోసం ప్రయత్నించగా ఏవైనా ఆస్తులు మార్టిగేజ్ చేస్తేనే లోన్ ఇస్తామని బ్యాంకు అధికారులు సమాధానం ఇచ్చారు. తనకు ఎలాంటి స్థిరాస్తులు లేవని చెప్పడంతో ఆ దారి కూడా మూసుకపోయింది. దీంతో గతంలో తన కూతుళ్లకు ఎంబీబీఎస్ సీట్లు వచ్చినప్పుడు హరీష్ రావు గారు ఆర్థిక సహాయం చేసిన విషయం గుర్తుకొచ్చి. మళ్లీ ఆయనే ఆదుకుంటారని భావించి ఈ విషయాన్ని చేరవేశారు. విషయం తెలవగానే వెంటనే హరీష్ రావు స్పందించి సిద్దిపేటలోని తన ఇంటిని మార్టిగేజ్ చేసి మూడేళ్లకు సరిపడా దాదాపు రూ. 20 లక్షల రూపాయల ఎడ్యుకేషన్ లోను మంజూరు చేయించారు. దీంతో ఆ డబ్బులను కళాశాలలో చెల్లించి సీటు దక్కించుకున్నారు. అప్పు చేయొద్దు..హాస్టల్ ఫీజు కూడా ఇచ్చిన హరీష్ రావు. మొదటి సంవత్సరం హాస్టల్ కు లక్ష రూపాయలు అవుతుందని హరీష్ రావు గారి ద ృష్టికి రాగ మళ్ళీ హాస్టల్ ఫిజు కు ఎలాంటి అప్పు చేయొద్దని అ లక్ష రూపాయలు కూడా నేనే చెల్లెస్తా అని హరీష్ రావు గారు ఇచ్చారు. నాడు ఆటో కార్మికులకు అండగా నేడు పేద విద్యార్థిని చదువుకు చేయూతగా. సిద్దిపేట నియోజకవర్గంలోని ఆటో కార్మికుల సంక్షేమం కోసం మూడేళ్ల క్రితం తన ఇంటిని మార్టిగేజ్ చేసి బ్యాంకు ద్వారా రుణం ఇప్పించారు. ఆ ఫలితంగానే సిద్దిపేట ఆటో క్రెడిట్ కో-ఆపరేటివ్ సొసైటీ ఏర్పాటు కావడమే గాకుండా వందలాది మంది ఆటో కార్మికులకు కొండంత భరోసాగా నిలిచింది. నేడు రుణం పొందిన ఆటో కార్మికులు ప్రతీ నెల పొదుపు చేస్తూ రుణం డబ్బులను వాయిదాలు లేకుండా చెల్లిస్తున్నారు. ఆపత్కాలంలో తమకు సొసైటీ ఉందని గట్టి ధీమాను హరీష్ రావు గారు వారికి కల్పించారు. ఆయన చేసిన సహాయం వందలాదిమంది ఆటో కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపడానికి దోహద పడింది. నేడు నిరుపేద విద్యార్థిని మమత కు వైద్యవిద్యకు సంబంధించి పీజీ ఎంట్రన్స్ లో సీటు దక్కినా కనీసం ట్యూషన్ ఫీజు లేక, ఆ సీటు నే కోల్పోయే పరిస్థితి తలెత్తింది. విషయం తన ద ృష్టికి రావడంతో ఆ అమ్మాయికి బ్యాంకు రుణం అందడానికి తన స్వగ ృహాన్ని మరోసారి మార్టిగేజ్ చేయడానికి కూడా వెనుకాడలేదు. ఈ ప్రక్రియ శరవేగంగా జరిగేలా యూనియన్ బ్యాంకు అధికారులతో మాట్లాడుతూ.. సబ్ రిజిస్టర్ ద్వారా ఇంటి పత్రాలను మార్టిగేజ్ చేసి సరైన సమయానికి మమత కు ఎడ్యుకేషన్ లోన్ మంజూరు కావడంలోనూ చొరవ చూపారు.

# ఫోన్ ట్యాపింగ్ దర్యాప్తు వేగం పెంచిన ప్రభుత్వం



సజ్జనార్ నేత ృత్వంలో స్పెషల్ టీమ్

**అక్షర విజేత, హైదరాబాద్ ప్రతినిధి:** ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో రాష్ట్ర ప్రభుత్వం అతి కీలకమైన చర్యలు ప్రారంభించింది. ఇప్పటికే ప్రత్యేక దర్యాప్తు బ ృందం సిట్, విచారణ కొనసాగిస్తున్నప్పటికీ, కేసు చుట్టూ పెరుగుతున్న ఆరోపణలు, రాజకీయ వాదనలు, భిన్న కోణాలు నేపథ్యంలో ప్రభుత్వం మరో ప్రత్యేక దర్యాప్తు వ్యవస్థను ముందుకు తెచ్చింది. హైదరాబాదు పోలీస్ కమిషనర్ సజ్జనార్ ను కొత్త విచారణ బ ృందానికి నేత ృత్వంగా నియమిస్తూ, డీజీపీ శివధర్ రెడ్డి అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. దర్యాప్తు వేగాన్ని పెంచడం, కేసులో బయటపడుతున్న అంశాలను పలు కోణాల్లో సమగ్రంగా పరిశీలించడానికి సీనియర్ అధికారులతో కూడిన ప్రత్యేక బ ృందాన్ని తీసుకొచ్చారు. ఈ బ ృందంలో రామగుండం కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, సిద్దిపేట సీపీ ఎస్.ఎం. విజయ్‌కుమార్, మాదాపూర్ డీసీపీ రితిరాజ్, మహేశ్వరం డీసీపీ కె. నారాయణరెడ్డి, గ్రేహౌండ్స్ గ్రూప్ కమాండర్ ఎం. రవీందర్ రెడ్డి, రాజేంద్రనగర్ ఏడీసీపీ కేఎస్ రావు, జూబ్లీహిల్స్ ఏసీపీ పి. వెంకటగిరి దర్యాప్తు అధికారి, నాగేందర్‌రావు హెచ్ఎంఆర్ఎల్, సీహెచ్ శ్రీధర్ టీజీ న్యాబ్ ను నియమించారు. వీరికి కేసు వివిధ భాగాలతో సంబంధం ఉన్న అంశాలపై ప్రత్యేక బాధ్యతలు అప్పగించారు. ఈ కొత్త ఇన్వెస్టిగేషన్ టీమ్ ఏర్పాటుతో, దర్యాప్తు దిశ మరింత స్పష్టంగా మారనుందని భావిస్తున్నారు. ప్రభుత్వం స్పష్టంగా ఒక డెడ్‌లైన్ కూడా విధించింది కేసు దర్యాప్తు ఒక నెలలో పూర్తి చేయాలి. ఈ వ్యవధిలో ఫోన్ ట్యాపింగ్ ఆదేశాలు ఎవరివి, యంత్రాంగం ఎలా పనిచేసింది, ఆ ఆదేశాలు అమలకు ఎవరు ముందు వరుసలో ఉన్నారు, రాజకీయ ఆరోపణలకు తగిన ఆధారాలున్నాయా అనే అంశాలను స్పష్టంగా తేల్చాల్సి ఉంటుంది. ఫోన్ ట్యాపింగ్ కేసు వెలుగులోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్ర రాజకీయాలు అస్థిరతను ఎదుర్కొంటున్నాయి. ప్రతిపక్షాలు తీవ్ర ఆరోపణలు చేస్తుండగా, అధికార పక్షం వాటిని తిరస్కరిస్తోంది. ఈ పరిస్థితుల్లో విచారణను నిష్పక్షపాతంగా, వేగవంతంగా, ఆధారాలతో ముగించేందుకు ప్రభుత్వ యంత్రాంగం కట్టుదిట్టమైన విధానాన్ని అవలంభించింది. ఈ దర్యాప్తు ఫలితాలు రాష్ట్ర రాజకీయాలపై స్పష్టమైన ప్రభావం చూపే అవకాశముండటంతో, అందరి చూపు ఇప్పుడు సజ్జనార్ బ ృందం పనితీరుపై నిలిచింది.

# పంచాయతీలకు “పవర్” పరేషాన్..?


### జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు



**అక్షర విజేత, హైదరాబాద్ ప్రతినిధి:** భారతదేశ ఆత్మ దాని గ్రామాల్లోనే నివసిస్తుంది అన్నారు జాతిపిత మహాత్మాగాంధీ. ఏ వ్యవస్థకైనా ఆర్థిక మూలాలు బలంగా ఉంటేనే అది బలంగా ఉంటుంది. క్షీణిస్తే ఆ వ్యవస్థ మనుగడకే ప్రమాదం. రాష్ట్రంలో మూడు దశల్లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలు ఈ నెల పదిహేడుతో పూర్తయ్యాయి. ఇక పాలకవర్గాల ప్రమాణస్వీకారం వారం లోపే జరిగే అవకాశముంది. గత సర్పంచులు గ్రామాల్లో అభివ ృద్ధి పనులు చేసి నిధుల కోసం అష్టకష్టాలు పడ్డారు. చాలామంది ప్రతిష్ట కోసం, మరికొంత మంది గ్రామస్తుల ఒత్తిడి మేరకు పంచాయతీలో నిధులు లేకున్నా పనులు మాత్రం వాస్తవం. దీనికోసం చాలామంది సర్పంచులు అప్పుల పాలవడం, వాటిని తీర్చలేక ఆత్మహత్యలు చేసుకోవడం లాంటి ఘటనలు బాధాకరం. అప్పులు తీర్చలేక ఇంకొంతమంది హైదరాబాద్ లాంటి పట్టణాలకు వలసవెళ్లి వాచ్‌మెన్‌లుగా పనిచేస్తున్న పరిస్థితి, రావాల్సిన బిల్లులు దాదాపు నాలుగు వందల కోట్ల రూపాయలు ఉన్నాయంటే మాటలు కాదు. అయితే ఇటీవల జరిగిన జీపీ ఎన్నికల్లో గెలుపొందిన నూతన సర్పంచులకు అరకొర నిధులు, పెండింగ్ బిల్లులు స్వాగతం పలుకుతున్నాయి. గ్రామ పాలనకు ఆధారం స్థానిక సంస్థలు. గ్రామపంచాయతీ వ్యవస్థ భారత దేశ ప్రజాస్వామ్యానికి తొలిమెట్టు. 1992వ సంవత్సరం 73వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆర్టికల్ 243 వలన గ్రామపంచాయతీ వ్యవస్థ ఏర్పడింది. గ్రామం ఒక యూనిట్ గా నవ ప్రజాస్వామ్యానికి అడుగులు పడ్డాయి. గ్రామాల అభివ ృద్ధికి సంబంధించిన కీలకమైన ప్రాథమిక 23 అంశాలు రాజ్యాంగంలో 12వ షెడ్యూల్‌లో ఉంచబడ్డాయి. రాష్ట్రంలో 12,760 గ్రామపంచాయతీలు, 567 మండల ప్రజాపరిషత్తులు, 31 జిల్లాల ప్రజాపరిషత్తులు ఉన్నాయి. ఈ స్థానిక సంస్థలకు పదిహేనవ ఆర్థిక సంఘం నిధుల కీలకం. అయితే కేంద్రం నుంచి రావాల్సిన రూ.3500 కోట్ల నిధులు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయి. దీని వలన పంచాయతీలకు ఆర్థిక కష్టాలు తప్పడం లేదు. పరిస్థితి ఇలా ఉంటే విద్యుత్ నియంత్రణ మండలి, రాష్ట్ర ప్రభుత్వ విధానాలు గ్రామ స్వరాజ్యానికి గొడ్డలి పెట్టులా మారాయి. విద్యుత్ మండలి విధించిన విధంగా 2025-26 సంవత్సర ధరల ప్రణాళిక ప్రజాస్వామ్యవాదులను, స్థానిక సంస్థలను, రాష్ట్ర ప్రజలను విస్మయపరిచింది. స్థానికమైన గ్రామపంచాయతీలో సంస్థ ఏర్పాటుచేసిన స్ట్రీట్ లైట్ వీధి దీపాలకు, వినియోగించే విద్యుత్ చార్జీలు యూనిట్‌కు ఏడు రూపాయల పది పైసలు, గ్రామీణ అవసరాల కోసం వినియోగించే పంపుల విద్యుత్ యూనిట్‌కు ఆరు రూపాయల చొప్పున గ్రామపంచాయతీ నిధుల నుంచి వసూలు చేస్తున్నారు. ఇవి ప్రజల కనీస సౌకర్యాలు. వాణిజ్య అవసరాలకు ఉపయోగించే విద్యుత్ ధరలను వీటికి విధించడం అన్యాయం. దీనివలన చాలా గ్రామపంచాయతీ వ్యవ స్థలు ఆర్థికంగా చితికి పోతున్నాయి. ప్రతి పంచాయతీ సగటున నెలకి రూ.25వేలు, పెద్ద పంచాయతీ అయితే 50 వేలు, అలాగే ప్రతి మున్సిపాలిటీ నెలకు లక్షల్లో విద్యుత్ చెల్లించాల్సిన పరిస్థితి తలెత్తింది. ఇంత పెద్దమొత్తం విద్యుత్ బిల్లులే కడితే ఇక గ్రామ పరిపాలన ఎలా సాధ్యం? స్థానిక సంస్థలకు వచ్చే నిధులలో సింహభాగం కేవలం విద్యుత్ కొనుగోలుకే గ్రామ పంచాయతీలు చెల్లిస్తున్నాయి. దీనివలన నిధుల కొరత ఏర్పడి గ్రామపాలన అస్తవ్యస్తంగా మారిపోతుంది. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం గ ృహజ్యోతి, వ్యవసాయ పంపులకు ఉచిత విద్యుత్తు పథకాలను అందజేస్తున్న మని చెబుతున్నా, మరోవైపు దేశానికి పట్టు కొమ్మలైన గ్రామపంచాయతీల ప్రజల ప్రాథమిక, అత్యవసర సేవపై అధిక విద్యుత్ ధరలను విధిస్తూ స్థానిక సంస్థల ఆర్థిక వ్యవస్థను నడ్డి విరచడం బాధాకరం. విద్యుత్ బిల్లులు స్థానిక సంస్థల స్వయం అభివ ృద్ధికి అవసరమైన అవసరాలకు షరాఘటంగా మారాయి. మరి దీనికి ప్రత్యామ్నాయం లేదా అంటే సర్కార్ ఆ దిశగా ఆలోచించడం లేదు. ప్రతి జీపీ వాటి జనాభా విద్యుత్ వినియోగాల ఆధారంగా యాభై వంద నుండి కిలోవాట్ల సోలార్ విద్యుత్ వ్యవస్థను ఏర్పరిచితే, రాష్ట్రవ్యాప్తంగా 700 నుండి వెయ్యి మెగావాట్ల సౌర విద్యుత్ అందుబాటులోకి వస్తుంది. పర్యావరణ పరిరక్షణ, రాష్ట్ర విద్యుత్ భద్రత ఏర్పడటమే కాక స్థానిక సంస్థల ఆర్థిక పరిపుష్టి ఏర్పడుతుంది. కేవలం మూడు నుంచి నాలుగు వేల కోట్ల రూపాయల పెట్టుబడితో భవిష్యత్ తరాలకు వెలుగు నింపే అవకాశం ఉంది. ఈ దిశగా అడుగులు వేసి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం రాష్ట్ర ప్రభుత్వంపై ఎంతైనా ఉంది.. జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు తెలిపారు.

# బస్తి దవాఖానాల్లో డాక్టర్ కుర్చీకి దుమ్ము పట్టింది.!

### మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు





**అక్షర విజేత, సిద్దిపేట ప్రతినిధి:** సిద్దిపేటలో 6నెలలుగా బస్తి దవాఖానాల్లో డాక్టర్ లు లేరు బస్తి దవాఖానలకే సుస్థి తెచ్చిన ప్రభుత్వం. బస్తి దావఖానాల్లో మందులు లేవు, డాక్టర్ లు లేరు, మెడికల్ ఆఫీసర్ రూమ్ లో పెచ్చులు ఊడిన పట్టించుకొనే నాథుడు లేడు, డాక్టర్ రాక కుర్చీ దుమ్ము పట్టి తీర బస్తీ దవాఖానలది. సిద్దిపేట లో ఉన్న 4 బస్తీ దవాఖాన లో 3 బస్తి దవాఖానాల్లో డాక్టర్ లు లేరు. అటెండర్స్ జీతాలు లేక మూడు నెలల అవుతుంది స్టాఫ్ నర్స్ కు నవంబర్ నెల జీతం రాలేదు. ప్రజా వైద్యాన్ని నిర్వీర్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం. సిద్దిపేట బస్తి దవఖాన ను ఆకస్మికంగా సందర్శించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు. సిద్దిపేట పట్టణం లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద గల బస్తీ దవాఖానను మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా బస్తీ దవాఖాన లో ఉన్న స్టాఫ్ నర్స్ తో మాట్లాడారు. గత ప్రభుత్వం లో సిద్దిపేట లో 4 చోట్ల బస్తి దవాఖానలు ఏర్పాటు చేసుకున్నామని ఒక్క కెసిఆర్ నగర్ లోని బస్తి దవాఖాన లో మినహాయించి మిగతా మూడు బస్తి దవాఖానలు కాళ్లకుంట కాలనీ, లింగారెడ్డి పల్లి, ఆర్ అండ్ బి కార్యాలయం సమీపంలో లోన్న వాటిల్లో గత 6 నెలల నుండి డాక్టర్ లు లేకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేసారు.. డాక్టర్ లేక మెడికల్ ఆఫీసర్ రూమ్ పెచ్చులు ఊడిపోయి, డాక్టర్ కూర్చునే కుర్చీలో దుమ్ము పట్టి ఉండటం పట్ల ఇదేనా బస్తి దవాఖాన తీరని, డాక్టర్ లు లేకుండా ప్రజలకు వైద్యం ఎలా అందిస్తారన్నారు.. పేద ప్రజల కోసం బస్తి దవాఖాన లను ఏర్పాటు చేస్తే వాటిని సుస్తి దవాఖాన లుగా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందన్నారు. ఒక వైపు 6నెలలు గా డాక్టర్ రావడం లేదని, మరో వైపు ఉన్న అటెండర్ కు మూడు నెలలు గా జీతాలు రావడం లేదు ఉన్న స్టాఫ్ నర్స్ కు నవంబర్ నెల జీతం ఇప్పటికి రాలేదని సీరియస్ అయ్యారు. దవాఖాన మందుల గురించి అడిగి తెల్సుకున్నారు. మల్టి విటమిన్, లోప్రై మెడ్ మోషన్స్ ట్యాబ్లెట్, లివో సిట్రిజన్ జలుబు ట్యాబ్లెట్, షూగర్ ట్యాబ్లెట్ మెటఫిన్ తో పాటు ఉండాల్సిన గ్లిమి ఫిరైడ్ 2%ఎస్త్ర% లేవని , అదేవిదంగా చిన్న పిల్లలకు సంబందించిన జింక్ సతేూట్ లేవన్నారు.. డాక్టర్ వస్తా లేడు. మందులు లేవు, అలాంటప్పుడు ప్రజలకు వైద్య సేవలు ఎలా అందుతాయని..పేద ప్రజలకు అందించే ప్రజా వైద్యం పట్ల నిర్లక్ష్యం విడాలని వేంటనే బస్తి దవాఖాన లో వైద్యులను ఏర్పాటు చేయాలనీ సకాలంలో మందుల అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేసారు.

# బిఆర్ఎస్ తరఫున గెలిచిన సర్పంచ్, వార్డు సభ్యులకు సన్మానం



### ఒంటెద్దు నరసింహారెడ్డి



**అక్షర విజేత గరిడేపల్లి, సూర్యపేట జిల్లా :** హుజూర్నగర్ నియోజకవర్గంలోని గరిడేపల్లి మండలంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి పర్యటించారు. ఈ సందరరేగా మండలం వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో గెలుపొందిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులను శాలువాలతో సత్కరించి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందరరేగా ఒంటెద్దు నరసింహారెడ్డి మాట్లాడుతూ%ొా% గరిడేపల్లి మండలంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులు అత్యంత మెజారిటీతో విజయం సాధించడం గర్వకారణమన్నారు. ఇది బిఆర్ఎస్ పార్టీపై ప్రజలకు ఉన్న విశ్వాసానికి నిదర్శనమని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కూడా బిఆర్ఎస్ పార్టీకి ప్రజల మద్దతు మరింత పెరిగి, రాష్ట్రంలో మరోసారి ఘన విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు డాక్టర్ కె.ఎల్.ఎన్. రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గుగులోతు క ృష? నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు మాశెట్టి శ్రీహరి, మాజీ ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, గెలిచిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాండ్లి సర్పంచ్‌గా జాదవ్ రామ్ కిషన్ ఘన విజయం





### ప్రజల ఆశీర్వాదంతో గ్రామాభివృద్ధికి నాంది.

### హరతులు, శాలువాలు, సంబరాలతో ఘన స్వాగతం.

**అక్షర విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల కేంద్రంలోని కాండ్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న మొహద గ్రామంలో నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికలు గ్రామ ప్రజల్లో అపూర్వ ఉత్సాహాన్ని నింపాయి. ఈ ఎన్నికల్లో ప్రజల విశ్వాసం, మద్దతుతో జాదవ్ రామ్ కిషన్ సర్పంచ్‌గా ఘన విజయం సాధించి గ్రామ రాజకీయ చరిత్రలో కొత్త అధ్యాయాన్ని లిఖించారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే మొహద గ్రామమంతా సంబరాల మయం అయింది. గ్రామ ప్రజలు డప్పులు, బాణాసంచా, హరతులతో నూతన సర్పంచ్‌కు ఘన స్వాగతం పలికారు. గ్రామ ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లి, శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలు అందజేస్తూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం మొత్తం గ్రామానికి పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చింది. ఈ సందర్భంగా సర్పంచ్ జాదవ్ రామ్ కిషన్ మాట్లాడుతూ, తనను గెలిపించిన ప్రతి ఓటరికి, గ్రామ పెద్దలకు, యువతకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మొహద గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ముఖ్యంగా గ్రామంలో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం, అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ బలోపేతం, పారిశుధ్య నిర్వహణ, వీధి దీపాల ఏర్పాటు, పాఠశాలలు, అంగన్వాడీల అభివృద్ధి, గ్రామ ఆరోగ్య సేవల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని చెప్పారు. అలాగే రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, యువతకు ఉపాధి అవకాశాలు, మహిళా స్వయం సహాయక సంఘాలకు మరింత ప్రోత్సాహం అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హులైన వ్యక్తికి చేరేలా పారదర్శకంగా అమలు చేస్తానని స్పష్టం చేశారు. గ్రామ పెద్దలు, యువత, మహిళల సహకారంతో మొహద గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో మొహద గ్రామ పటేల్ సిడం బిక్కు, దేవరి తొడసం సీతారాం, మహాజన్ మేస్రం నాగోరావ్, కృష?, జంగు, అర్జున్, మారుతి తదితర గ్రామ పెద్దలు పాల్గొని సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ యువత పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతును తెలియజేశారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ, ప్రజల మధ్య నుంచే వచ్చిన నాయకుడిగా జాదవ్ రామ్ కిషన్ ప్రజా సమస్యలను బాగా అర్థం చేసుకున్న వ్యక్తి అని, ఆయన నాయకత్వంలో మొహద గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందనే పూర్తి విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

# రాజీమార్గమే రాజమార్గం

### ఈనెల డిసెంబర్ 21న జాతీయ మెగా లోక్ అదలత్

### అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ ఎం సురేష్



**అక్షర విజేత దేవరకద్ర : –** రాజీ మార్గమే రాజ మార్గంమని అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ ఎం సురేష్ అన్నారు. ఈ నెల డిసెంబర్ 21న మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో జాతీయ మెగా లోక్ అదాలత్ దీరకాలంగా కొనసా గుతున్న వివాదాలను తక్షణమే పరిష్కరించుకునేందుకు ఈ నెల 21 న నిర్వహిస్తున్నమెగా లోక్ అదాలత్ లో రైతులు తమ భూముల సమస్యలను రాజీమార్గంతో పరిష్కరించుకోవాలని, సుప్రీం కోర్టు జాతీయ స్థాయిలో జాతీయ మెగాలోక్ అదాలత్ ను నిర్వహిస్తుందన్నారు. లోక్ ఆదాలత్ ను రైతులు ప్రజలు కోర్టులో ఉన్న కేసులు ఉన్న వారందరూ ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాజి దగ్గ సివిల్ కేసులు, క్రిమినల్ కేసులు, భూ సమస్యలు, కుటుంబ తగదాలు, రాజీ కుదుర్చుకునే అవకాశం ఉన్న అన్ని రకాల కేసుల్లో కక్షిదారులు పరస్పర అంగీకారంతో రాజ్ పడవచ్చని తెలిపారు. జాతీయ మెగా లోకదాలత్ ను జిల్లా ప్రజలు, కక్షిదారులు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని దేవరకద్ర మండలం అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ ఎం సురేష్ తెలిపారు.

# సర్పంచులను సన్మానించిన చల్లా ధర్మారెడ్డి..



**అక్షర విజేత/పరకాల ప్రతినిధి :** పరకాల నియోజకవర్గంలోని పరకాల, నడికుడ,ఆత్మకూరు,దామెర మండలాల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరచగా గెలుపొందిన నూతన సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులను హన్మకొండలోని నివాసంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం అధికార బలంతో ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన బరిలో నిలిచి గెలిచి బిఆర్ఎస్ సత్తా చాటిన మీ పోరాటపటిమ అదుతేమని అభినందించారు.అధికారాన్ని,పోలీసులను అడ్డుపెట్టుకొని కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటువేయకుంటే సంక్షేమ పథకాలు ఇవ్వమని ప్రజలను బెదిరింపులకు పాల్పడిన ప్రజలు మాత్రం బిఆర్ఎస్ వైపే ఉన్నారని అన్నారు.వచ్చే ఎంపిటిసి,జెడ్పీటీసీ ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటుతామని తెలిపారు.

**చల్లా ధర్మారెడ్డి కలిసిన వారిలో..**

పరకాల మండలం అలియాబాద్,నడికుడ మండలం. చర్లపల్లి,కౌకొండ, నడికుడ,రామకృషా?పూర్, ఆత్మకూరు మండలం పెంచికలపేట,నీరుకుళ్ళ,కామారం,లింగండుగుపల్లి,చౌళ్ళపల్లి,పెద్దాపూర్,ఆత్మకూరు,గూడెప్పాడ్,హౌస్ బుజుర్గ్, దామెర మండలం సీతారాంపురం,పులుకుర్తి, దమ్మన్నపేట,తక్కల్లపాడు,దామెర, పసరగొండ, సంగెం మండలం లోహిత,మొంద్రాయి గ్రామాల సర్పంచులు,ఉప సర్పంచులు,వార్డు సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు ఉన్నారు.

# శుభ్రమైన ఇల్లు, పరిశుభ్రమైన పరిసరాలు ఇదే స్వఛ్ఛమైన మన భారతదేశం

### ఏబీవీపీ చేవెళ్ల




**అక్షర విజేత, చేవెళ్ల :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చేవెళ్ల నగర శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి లో స్వఛభారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుర్వ మహిపాల్ మాట్లాడుతూ మన ఆరోగ్యం బాగుండాలంటే పరిసరాల ప్రాంతంలో కూడా శుభ్రంగా ఉండాలి. శుభ్రమైన ఇల్లు పరిశుభ్రమైన పరిసరాలు ఇదే స్వఛమైన మన భారతదేశం. ఈ భారతదేశంలో ప్రతి ఇంట్లో పరిశుభ్రత పాటిద్దాం ఆరోగ్యంగా జీవిద్దాం అననే నినాదం ప్రతి ఒక్క విద్యార్థుల్లో యువకుల్లో ఉండాలి. అప్పుడే మన భారతదేశం ప్రపంచంలోనే పరిశుభ్రతమైన దేశంగా నిలుస్తుంది ఇది మన అందరి బాధ్యత అని గుర్తు చేశారు. అలాగే ఆసుపత్రి పరిసరాల్లో కూడా శుభ్రపరిస్తేనే రోగులు బాగుంటారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి హారిక,అనిల్,ప్రశాంత్,వివేకానంద,రంజిత్, అఖిల్,భరత్,అక్షిత,అక్షయ, అనుశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# కోటగుళ్ళు దేవాలయానికి రూ.16 వేలతో గంట బహుకరణ



**అక్షర విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ దేవాలయానికి ములుగు వెంకటాపూర్ కు చెందిన తౌటు రెడ్డి స్వర?లత భాస్కర్ రెడ్డి దంపతులు రూ .16 వేలతో 11 కిలోల గంటను సోమవారం బహుకరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. కోటగుళ్ళు దేవాలయానికి గంటను బహూకరించిన తౌటు రెడ్డి స్వర?లత భాస్కర్ రెడ్డి దంపతులకు కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# మత్స్యకారులకు ప్రమాద బీమా అందజేత

### ఇద్దరికి రూ. ఐదు లక్షల చొప్పున ధృవీకరణ పత్రాలు పంపిణీ చేసిన

### ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్




**అక్షర విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:** ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం క్రింద గ్రూప్ ప్రమాద బీమా పత్రాలను పలువురికి ధృవీకరణ పత్రాలను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం అందజేశారు. కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామానికి చెందిన కూన తిరుపతి ప్రమాదవశాత్తు మృతి చెందాడు. దీంతో అతడి భార్య కూన లావణ్యకు, అలాగే గంభీరావుపేట మండలం సముద్రలింగాపూర్ గ్రామానికి చెందిన కుంట రమేష్ ప్రమాదవశాత్తు మృతి చెందాడు. దీంతో అతడి తల్లి కుంట మల్లవ్వ బ్యాంక్ ఖాతాల్లో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం క్రింద గ్రూప్ ప్రమాద బీమా కింద రూ. ఐదు లక్షల చొప్పున ఇద్దరికి జమ అయ్యాయి. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం క్రింద గ్రూప్ ప్రమాద బీమా పలువురికి ధృవీకరణ పత్రాలను ఇంచార్జి కలెక్టర్ అందజేశారు. కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, మత్స్యకారుల సహకార సంఘం అధ్యక్షులు మామిండ్ల అంజయ్య, చింతకింది పోచయ్య, కార్యదర్శి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచ్ ను సన్మానించిన డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్



**అక్షర విజేత/పరకాల ప్రతినిధి :** దామెర మండలం పసరుగొండ గ్రామ సర్పంచి గా కొట్టే శ్రీవాణి రమేష్ ఎన్నికైన సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోడెల రామ్మూర్తి, వెన్నంపల్లి పాపయ్య, కోడెల రమేష్, రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జిఎంఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి గోపన్ పల్లి గ్రామ సర్పంచ్ బాలరాజ్





**అక్షర విజేత దేవరకద్ర : –** దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ సమక్షంలో గోపన్ పల్లి గ్రామంలో ఇండిపెండెంట్ సర్పంచి అభ్యర్థిగా పోటీ చేసి గెలిచిన కోమరి బాలరాజుతో పాటు బిఆర్ఎస్ పార్టీకి చెందిన వార్డ్ మెంబర్స్ మబ్బు వెంకట్ రాములు, వన్నం ఆంజనేయులు, గద్వాల చిన్న బురాన్, బిఆర్ఎస్ నాయకులు ఉప్పరి బాలు, నక్కబురాన్, మండ్ల రాజ్ కుమార్, వన్నం అశోక్, వన్నం ఆశన్నలు గోపనపల్లి గ్రామానికి చెందిన మండల రైతు కిసాన్ సెల్ అధ్యక్షులు కోట్ల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాదులో ఎమ్మెల్యే నివాసం లో శుక్రవారం దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఎమ్మెల్యే జిఎంఆర్ ఆహ్వానించారు.

# ఎమ్మెల్యే జిఎంఆర్ ఆదేశంతో 2లక్షల 50 వేలు ఎల్ ఓసి

### కౌకుంట్ల సర్పంచ్ ఉల్లి నరేష్



**అక్షర విజేత దేవరకద్ర : –** దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ ఆదేశంతో 2లక్షల 50 వేలు ఎల్ ఓసి కాపిని అందించిన సర్పంచ్ ఉల్లి నరేష్ దేవరకద్ర నియోజకవర్గంలోని కౌకుంట్ల మండల కేంద్రానికి చెందిన సనా సుల్తానా భర్త ఇంతియాజ్ కి కిడ్నీ సంబంధిత వైద్యం నిమిత్తం నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందేందుకు శుక్రవారం ఎమ్మెల్యే జిఎంఆర్ సహకారంతో సీఎం సహాయ నిధి ద్వారా రెండు లక్షల యాభై వేల రూపాయల ఎల్ ఓసీనీ దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ ఆదేశాల మేరకు కౌకుంట్ల సర్పంచ్ ఉల్లి నరేష్ ప్రత్యేక చొరవ తీసుకొని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా పేదల పక్షాన నిలుస్తున్న ఎమ్మెల్యే మధుసూధన్ రెడ్డికి, జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావ్ కి, ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉండే సర్పంచ్ ఉల్లి నరేష్ కి వారి కుటుంబ సభ్యులు హృదయపూర్వక ధన్యవాదాల తెలియజేశారు.

# చేవెళ్లకు చేరుకున్న సైకిల్ యాత్ర



**అక్షర విజేత, చేవెళ్ల :** తెలంగాణ అమరుల ఆశయ సాధనకు కృషి చేయాలి. గ్రామాల్లో బెల్ట్ షాపులు తొలగించాలన్న డిమాండ్ తో వికారాబాద్ జిల్లా కోటిపల్లి మండలం నాగసాన్ పల్లి పంచాయతీ ఒకటవ వార్డు సభ్యుడు ఎన్నారం యాదయ్య చేపట్టిన సైకిల్ యాత్ర శుక్రవారం చేవెళ్లకు చేరుకుంది. బుధవారం ఆయన తన గ్రామం నుంచి అసెంబ్లీకి సైకిల్ యాత్ర ప్రారంభించారు. చేవెళ్లలో అంబేద్కర్, జ్యోతిరావు పూలే, బాబు జగ్జీవన్ రామ్,చాకలి ఐలమ్మ, సర్దార్ సర్వాయి పాపన్న, పండుగల సాయన్న, దొడ్డి కొమురయ్య, ఆచార్య జయశంకర్ విగ్రహాలకు పూలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, అబ్దుల్ ఘని, నర్సింహులు తదితరులు యాదయ్య సైకిల్ యాత్రకు స్వాగతం పలికారు. అసెంబ్లీ వరకు తన యాత్ర కొనసాగుతుందని అతను వెల్లడించాడు.

# రవీంద్ర భారతిలో జగన్ మాస్టర్ విజయం మడికట్టు గ్రామానికి గర్వకారణం






**అక్షర విజేత, చేవెళ్ల :** చేవెళ్ల మండలం లోని మడికట్టు గ్రామానికి చెందిన ధర్మసాగర్ జగన్ మధ్యతరగతి కుటుంబానికి చెందిన యువకుడు. పెద్దగా ఆర్థిక వనరులు లేకపోయినా, చిన్నప్పటి నుంచే డాన్స్‌పై అపారమైన ఆసక్తిని పెంచుకున్నాడు. డాన్స్ మాస్టర్ కావాలనే ఆశతో నిరంతరం కష్టపడి సాధన చేసిన జగన్ యొక్క కల శుక్రవారం సాకారమైంది.హైదరాబాద్‌లోని ప్రతిష్ఠాత్మకగా రవీంద్ర భారతి డాన్స్ అకాడమీ నిర్వహించిన పోటీలలో, మొత్తం 10 గ్రూపులపై పోటీ పడి, జగన్ మాస్టర్ తన ఆధ్వర్యంలోని 45 మంది చిన్నారుల బృందంతో అదుతేమైన ప్రదర్శన ఇచ్చి ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన తంగడపల్లి మడికట్టు గ్రామ సర్పంచ్ పామేనా రాములు, జగన్ మాస్టర్‌ను శాలువతో సత్కరించి అభినందించారు.మధ్యతరగతి నేపథ్యం నుంచి వచ్చి కష్టపడి తన లక్ష్యాన్ని చేరుకున్న జగన్ మాస్టర్ విజయం నేటి యువతకు సూార్తిదాయకంగా నిలుస్తుందని గ్రామస్తులు, శ్రేయోభిలాషులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో డీపీటీ న్యాలట గోవర్ధన్, కంకంటి మల్లేష్, రామస్వామి బల్ రెడ్డి, విషు?వర్ధన్ రెడ్డి,న్యాలట అశోక్,జె శ్రీనివాస్ రెడ్డి, భూపాల్, గణేష్, యాదగిరి,తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# లష్కర్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** సికింద్రాబాద్ ప్రాంతాన్ని ప్రత్యేక లష్కర్ కార్పొరేషన్‌గా ఏర్పాటు చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా చౌక్‌లో నిర్వహించిన దీక్షలో ఆయన ఎమ్మెల్యే ముఠా గోపాల్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 200 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన సికింద్రాబాద్ ప్రాంతాన్ని కార్పొరేషన్‌గా ఏర్పాటు చేయాలనేది ఇక్కడి ప్రజల న్యాయమైన డిమాండ్ అని తలసాని పేర్కొన్నారు. ఈ ప్రాంతం నుంచి వచ్చే ఆదాయాన్ని ఇక్కడి అభివృద్ధికే ఖర్చు చేయాలని ప్రజలు కోరుతున్నారని తెలిపారు. లష్కర్ కార్పొరేషన్ సాధన కోసం జరిగే పోరాటానికి తమ సంపూర? మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. డివిజన్ల విభజన శాస్త్రీయంగా జరగలేదని, మేయర్‌కు కూడా తెలియకుండా పునర్విభజన చేయడం సిగ్గుచేటు అని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో వివిధ డివిజనులకు చెందిన కార్పొరేటర్లు కూర్మ హేమలత, హేమ సమల తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ భవన నిర్మాణ పనులు నాణ్యవంతంగా చేపట్టాలి

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్







**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** జిల్లా పరిషత్ భవన నిర్మాణ పనులు నాణ్యవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా పరిషత్ భవన నిర్మాణ పనులను జిల్లా అదనపు కలెక్టర్, జెడ్పి సీఈవో సుధీర్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జెడ్పీ సమావేశ మందిరం, చైర్మన్, సీఈఓ ఛాంబర్ లతోపాటు వివిధ సదుపాయాల ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. జెడ్పి ఆవరణలో ఆహ్లాదంగా ఉండేవిధంగా పచ్చదనం కలిగి ఉండేలా చెట్లను నాటాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ తో పాటు పంచాయత్ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉమేష్ కుమార్ ఉన్నారు.

# లష్కర్ కార్పోరేషన్ కోసం ధర్నా



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** వంద డివిజన్లోతో లస్కర్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ నేత ఎడ్ల హరిబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లస్కర్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద ఒక్కరోజు నిరసన కార్యక్రమాన్ని చేపట్టినట్టు ఆయన వెల్లడించారు. గ్రేటర్ హైదరాబాదులో 300 డివిజన్లో పెంచిన నేపథ్యంలో లస్కర్లు 100 డివిజన్లతో కూడిన కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు లస్కర్ నుండి ప్రభుత్వానికి వస్తున్న ఆదాయాన్ని స్థానికంగా ఖర్చు చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నిరసన లస్కర్ ప్రాంతానికి చెందిన ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అభివృద్ధి కోసం లష్కర్ కార్పోరేషన్



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** సికింద్రాబాద్ ప్రాంతాన్ని లష్కర్ కార్పొరేషన్‌గా ఏర్పాటు చేయాలని లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆధ్వర్యంలో ధర్నా చౌక్‌లో నిర్వహించిన దీక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ 200 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన సికింద్రాబాద్ ప్రాంతాన్ని కార్పొరేషన్‌గా ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నట్లు తెలిపిన ఆయన, ఇది న్యాయమైన డిమాండ్ అని అన్నారు. ఈ ప్రాంతం నుంచి వచ్చే ఆదాయాన్ని స్థానిక అభివృద్ధికోసం ఖర్చు చేయాలన్నారు. లష్కర్ కార్పొరేషన్ సాధన కోసం జరిగే పోరాటానికి తమ సంపూర? మద్దతు ప్రకటించారు. సుమారు 10 కి పై చిలుకు నియోజక వర్గాలు ఉన్న లష్కర్ ను కార్పోరేషన్ చేయాలన్నారు. డివిజన్ల విభజన శాస్త్రీయంగా జరగలేదని, మేయర్‌కు తెలియకుండా పునర్విభజన చేయడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్, ముఠా గోపాల్, వివిధ డివిజనులకు చెందిన కార్పొరేటర్లు, బీ ఆర్ ఎస్ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వెలిదండ సర్పంచ్‌గా ఎన్నికైన చెనగాని సాంబయ్యకు సన్మానం

అభివృద్ధి పథంలో గ్రామాన్ని నడిపించాలని ఆకాంక్ష



**అక్షర విజేత గరిడేపల్లి, సూర్యపేట జిల్లా:** గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామపంచాయతీకి ఇటీవల నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌గా ఎన్నికైన చిన్నగాని సాంబయ్యను తెలంగాణ రాష్ట్ర కల్లుగీత పనివారాల సంఘం రాష్ట్ర నాయకులు పాలకూరి బాబు శాలువాతో సత్కరించారు. చిన్నగాని సాంబయ్య కల్లుగీత పనివారాల సంఘం జిల్లా నాయకుడిగా కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పాలకూరి బాబు మాట్లాడుతూ%ౌ% వెలిదండ గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించడంలో సర్పంచ్‌గా చిన్నగాని సాంబయ్య కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, గ్రామ ప్రథమ పౌరుడిగా బాధ్యతాయుతంగా సేవలు అందించాలని సూచించారు. అలాగే సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులుగా ఎన్నికైన గీత కార్మిక కుటుంబాలకు చెందిన ప్రతినిధులను కూడా శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. గీత కార్మిక వర్గానికి గ్రామస్థాయిలో ప్రాతినిధ్యం లభించడం గర్వకారణమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ పట్టణ గిరిజన సంఘ నాయకులు సోమగాని రాములు, వీసాల వెంకటేశ్వర్లు, గుండు ఎల్లయ్య, వెలుగోరి నరసింహారావు, మామిడి నరహరి, గుండు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు కందుల వెంకటేశ్వర్లుతో పాటు పలువురు నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# 23న మీ డబ్బు మీ హక్కు ప్రత్యేక శిబిరం నిర్వహణ



జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** డిసెంబర్ 23న 'మీ డబ్బు మీ హక్కు' ప్రత్యేక శిభిరాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తులను ప్రజలు తిరిగి పొందేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన మీ డబ్బు మీ హక్కు కార్యక్రమంలో భాగంగా ఈనెల 23న కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రత్యేక శిబిరం నిర్వహించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ శిబిరం కొనసాగనుందని అన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి అక్టోబర్ 4న గుజరాత్ గాంధీనగర్ లో ప్రారంభించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంవత్సరాల తరబడి క్లెయిమ్ చేయని బ్యాంకు డిపాజిట్లు, షేర్లు, డివిడెంట్లు, మ్యూచువల్ ఫండ్స్, బీమా పాలసీలు తదితర ఆస్తులను వాస్తవ యజమానులు సులువుగా పొందేందుకు ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజల సొమ్ము యాజమానులకు వెళ్లాలన్న ప్రభుత్వ సంకల్పానికి ఈ కార్యక్రమం నిదర్శనమని పేర్కొన్నారు. ఆర్బిఐ, ఐఆర్డీఐఏ, పీఎస్ఆర్డీఏ వంటి జాతీయ స్థాయి సంస్థలు, బ్యాంకులు, భీమా కంపెనీలు ఉమ్మడిగా శిభిరాలను నిర్వహిస్తున్నాయని పేర్కొన్నారు. ఆస్తుల స్వాధీనంపై ప్రజలకు మార్గనిర్దేశం చేయడంతో పాటు, అవసరమైన పత్రాల పరిశీలన, ధృవీకరణ చేసుకోవచ్చని వివరించారు. జిల్లావ్యాప్తంగా ఎన్నో కుటుంబాలకు తెలియకుండానే ఆర్థికపరమైన ఆస్తులు మిగిలి ఉండే అవకాశం ఉందని, ఈ శిబిరం ద్వారా ప్రజలు తమ ఆస్తుల వివరాలు తెలుసుకుని, చట్టపరమైన ప్రక్రియను పూర్తి చేసుకుని, క్లెయిమ్ చేసుకోవాలని ఆయన సూచించారు. ముఖ్యంగా బ్యాంకుల్లో 10 సంవత్సరాలకు పైగా క్లెయిమ్ చేసుకోని డిపాజిట్లు ఉన్న పౌరులు, ఆర్బీఐ ఉద్గం వెబ్సైట్ ద్వారా సులభంగా వివరాలు సేకరించి, తదుపరి చర్యలు తీసుకోవచ్చని సూచించారు. ఉద్గం.ఆర్బీఐ. ఓఆర్డీ.ఇన్ వెబ్ సైట్ లో ఆర్థిక ఆస్తుల వారసత్వం, చిరునామా మార్పులు, వయోధికులు, నిర్జీవమైన బ్యాంకు ఖాతాలు వంటి కారణాల వల్ల అనేక ఆస్తులు క్లెయిమ్ చేయకుండా ఉండిపోయాయని, ఈ కార్యక్రమం ద్వారా వాటిని తిరిగి యాజమానులకు చేరవేయడం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ ఆస్తులు తనిఖీ చేసుకుని, తగిన పత్రాలతో కలెక్టరేట్ లో నిర్వహించే శిభిరంలో పాల్గొనాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# వేంపల్లి టింబర్ డిపోలో కలప అమ్మకం నిర్వహణ



**అక్షర విజేత ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో చీఫ్:** కొంరంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ మండలం, కాగజ్నగర్ విలేజ్ పరిధిలోని వేంపల్లి టింబర్ డిపోలో 23.12.2025 (మంగళవారం) న ఉదయం 11.00 గంటలకు కలప అమ్మక కార్యక్రమం నిర్వహించబడనున్నట్లు అటవీ శాఖ తెలిపింది ఈ కలప అమ్మకాన్ని జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్ తిబ్రేవాల్ %×ఖీు% నిర్వహించనున్నారు. అటవీ శాఖ నిబంధనల ప్రకారం ఈ అమ్మకం పూర్తిగా పారదర్శకంగా నిర్వహించబడుతుందని తెలిపారు. అర్హత కలిగిన కలప వ్యాపారులు, వినియోగదారులు ఈ అమ్మకంలో పాల్గొనవచ్చని, పాల్గొనే వారు ముందుగా నిర?యించిన షరతులు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అటవీ శాఖ సూచించింది. కలప రకాలు, పరిమాణం, వేలం విధానం, రిజిస్ట్రేషన్ వివరాల కోసం ఆసక్తి గల వారు వేంపల్లి టింబర్ డిపో కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు. అటవీ సంపదను సుస్థిరంగా వినియోగించడమే లక్ష్యంగా ఈ కలప అమ్మకాన్ని నిర్వహిస్తున్నామని, అందరూ సహకరించాలని జిల్లా అటవీ అధికారి కోరారు.

# జూబ్లిహిల్స్ నుండి తెలంగాణ పల్లెల వరకు సీఎం రేవంత్ రెడ్డి సూపర్ హిట్ గా తెలంగాణ ప్రజల రెఫరండం



**అక్షర విజేత దేవరకద్ర : –** జూబ్లీహిల్స్ నుండి తెలంగాణ పల్లెల వరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూపర్ హిట్ గా తెలంగాణ ప్రజలు ఇచ్చారని దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ఇటు జూబ్లిహిల్స్ ఉపఎన్నిక నుండి అటు గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో గ్రామాల వరకు సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగిందని ప్రజలు జై కొట్టారని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు.

# పరకాల పట్టణంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**అక్షర విజేత: హన్మకొండ/ పరకాల :** పరకాల పట్టణంలోని రెండవ వార్డులో మండుచున్న అగ్ని కృపావరం చర్చిలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించినారు. ఒకటో వార్డు మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ నాయకులు మడికొండ. సంపత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి క్రీస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, స్వీట్స్ పంచినారు. మాజీ కౌన్సిలర్ మాట్లాడుతూ క్రీస్తు జన్మదినం ప్రపంచమంతా జరుపుకునే గొప్ప వేడుకని, లోక రక్షకుని జన్మదినం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని, ప్రతి ఒక్కరూ క్రీస్తును పోలి జీవించాలని, ప్రేమ, కరుణ, దయ, నీతి, న్యాయం, పవిత్రత క్రీస్తు ప్రతీక అని క్రీస్తును కొనియాడినారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంఘ కాపరులు మంద. లూథర్ ఏలియా , ముఖ్య ప్రసంగీకులు పాస్టర్ ఐజాక్ , స్త్రీల మైత్రి వారు, సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మైసమ్మ దేవాలయంలో అన్నదాన కార్యక్రమం









**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని న్యూ బోయినపల్లి చిన్న తోకట్ట వద్ద కొలువైన శ్రీ కట్ట మైసమ్మ దేవాలయంలో అమావాస్య సందర్భంగా శుక్రవారం అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ నిర్వాహకుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సంస్కృతిక శాఖ చైర్మెన్ వెన్నెల గద్దర్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన వితరణ చేశారు. ఈ సందర్భంగా భక్తుల సందడి, భక్తిశ్రద్ధలతో ఆలయ పరిసరాలు పులకించాయి. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, టీఎన్ శ్రీనివాస్, తీగుళ్ల రామేశ్వర్ గౌడ్, జాజుల విట్టల్ రావు, విజయలక్ష్మి, జాజుల క్రాంతి, జాజుల సాయి, కల్యాణం నిధి, అరుణ్ యాదవ్, రామారావు, మహేష్, రోహిత్, జాను తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికల ఫలితాలను ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ కు అందజేస్తున్న దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్



**అక్షర విజేత దేవరకద్ర : –** స్థానిక సంస్థల సర్పంచుల ఎన్నికల్లో ఫలితాలను ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్ నీ కలిసి అందిస్తున్న దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ శుక్రవారం గాంధీభవన్ లో గ్రామపంచాయతీ ఎన్నికల ఫలితాలకు సంబంధించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ని కలిసి, గెలిచిన సర్పంచుల వివరాలను, మండలాల వారీగా ఫలితాలకు సంబంధించిన నివేదికను దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ అందజేశారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున సర్పంచులను గెలిపించినందుకు ఎమ్మెల్యే జియంఆర్ కి మీనాక్షి నటరాజన్ శుభాకాంక్షలు తెలియజేశారు. త్వరలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు పార్టీ పరంగా శిక్షణ కార్యక్రమం చేపట్టాలని ఎమ్మెల్యే జిఎంఆర్ కోరారు. ఈ సందర్భంగా ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సెక్రెటరీలు విశ్వనాథన్, సచిన్ రావత్, తదితరులు పాల్గొన్నారు.

# ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ దంపతులను శృతి అరవింద్ రెడ్డిలను సత్కరించిన

దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్



**అక్షర విజేత దేవరకద్ర : –** దేవరకద్ర నియోజకవర్గంలోని కౌకుంట్ల మండల పరిధిలోని పేరూరు గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన శృతి అరవింద్ రెడ్డి దంపతులు శుక్రవారం ఎమ్మెల్యే జిఎంఆర్ నీ తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన శృతి అరవింద్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా సర్పంచ్ దంపతులను ఎమ్మెల్యే జిఎంఆర్ దంపతులు శాలువా అప్పి సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

# అద్భుతమైనఆరోగ్యాన్నిఆనందాన్ని ఇచ్చేది యోగ

## డిసెంబర్ 21 ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని విజయవంతం చేయండి

## డిసెంబర్ 21న జిల్లా పరిషత్ లో ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు

## ఖమ్మం యోగ ధ్యాన సమాఖ్య కన్వీనర్ వంజాకు లక్ష్మీనారాయణ

**అక్షర విజేత ఖమ్మం టౌన్:** ఉచితమైన ధ్యానం, యోగా ద్వారా అదుతేమైన ఆరోగ్యాన్ని, ఆనందాన్ని పొందవచ్చని ఖమ్మం యోగ ధ్యాన సమాఖ్య కన్వీనర్ వంజాకు లక్ష్మీనారాయణ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం డిసెంబర్ 21న ధ్యాన దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటామన్నారు. అందులో భాగంగానే ఖమ్మం నగరంలోని జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు ధ్యానం, యోగ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ లను ఆహ్వానించినట్లు తెలిపారు. డిసెంబర్ 21 సంవత్సరంలో అతి చిన్న పగలు, అతి పెద్ద రాత్రి కలిగిన రోజు అన్నారు. ఈ ప్రకృతి మార్పు మనకు అంతర్ముఖత, ఆత్మపరిశీలన, సమతుల్యత అనే విలువలను గుర్తు చేస్తుందన్నారు. ధ్యానం అనేది వేల సంవత్సరాల నాటి ప్రాచీన సాధన అని, ఇది మన మనస్సును ప్రశాంతంగా ఉంచి, ఆలోచనలకు స్పష్టతనిస్తూ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందన్నారు. నేటి పోటీ ప్రపంచంలో మనుషులు ఒత్తిడి, ఆందోళన, మానసిక అలసటతో బాధపడుతున్నారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ధ్యానం మనకు మనస్సు ప్రశాంతత, భావోద్వేగ నియంత్రణ, ఆరోగ్యకరమైన జీవనశైలిని అందిస్తుందన్నారు. ప్రపంచ ధ్యాన దినోత్సవంను పురస్కరించుకుని ప్రజల్లో మానసిక ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడం, ధ్యాన ప్రాముఖ్యతను విస్త ృతంగా చాటి చెప్పడ మన్నారు. ధ్యానం ఏ మతానికి, కులానికి, దేశానికి పరిమితం కాదని, ఇది సర్వమానవీయ సాధన అన్నారు. ప్రతిరోజూ కొద్ది నిమిషాలు ధ్యానం చేయడం ద్వారా మన ఆలోచనలు శు ద్ధమవుతాయి, జీవితం పట్ల ద ృష్టికోణం మారుతుందన్నారు. డిసెంబర్ 21న అనేక సంస్థలు, ఆశ్రమాలు, విద్యాసంస్థలు ధ్యాన శిబిరాలు, అవగాహన కార్యక్రమాలు, ఉపన్యాసాలు నిర్వహిస్తాయన్నారు. వ్యక్తిగత శాంతి ద్వారా కుటుంబ శాంతి, సమాజ శాంతి, చివరకు ప్రపంచ శాంతి సాధ్యమవుతుందనే




సందేశాన్ని ఈ రోజు మనకు గుర్తు చేస్తుందన్నారు. నిజమైన శాంతి బయట కాదు %--% మన అంతరంగంలోనే ఉందన్నారు. ధ్యానం మనకు ఆ అంతరంగ శాంతిని చేరువ చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ధ్యానాన్ని జీవన భాగంగా మార్చుకుంటే ఆరోగ్యవంతమైన, శాంతి యుతమైన సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఆయుష్ డిపార్ట్మెంట్ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ బాబు నాయక్, కో-కన్వీనర్, పిరమిడ్ స్పిర్చువల్ సొసైటీ డైరెక్టర్ కాశిన ఆనంద్ ప్రసాద్, గురుదక్షిణ ఫౌండేషన్ సీతారాములు, రామచంద్ర మిషన్ వరలక్ష్మి, బ్రహ్మకుమారి రమాదేవి, గోదాదేవి పిరమిడ్ నిర్వాహకులు జంజీరాల వెంకట రాములు, పతాంజలి యోగ సెంటర్ కొదుమూరు సురేష్, సర్దార్ పటేల్ స్టేడియం మెడిటేషన్ సెంటర్ నిర్వాహకులు చావ ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అమావాస్య సందరరేగాశ్రీ బ గలాముఖి శక్తిపీఠం దేవాలయంలో ప్రత్యేక పూజలు.!









## వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించిన పబ్బా సరూప రాణి రమేష్ గుప్తా కుటుంబ సభ్యులు!!

**అక్షర విజేత, శివంపేట :** శివంపేట మండల కేంద్రంలో నిర్మితమైన శ్రీ భగలాముఖి శక్తిపీఠం భారతదేశ నలుమూలల ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుండి శ్రీ భగలాముఖి శక్తి పీఠం అమ్మవారి యొక్కవిశిష్టలు తెలుసుకొని అనేకమంది భక్తులు ప్రతినిత్యం ప్రజలు భారీ సంఖ్యలో ప్రతినిత్యం అమ్మవారిని దర్శించుకోవడం కోసం రావడం జరుగుతుంది అమ్మవారి ప్రీతి పాత్రమైన రోజుఅమావాస్య కావడం సందరరేగా శ్రీ భగలాముఖి అమ్మవారి వివిధ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు అమ్మవారి సన్నిధిలో వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారి ప్రాంగణంలోని యాగశాలలో వేద పండితుల ఆధ్వర్యంలో యజ్ఞం నిర్వహించగా ఆలయ భూదాత పబ్బస్వరూప రమేష్ గుప్తా పలువురు భక్తులు పెద్ద ఎత్తున యజ్ఞం పాల్గొనగా ఆలయ ట్రస్టు చైర్మన్ ఉపాసకులు బ్రహ్మశ్రీ శాస్త్రుల లక్ష్మి వెంకటేశ్వరశర్మ పండితులు భగలాముఖి అమ్మవారికి మహా మంత్రహవనం మహాపూజ అర్చన పంచామ ృతలతో అభిషేకం హరిదార్చన హవనం పూరా?హుతితో విశేష పూజలతో ముగించారు.వచ్చిన భక్తులకు పూజలు నిర్వహించిన అనంతరం అమ్మవారి యొక్క విశేషాలు తెలియజేసి తీర్థప్రసాదాలు అందజేశారు.అమావాస్య సందరరేగా ఆలయ ప్రాంగణంలో కీర్తిశేషులు పబ్బ రామమ్మ అంజయ్య గుప్త వారి స్మారకార్థం కుటుంబ సభ్యులు పబ్బ స్వరూప రమేష్ గుప్త పబ్బ స్వాతి మహేష్ గుప్తా రమాదేవి తిరుపతిరెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని వచ్చిన భక్తులకు వివిధ రకాల తో తయారు చేసిన అన్నదానం వితరణ చేశారు వివిధ ప్రాంతాల నుండి వేలాదిగా తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని అన్న ప్రసాదాన్ని మహా ప్రసాదంగా స్వీకరించారు భక్తులకు షామియానాలు ఏర్పాటు చేసి శుద్ధమైన త్రాగునీరు ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమంలో శివంపేట గ్రామ సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్ ముదిరాజ్,బాసంపల్లి పోచగౌడ్ కొండల్ బి.రామాగౌడ్ త్రినేష్ గౌడ్ యం. రాజు అశోక్ నవీన్ రమేష్ రాజీపేట రాములు, కిషన్ పీఎంజి యువసేన సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరంను ప్రారంభించిన ఉప సర్పంచ్ చిలివేరు మహేందర్







**అక్షరవిజేత,తరిగొప్పుల :** దామేర దేవదానం కమలమ్మ జ్ఞాపకార్థంగా 11 వార్సికోత్సవ సందరరేగా తరిగొప్పుల మండల కేంద్రంలోని సెంటినరీ తెలుగు బాప్టిస్ట్ చర్చిలో సికింద్రాబాద్ వారి గ్రేస్ కమ్యూనిటీ తెలుగు బాప్టిస్ట్ చర్చి ఆధ్వర్యంలో డాక్టర్ దామెర సమాధానం, విక్టర్ జేమ్స్, డేవిడ్ సమక్షంలో ఉచిత కంటి వైద్య శిబిరంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తరిగొప్పుల గ్రామ ఉప సర్పంచ్ చిలివేరు మహేందర్ హాజరై రిబ్బన్ కట్ చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందరరేగా ఉప సర్పంచ్ చిలివేరు మహేందర్ మాట్లాడుతూ శరీరంలో అన్ని అవయవాలలో కను చూపు ప్రధానమైనది, ఉచిత కంటి చూపు వైద్య పరీక్షలు నిర్వహించడం చాలా గొప్ప కార్యక్రమం అని గ్రామ ప్రజలు అందరూ ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం పరీక్షలు నిర్వహించుకున్న వారికి కంటి అద్దాలు పంపిణీ చేశారు. అనంతరం గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గం ఉప సర్పంచ్ చిలివేరు మహేందర్,వార్డు సభ్యులు రాజేష్ , ప్రేమ్ కుమార్, టోనీ (విజయ్)లకు సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో సంఘ కాపరి ప్రభాకర్, లుక, ప్రవీణ్, దేవదానం, మాజీ సర్పంచ్ ప్రభుదాస్, పౌలు, లుక , ఉదయ్ కుమార్, కరుణాకర్, విజయ్, దాసు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పండుగ కనుకయ్య, సిద్ది రాములు, కిరణ్, పోషయ్య, నేతుల సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కార్యకర్తలకు 5జీ చరవాణి (సెల్ ఫోన్లు) లను అందజేసిన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు



**అక్షరవిజేత, గంపలగూడెం :** 272 మంది అంగన్వాడి కార్యకర్తలకు కొత్త టెక్నాలజీ తో కూడిన 5జీ చరవాణి (సెల్ ఫోన్లు) లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు.గత వైసీపీప్రభుత్వంలోఇచ్చినచరవాణిలుసరిగ్గాపనిచేయకపోవడం వల్ల అనేక ఇబ్బందులు పడ్డామని ఈ సందరరేగా తెలియజేశారు.యాప్ లో పనిచేయడానికి ఎంతో ఇబ్బంది పడ్డామని చాలా సమయం కూడా వ ృధా అయిందని తెలిపారు.కూటమి ప్రభుత్వం కొత్త టెక్నాలజీతో కూడిన 5జీ సామ్ సంగ్ చరవాణిలు అందజేయటం చాలా శుభ పరిణామం తెలిపారు.ఈ సందరరేగా సీఎం డిప్యూటీ సీఎం శిశు సంక్షేమ శాఖ మంత్రి నారా చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ గుమ్మడి సంధ్యారాణి లకు ధన్యవాదాలు తెలియజేసిన అంగన్వాడీ కార్యకర్తలు.ఈ కార్యక్రమంలో సీడీపీవో పి కృష? కుమారి ఎంపీడీవో టి సరస్వతి తహసిల్దార్ బి రాజకుమారి సూపర్ వైజర్లు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు..


# మద్య మానేరు కుడి కాలువ ద్వారా పంట పొలాలకు సాగునీటిని విడుదల చేయాలి

## బిజెపి నాయకులు పినికాసి అనిల్



**అక్షర విజేత ఇల్లంతకుంట:** మండలంలోని వంతడుపుల, రంగంపేట గ్రామ రైతులు బీజేపీ నాయకులు కుడికాలువ ద్వారా సాగునీటిని వెంటనే విడుదల చేయాలని శుక్రవారం డిమాండ్ చేశారు. వంతడుపుల గ్రామం నుండి వెళ్తున్న మద్య మానేరు కుడి కాలువ రైతులకు నీటిని అందించే స్థితిలో లేదని బిజెపి నాయకులు పినికాశి అనిల్ అన్నారు. ప్రస్తుతం పొలాలు సాగుబడి జరుగుతుందని, రైతుల పొలాలు నాట్లు వేసే సమయం దగ్గర పడుతున్న కుడికాలువ ద్వారా నీటిని విడుదల చేయలేదని అన్నారు. కాలువ నీటిపై ఆధారపడ్డ రైతులకు దీని ప్రభావం ఉంటుందని అన్నారు. అధికారులు వెంటనే విషయాన్ని గమనించి కుడికాలువ ద్వారా నీటిని విడుదల చేసి రైతులకు మేలు కలిగేలా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూత్ అధ్యక్షులు పిల్లి గోపాల్ , వంతడుపుల 5వ వార్డు సభ్యులు నాయిని శ్రీనివాస్, నాయకులు బోయిని నాగరాజు గ్రామస్తులు పండుగ స్వామి, పినికాశి చంద్రయ్య, గ్రామస్తులు , బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధి నిధుల కోసం వినతి



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** రామ్‌గోపాల్‌పేట్ డివిజన్ లో అభివ ృద్ధి పనుల కోసం ?1 కోటి మంజూరు చేయాలని కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్ సంబంధిత అధికారులను కలిసి వినతిపత్రం సమర్పించారు. రెండో విడతగా మరో ?1 కోటి మంజూరుకు హైదరాబాద్ ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అటెస్టేషన్ తప్పనిసరిగా అవసరమని ఆమె తెలిపారు. ఇప్పటికే మొదటి విడతగా మంజూరైన ?1 కోటి నిధులను సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవికిరణ్ కి వారం రోజుల క్రితమే నేరుగా అందజేసినట్లు కార్పొరేటర్ వెల్లడించారు. డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న మరియు ప్రతిపాదిత అభివ ృద్ధి పనులు వేగవంతంగా పూర్తి కావాలంటే రెండో విడత నిధుల మంజూరు అత్యవసరమని ఆమె అధికారులకు విజ్ఞప్తి చేశారు. రామ్‌గోపాల్‌పేట్ డివిజన్ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, పౌర సదుపాయాలు కల్పించడమే తన ప్రధాన లక్ష్యమని చీర సుచిత్ర శ్రీకాంత్ స్పష్టం చేశారు.

# షెడ్యూల్ ప్రకారం అభివృద్ధి పనులు నాణ్యతతో చేపట్టాలి










## రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు.

## రోప్ వే నిర్మాణ పనులు నాణ్యతతో డిసెంబర్ 2026 నాటికి పూర్తి.

## నిరి?త షెడ్యూల్ ప్రకారం యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు పూర్తి.

## మంచుకొండ క్రింద 29 చెరువులు నింపే పనులను మార్చి 2026 నాటికి పూర్తి.

## సీతారామ ఎత్తిపోతల పథకం డిస్ట్రిబ్యూటరీ కెనాల్ పనులపై ప్రత్యేక దృష్టి.

## ఖమ్మం జిల్లాలో పలు అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించిన మంత్రి తుమ్మల.

**అక్షర విజేత ఖమ్మం:** నగరంలో చేపట్టిన అభివ ృద్ధి పనులు షెడ్యూల్ ప్రకారం నాణ్యతతో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు శుక్రవారం కలెక్టరేట్ లో ఖమ్మం జిల్లాలో చేపట్టిన పలు అభివ ృద్ధి పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి సమీక్షించారు. ఖిల్లా రోప్ వే, సింథటిక్ ట్రాక్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, శిల్పారామం, క్రికెట్ స్టేడియం, యంగ్ ఇండియా సమీక ృత గురుకుల నిర్మాణం, వైద్య కళాశాల, కేబుల్ బ్రిడ్జి, మున్నేరు రిటైనింగ్ వాల్, సమీక ృత మార్కెట్, మంచుకొండ ఎత్తిపోతల పథకం, హరిత హొటల్, టిటిడి స్కూల్, స్వామి నారాయణ గురుకుల స్కూల్, సీతారామ ఎత్తిపోతల పథకం, వెలుగు మట్ల అర్బన్ పార్క్ పనులపై మంత్రి సమీక్షించి పలు సూచనలు చేశారు.

**ఈ సందరరేగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ**

గత అనుభవాలకు భిన్నంగా ప్రశాంత వాతావరణంలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించిన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. గ్రామీణప్రాంతాల్లో మ్యానువల్ గా చేసే అభివ ృద్ధి పనులను నరేగా క్రింద బుక్ చేయాలని అన్నారు. పచ్చదనం పెంచేందుకు గ్రామాలలో ప్రణాళికా బద్ధంగా మొక్కలు నాటాలని, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ప్రతి శాఖ నుంచి నరేగా ద్వారా చేపట్టాల్సిన అభివ ృద్ధి పనులకు సంబంధించి ప్రతిపాదనలు కలెక్టర్ కు పంపాలని అన్నారు. అభివ ృద్ధి పనులను సకాలంలో పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. నది జలాలను సంపూర?ంగా వినియోగించుకునేందుకు వీలుగా చేపట్టిన నీటిపారుదల ప్రాజెక్టు పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని అన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసుకుంటే ట్రిబ్యూనల్ ద్వారా నీటి కేటాయింపులు అధికంగా జరిగే అవకాశం ఉంటుందని అన్నారు. భవిష్యత్తులో నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు నీటి ఇబ్బందులు వస్తే సీతారామఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి నీటి సరఫరా చేయగలమని, దానికి సంబంధించిన అనుమతులు సాధించేలా ఫాలో అప్ చేయాలని అన్నారు. సత్తుపల్లి ట్రంకు, 4వ పంప్ హౌస్, పాలేరు టన్నెల్ పెండింగ్ పనులు పూర్తి చేయాలని అన్నారు. ఖిల్లా రోప్ వే పనులు ప్రస్తుతానికి 20 శాతం పని జరిగిందని, రోప్ వే లో వాడే మేటిరియల్ తయారీ దశలో ప్రతి అంశాన్ని అధికారులు నిశితంగా పరిశీలించాలని మంత్రి తెలిపారు. సెప్టెంబర్ 2025 లో భూమి అప్పగించినందున 15 నెలలో అగ్రిమెంట్ ప్రకారం డిసెంబర్ 2026 వరకు పనులు పూర్తి కావాలని అన్నారు. శిల్పారామం నిర్మాణానికి 5 ఎకరాల 2 గుంటల భూమి కేటాయించామని అన్నారు. పార్క్ స్థలంలో 22 గుంటల భూమి గేట్ ఏర్పాటు అవసరం ఉందని, దీనికి ప్రత్యామ్నాయ భూ కేటాయింపు అవకాశాలు పరిశీలించాలని అన్నారు. రోడ్డు విస్తరణ పనులు, డివైడర్ లో ఆకర్షణీయమైన మొక్కలు నాటాలని, సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి చేయాలని అన్నారు. క్రికెట్ స్టేడియం డిపిఆర్ తయారు చేసేలా చర్యలు చేపట్టాలని, 2 తెలుగు రాష్ట్రాల్లో అత్యున్నత స్టేడియం మన దగ్గర నిర్మించాలని అన్నారు. 15 స్లాబ్ లతో నిర్మిస్తున్న కేబుల్ బ్రిడ్జి పనులలో 10 స్లాబ్ లు పూర్తి చేశామని, పెండింగ్ 5 స్లాబ్ లు, 4 లైన్ల రోడ్డు పనులు సమాంతరంగా జరగాలని, జూన్ 2026 నాటికి కేబుల్ బ్రిడ్జి ను ప్రజల వినియోగంలోకి తీసుకొని రావాలని మంత్రి ఆదేశించారు. ఖమ్మం జిల్లాలో చేపట్టిన యంగ్ ఇండియా సమీక ృత గురుకులాల నిర్మాణ పనులు నిరి?త షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని, పనుల పురోగతి వివరాలను ఎప్పటి కప్పుడు జిల్లా కలెక్టర్ కు అప్ డేట్ చేయాలని మంత్రి సూచించారు. వైద్య కళాశాల నిర్మాణ పనులు 3 బ్లాక్ లలో, గర్ల్స్ హాస్టల్, ప్రిన్సిపాల్ భవనం, స్టాఫ్ క్వార్టర్స్ నిర్మాణ పనులు సమాంతరంగా చేపట్టాలని, వీటిని జూన్ 2026 నాటికి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. 49 శాతం మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తయిందని, నాగార్జున సాగర్ కాల్వ నుంచి ప్రకాష్ నగర్ బ్రిడ్జి వరకు ప్రాధాన్యత ప్రకారం మున్నేరు నదికి రెండు వైపులా రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు చేపట్టాలని అన్నారు. మంచుకొండ ఎత్తిపోతల పథకం క్రింద 66 కోట్లతో మంజూరు చేసిన పనులు ఎటువంటి గ్యాప్స్ లేకుండా మార్చి 2026 నాటికి 29 చెరువులు నింపే పనులు పూర్తి కావాలని అన్నారు. మంచుకొండ రెండవ విడత క్రింద మరో 17 చెరువులు నింపే ప్రతిపాదనలు, మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణంలో ఎన్.ఎస్.పి. భూముల బదలాయింపు, డ్రైయిన్ నిర్మాణ డిజైన్ ఆమోదం పనులు రాబోయే కేబినెట్ సమావేశంలో ఆమోదం లభించేలా చూడాలని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డిని, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చరవాణిలో విజ్ఞప్తి చేశారు. పాలేరు లింకు కెనాల్ కు నీరు వచ్చే విధంగా సీతారామ ఎత్తిపోతల పథకం ప్యాకేజీ 13,14, 15,16 పనులు జరగాలని అన్నారు. జూలూరుపాడు టన్నెల్ టెండర్ పూర్తి చేసి పనులు ప్రారంభించి 9 నెలలో పూర్తి చేయాలని, అదే సమయంలో ప్యాకేజీ 16 పాలేరు లింక్ కెనాల్ పెండింగ్ 4 కిమి పనులు, ప్యాకేజీ 13, 14 అటవీ క్లియరెన్స్ సాధించి ఆ పనులు సైతం సమాంతరంగా పూర్తి చేయాలని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం 101 కిలో మీటర్ల వరకు డిస్ట్రిబ్యూటరీ కెనాల్ నిర్మాణ పనులు సైతం ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. కోట్ల రూపాయలు సీతారాం ఎత్తిపోతల పథకం క్రింద ఖర్చు చేశామని, డబ్బులు వ ృధా కాకుండా పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని మంత్రి స్పష్టం చేశారు. నగరంలో మార్కెట్ చుట్టూ 4 లైన్ రోడ్డు ఉండాలని, మార్కెట్ యార్డులో విస్తరణ పనులు ప్రణాళిక ప్రకారం చేపట్టాలని, షెడ్డుల నిర్మాణం ఒకటి తర్వాత ఒకటి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. మార్కెట్ చుట్టు ఆక్రమణలను తొలగించి ప్రజలకు పరిహారం అందేలా చూడాలని అన్నారు. అకాల వర్షం కురిసిన మిర్చి బస్తాలు తడవకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. రఘునాథపాలెంలో చేపట్టిన స్వామి నారాయణ విద్యాసంస్థలు షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని మంత్రి కోరారు. వెలుగు మట్ల అర్బన్ పార్క్ అభివ ృద్ధి చర్యలు తీసుకోవాలని అన్నారు. పార్క్ భూమి అన్యాక్రాంతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, భూములకు ఫెన్సింగ్ త్వరగా పూర్తి చేయాలని అన్నారు.

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ**

జిల్లాలో చేపట్టిన అభివ ృద్ధి పనులను సకాలంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఖిల్లా రోప్ వే నిర్మాణం పనులను నాణ్యత తో పూర్తి చేయాలని, పర్యాటక ప్రాంతంగా రోజుకు కొన్ని వేల మంది ఖిల్లాను సందర్శిస్తారని, కేబుల్ స్ట్రెంత్, బేస్మెంట్ ద ృఢంగా ఉండాలని, పనులను థర్డ్ పార్టీతో ఆడిట్ చేసేలా వ్యవస్థ ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ సంబంధించి బిల్లులు సమర్పించిన 24 గంటల వ్యవధిలో క్లియర్ చేస్తున్నామని, నిధుల కొరత లేనందున ఏజెన్సీలో నిర్మాణ పనులను నాణ్యతతో షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. వైద్య కళాశాల నిర్మాణంలో బాయ్స్ హాస్టల్ కోసం 30 కోట్లు, కాంపౌండ్ వాల్ నిర్మాణానికి 3 కోట్లు, ఇతర నిర్మాణాలలో ఉన్న కొన్ని మార్పుల కోసం మంజూరు ప్రతిపాదనలు పంపామని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఎఫ్ఓ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జిల్లా అధికారులు, సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆకుల రాణి రామకృష్ణ? పెళ్లి రోజు సందరరేగా వివిధ దేవాలయాలలో ప్రత్యేక పూజలు!!




**అక్షర విజేత, శివంపేట :** శివంపేట మండల కేంద్రంలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రంలైన శ్రీ భగలాముఖి శక్తిపీఠం దేవాలయంలో మరియు గూడూరు గ్రామములో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ సాయిబాబా దేవాలయం మరియు దత్తాత్రేయ దేవాలయంలో మాసాయిపేట లోని సఫ్రాన్ వాల్యూ వెంచర్ డైరెక్టర్ ఉత్తమ ద ట్రైప్స్ ఆఫ్ ఇండియా టైమ్స్ బిజినెస్ అవార్డు గ్రహీత ఆకుల రాణి రామకృష? పుణ్య దంపతుల పెళ్లిరోజు సందరరేగా శ్రీ భగలాముఖి శక్తిపీఠం దేవాలయంలో ఎస్ ఎల్ ఎన్ మ్యాంగో వెంచర్ సూపర్వైజర్ నాగేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ సందరరేగా నాగేష్ మాట్లాడుతూ బగలాముఖి అమ్మవారి దయవల్ల ఆకుల రాణి రామకృష? పుణ్య దంపతులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనసూర్తీగా అమ్మవారిని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో భగలాముఖి శక్తిపీఠం దేవాలయానికి వచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ తో పవర్ బోర్ వెల్



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక నిధులతో ప్రజా సమస్యల పరిష్కారం చేస్తున్నట్లు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు. స్థానిక మూడో వార్డు మడ్ ఫోర్డ్ లోని తిరు తుల్కంతమ్మన్ దేవాలయం, స్థానిక బస్తీ వాసులు ఎదురుకుంటున్న మంచినీటి సమస్యను తీర్చేలా పవర్ బోర్ వెల్ వేసినట్లు వివరించారు. కొద్ది రోజుల క్రితం బస్తీ బాట కార్యక్రమంలో స్థానికుల సమస్య తన దృష్టికి వచ్చినట్లు స్పష్టం చేశారు. తమ దాహం తీర్చేలా పవర్ బోర్ వెల్ వేయడంతో బస్తీ వాసులు సంతోషం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్ల సమస్య తీర్చిన ఎమ్మెల్యేకు బస్తీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే నా ధ్యేయమని, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తీర్చడమే తన బాధ్యతన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేష్, ఉత్తరయ్య, జమీల్,వినోద్ , శ్రీనివాస్ గౌడ్, మురళీ,ఈపూరి వినోద్, షణ్ముఖం,మధు,నాగరాజు , రవి ,పరమేష్, లయన్ వెంకట్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కాప్రా సర్కిల్ లో ఘనంగా స్వచ్ఛసర్వేక్షన్ కార్యక్రమం





**అక్షర విజేత,కాప్రా :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాప్రా మండలం కాప్రా సర్కిల్ స్వఛ్ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా కాప్రా సర్కిల్ కాప్రా డివిజన్ నోబుల్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి చెత్త ఎక్కువగా పడే మసీద్ ఎదురుగా గల జీవిపి పాయింట్ వద్ద కూచిపూడి సాంస్కృతిక కార్యక్రమము మరియు పాటల పాడే కార్యక్రమం నిర్వహించి విద్యార్థులచే ప్రతిజ్ఞ నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో 200 మంది విద్యార్థిని విద్యార్థులు మరియు పాఠశాల అధ్యాపకులు మరియు కుషాయిగూడ పోలీస్ ఇన్స్పెక్టర్ ఎల్ భాస్కర్ రెడ్డి, మరియు ఇన్స్పెక్టర్ బి. శ్రీనివాస్ పోలీస శాఖ వారు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో అడిషనల్ నిత్య ప్రదర్శన ఇచ్చిన జేబీ ప్రవళిని సానిటరీ సూపర్వైజర్ సుదర్శన్ శాలువాతో మరియు పారితోషికంతో ఘనంగా సత్కరించారు విద్యార్థిని విద్యార్థులు చెత్తను ఆరు బయటపడవేయకుండా మున్సిపల్టక్ ఆటో వారికి ఇవ్వాలని ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని మరియు సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిస్తామని తద్వారా పర్యావరణాన్ని రక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో జవాన్ రామకృష్ణ, ఎస్ ఎఫ్ ఏ కుమార్ వసంత అంజలి పాల్గొన్నారు.

## నూతనంగా ఎంపికైన స్వర?కార ప్రజాప్రతినిధులకు సన్మానం




**అక్షరవిజేత,రాయికల్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన స్వర?కార ప్రజాప్రతినిధులను రాయికల్ మండల స్వర?కార సంఘం ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించారు. ఈ సందరరేగా భూపతిపూర్ గ్రామ ఉపసర్పంచ్‌గా గెలుపొందిన మూగల సంజీవ చారి, మైతాపూర్ వార్డ్ మెంబర్‌గా ఎన్నికైన తోగిటి నవీన్‌లను ఘనంగా సన్మానించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో స్వర?కార సంఘానికి చెందిన సభ్యులు విజయం సాధించడం గర్వకారణమని నాయకులు పేర్కొన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్వర?కార సంఘం అధ్యక్షులు మూగల మారుతి, మండల స్వర?కార సంఘం ప్రధాన కార్యదర్శి తోగిటి గోపి, కోశాధికారి పొలాస చారి, మండల స్వర?కార సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరంతరాయ విద్యుత్ సరఫరాకు పటిష్ట చర్యలు





### రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు. పాకబండ యందు 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల.

**అక్షర విజేత ఖమ్మం:** ప్రజలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టిందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు శుక్రవారం ఖమ్మం పట్టణం పాకబండ దగ్గర నూతనంగా నిర్మించనున్న 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు.

**ఈ సందరరేగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ**

అంతరాయం లేని విద్యుత్ సరఫరా లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం 2.5 కోట్ల నిధులతో ఖమ్మం పట్టణంలో పాకబండ వద్ద నూతనంగా 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణం చేపట్టిందని, దీని ద్వారా చెరువు బజార్, హౌసింగ్ బోర్డ్, అల్లిపురం క్రాస్ రోడ్ ఐటి హబ్ ఏరియా, రామచంద్రయ్య నగర్, అబ్దుల్ కలాం నగర్, పార్శి బంధం ప్రాంతాలకు విద్యుత్ సరఫరా మెరుగు అవుతుందని అన్నారు. నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేసుకోవాలని, ప్రజాప్రతినిధులు స్థానికంగా జరుగుతున్న అభివృద్ధి పనులను నిరంతరం పర్యవేక్షించాలని మంత్రి సూచించారు. మనం చేసే పనులు పది కాలాల పాటు ప్రజలకు ఉపయోగపడాలని, ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఖమ్మం అభివృద్ధికి ముఖ్యమంత్రి నిధులు మంజూరు చేస్తున్నారని, ప్రతి ఒక్క రూపాయి పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, విద్యుత్ శాఖ ఎస్.ఇ. శ్రీనివాస చారి, ఖమ్మం అర్బన్ మండల తహసిల్దార్ సైదులు, కార్పొరేటర్లు, ఇంకా పలు శాఖల అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో క్రీడలకు పెద్దపీట- ఎం పి ఆర్ ఒలింపిక్స్ పథకాలే లక్ష్యంగా సిఎం రేవంత్ రెడ్డి కృషి..






### ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి..

**అక్షర విజేత, ఉప్పల్ :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఉప్పల్ నాచారంలో పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో నడుస్తున్న ప్రజా పాలనలో క్రీడల అభివృద్ధితో పాటు క్రీడాకారులకు కావాల్సిన ప్రోత్సాహాన్ని కూడా అందిస్తుందన్నట్టుగా చెప్పారు.ఇండియన్ నేవీ డే సెలబ్రేషన్స్ లో భాగంగా ఎస్ ఎస్ ఎస్ యువసేన ఆధ్వర్యంలో నాచారం సీడీ ఎస్ బిల్డింగ్ లో 5వ కబడ్డీ పోటీలను పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు.రాష్ట్రంలోని యువ క్రీడాకారులకు సీఎం రేవంత్ రెడ్డి కావాల్సిన ప్రోత్సాహం అందిస్తూ కావాల్సిన విధంగా తీర్చి దిద్దుతున్నారన్నారు.కార్యక్రమంలో నాచారం డివిజన్ అధ్యక్షుడు బండారి శ్రీకాంత్ గౌడ్ ,కృషా?రెడ్డి , ప్రకాష్ రెడ్డి ,హెచ్ఆర్ మోహన్ ,రామ్ రెడ్డి, నందికొండ కొండ శ్రీనివాస్ రెడ్డి ,సెంట్ జాన్స్ స్కూల్ ప్రిన్సిపాల్ రామ్ రెడ్డి ,ఇందిర స్కూల్ ప్రిన్సిపాల్ అన్వర్ ,రమణ రెడ్డి ,నర్సింగ్ రావు,స్వామి,రమేష్ గౌడ్, వీ రాజు, రాజు రెడ్డి, నూతల కంటి రాజు, మహేష్ యాదవ్, కృష? యాదవ్, శ్రీనివాస్ రెడ్డి , నెమలి కొండ సునీల్ రెడ్డి, మహమ్మద్ అజీమ్, శ్రీమంత్ గౌడ్, గొల్లం నరేష్, జి రాకేష్, జి క్రాంతి కుమార్, సిహెచ్ నరేష్, రాజశేఖర్, సాహిద్, షరీఫుద్దిన్, ప్రవీణ్ గౌడ్, మధు గౌడ్, నర్సింగ్ రావు, టోనీ ఫ్రాన్సిస్, రేవంత్, ఉమా, చందు పాల్గొన్నారు

## విద్యార్థిని చెయ్యి విరిగేలా విచక్షరహితంగా కొట్టిన ఉపాధ్యాయురాలని వెంటనే సస్పెండ్ చేయాలి.. ఎస్ఎఫ్ఐ

### విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తున్న గురుకుల ఇంచార్జి ప్రిన్సిపాల్, పరకాల పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ గురుకులంలో విద్యార్థిని పరామర్శించిన ఎస్ఎఫ్ఐ బృందం




**అక్షర విజేత: హన్మకొండ/ పరకాల :** పరకాల పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ ఆత్మకూరు గురుకులంలో తొమ్మిదవ తరగతి చదువుతున్న నివేదిత అనే విద్యార్థిని విచక్ష రహితంగా చెయ్యి విరిగేలా కొట్టిన ఉపాధ్యాయురాలిని వెంటనే సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున ఎస్ఎఫ్ఐ బృందం గురుకులన్నీ సందర్శించి విద్యార్థిని పమర్శించారు. అనంతరం గురుకులం ముందు ఆందోళన చేపట్టారు. ఈ సందరరేగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ... నిన్నటి రోజున విద్యార్థిని కొడితే ఈరోజు విద్యార్థి తల్లిదండ్రులకు తెలియజేశారన్నారు. రోజురోజుకు పరకాల గురుకులంలో ఘటనలు పెరిగిపోతున్నాయి అన్నారు. విద్యార్థి గ్రౌండ్లో గేమ్స్ ఆడుకున్న సమయంలో ఉపాధ్యాయురాలు చెప్పిన మాట వినకపోవడంతో విద్యార్థి నివేదతను విచక్షణ రహితంగా చేయి విరిగేలా కొట్టడం సరికాదన్నారు. విద్యార్థులకు తల్లిదండ్రుల స్థానంలో ఉండి మంచి చెడు చెప్పవలసిన ఉపాధ్యాయులే ఇలా చేయడం సరికాదన్నారు. విద్యార్థుల తోటి గురుకులంలో వాష్రూమ్స్ , క్లాస్ రూమ్స్ కడిగిపిస్తున్నారు, ఉడిపిస్తున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం కూడా భోజనం పెట్టడం లేదన్నారు. ఈ విషయంపై ఇన్చార్జి ప్రిన్సిపాల్ తో మాట్లాడితే విద్యార్థుల తల్లిదండ్రులను బెదిరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. పరకాల పట్టణంలో ఉన్నటువంటి గురుకులంలో గత మూడు నాలుగు నెలల క్రితమే ఒక విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం జరిగిందన్నారు. పరకాల పట్టణంలో ఉన్నటువంటి గురుకులాలలో రోజురోజుకు వింత ఘటనలు ఎదురవుతున్నాయన్నారు . ఇంత జరుగుతున్న స్థానిక ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ ఆర్ సి ఓ డిసిఒ విద్యశాఖ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే స్థానిక ఎమ్మెల్యే అధికారులు గురుకులన్నీ సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకుని వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. అలాగే విద్యార్థిని చేయి విరిగేలా కొట్టిన ఉపాధ్యాయురాలిని వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. లేదంటే పెద్ద ఎత్తున ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురుకులం ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందరరేగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ జిల్లా సహాయ కార్యదర్శి బిరెడ్డి జస్వంత్ జిల్లా కమిటీ సభ్యులు పవన్ కుమార్ విద్యార్థి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## విపత్తు సమయంలో అవసరమైన సేవలు- మేడ్చల్ జిల్లా కలెక్టర్ మాను చౌదరి






**అక్షర విజేత, మేడ్చల్ మల్కాజ్గిరి కలెక్టరేట్ :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మాను చౌదరి మాట్లాడుతూ ఏదైనా విపత్తు సమయంలో ప్రజలను అవసరమైన సేవలందించేందుకు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో సంబంధిత అధికార యంత్రాంగం కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు.జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో వరదలు, పరిశ్రమల ప్రమాదాల నివారణపై ఈ నెల 22న నిర్వహించు మాక్ ఎక్సర్సైజ్ గురించి శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా?రావు, ఎన్ డిఎంఎ నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ డైరెక్టర్ సుధీర్ బాల్, తెలంగాణ ఫైర్ సర్వీస్ డైరెక్టర్ నారాయణరావు, సంబంధిత శాఖల అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందరరేగా రామకృష్ణా?రావు మాట్లాడుతూ వరదలు, పరిశ్రమలు, రహదారుల ప్రమాదాలే కాక వివిధ రకాలుగా జరిగే విపత్తుల సమయంలో తీసుకోవాల్సిన చర్యలు, ముందు జాగ్రత్తలపై సంబంధిత శాఖల యంత్రాంగానికి పూర్తి అవగాహన ఉండాలన్నారు. వరదల సమయంలో ప్రజలను అప్రమత్తం చేయడం, వరద నీటిలో చిక్కుకున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించి రిలీఫ్ క్యాంపులలో అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాల్సి ఉంటుందన్నారు. వివిధ ప్రమాదాల్లో గాయపడ్డ క్షతగాత్రులకు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు వైద్య బృందాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. విపత్తు సమయంలో నీటిపారుదల, విద్యుత్, రహదారుల, పోలీస్, వైద్య, పౌరసరఫరాల, తదితర శాఖల అధికారులు సమన్వయంతో పని చేసేందుకు ఏటా మాక్ ఎక్సర్సైజ్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా లోని ఐడీఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ రాధిక గుప్తా లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి రెవెన్యూ, డిఆర్ఓ హరిప్రియ, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో కలిసి వీసీలో పాల్గొన్న కలెక్టర్ మను చౌదరి. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ విపత్తు నిర్వహణ సమయంలో జిల్లాలోని ఎన్ డిఆర్ఎఫ్ తో పాటు పోలీస్ బృందాలు అప్రమత్తంగా ఉంటున్నాయన్నారు. మిగిలిన లైన్ డిపార్ట్మెంట్ అధికారులందరూ అవసరమైన సహాయక చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వెంకన్న ఎడిఎఫ్ఓ, పూల్ సింగ్ చౌహాన్ ఉప్పల్ ఎమ్మార్వో, డాక్టర్ సి ఉమా గౌరీ డిఎంహెచ్ఓ ,వి ఉమా ఆర్డిఓ ఉప్పల్, వినయ్ కుమార్ జి ఎం డి ఐ సి %డి% జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఎం. శ్రీనివాస్ రెడ్డి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.జారీ చేయువారు:- డిపిఆర్ఓ / మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా.

## నూతి సత్యనారాయణ కి చిరు సన్మానం:శెట్టి




**అక్షర విజేత ఖమ్మం:** జిల్లా కాంగ్రెస్ కమిటీ ఖమ్మం జిల్లా ప్రెసిడెంట్ గా నూతనంగా ఎన్నికైన వైరాకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు నూతి సత్యనారాయణకు చిరు సత్కారం చేసి అభినందనలు తెలియచేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు శెట్టి రంగారావు. ఈ సందరరేగా శెట్టి మాట్లాడుతూ అన్ని వర్గాలను కలుపుపోయి అందరితో కలిసి ముందే నాయకులు నూతి సత్యనారాయణకు అని సమర్ధవంతంగా తన పదవిని కొనసాగించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# 2 రోజుల పాటు చేనేత వస్త్రములు ఎగ్జిబిషన్ అండ్ సేల్స్



టెస్కో డివిజనల్ మార్కెటింగ్ అధికారి వెంకటేశ్వర్లు.

ఇక్కత్ సిల్క్స్ చీరలపై 40 శాతం,

ఇతర అన్ని రకాల వస్త్రాలపై 30 శాతం తగ్గింపు.

**అక్షర విజేత ఖమ్మం:** ఖమ్మం జిల్లాలో డిసెంబర్ 20, 21 తేదీలలో రెండు రోజులపాటు టిఎన్జిఓ యూనియన్ భవన్ నందు చేనేత వస్త్రముల ఎగ్జిబిషన్ సేల్స్ ఏర్పాటు చేశామని డివిజనల్ మార్కెటింగ్ అధికారి బొట్టు వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర చేనేత పారిశ్రామికుల సహకార సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో డిసెంబర్ 20, 21 తేదీలలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు టిఎన్జిఓ యూనియన్ భవన్ నందు చేనేత వస్త్రములు ఎగ్జిబిషన్ సేల్స్ ఏర్పాటు చేశామని అన్నారు. చేనేత వస్త్రములు ఎగ్జిబిషన్ వద్ద అన్ని రకాల వస్త్రాలపై 30 శాతం, ఇక్కత్ సిల్క్స్ చీరల పై 40 శాతం తగ్గింపు ఉంటుందని అన్నారు. ఎగ్జిబిషన్ వద్ద నారాయణపేట పీతాంబరి, గద్వాల, రామప్పా సిల్క్, పోచంపల్లి, గొల్లభామ, టస్కర్ పట్టు, ఆర్మూరు పట్టు, వెంకటగిరి, ధర్మవరం పట్టు, గుంటూరు జరీ చీరెలు, ఫ్యాన్సీ కాటన్ చీరలు, బెడ్ షీట్స్, కార్పెట్లు, లుంగీలు మొదలగు లభిస్తాయని, ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని డివిజనల్ మార్కెటింగ్ అధికారి వెంకటేశ్వర్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయం, ఖమ్మంచే జారీ చేయనైనది.





# ఉపాధి హామీ చట్టం రద్దు పేదలపై మోదీ ప్రభుత్వ దాడి

హక్కులు హరించే కుట్రను సీపీఎం తీవ్రంగా ఖండిస్తోంది

సీపీఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం.

**అక్షర విజేత వైరా:-** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఏ)ను రద్దు చేసి, దాని స్థానంలో కొత్త పథకాన్ని ప్రవేశపెట్టడం మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం గ్రామీణ పేదల జీవన హక్కులపై చేసిన దాడి అని సీపీఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం తీవ్రంగా విమర్శించారు. శుక్రవారం వైరా మండలం వివిధ గ్రామాల్లో మండల నాయకులతో కలిసి పర్యటించారు అనంతరం అష్టగుర్తి లో అయన మాట్లాడుతూమహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అనేది దయతో ఇచ్చిన పథకం కాదు. పోరాడి సాధించుకున్నదని అది గ్రామీణ పేదలకు రాజ్యాంగబద్ధంగా కల్పించిన ఉపాధి హక్కు. పని అడిగితే ఇవ్వాల్సిన చట్టబద్ధ బాధ్యత నుంచి తప్పించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని తొలగించి, ఉపాధిని ప్రభుత్వ ఇష్టానుసార పథకంగా మార్చడం ప్రజా వ్యతిరేక చర్య అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 125 రోజుల పని ఇస్తామని చెప్పడం ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నమే తప్ప, ఇది డిమాండ్ ఆధారిత హక్కు కాదని, ప్రభుత్వం నిర?యించిన పరిమితుల్లో మాత్రమే పని దొరికే పరిస్థితి ఏర్పడుతోందన్నారు. ఇది పేదల భద్రతను పెంచడం కాదు, వారి భరోసాను పూర్తిగా కూల్చే కుట్రగా సీపీఎం భావిస్తోందన్నారు. ఇక మరోవైపు కేంద్ర ప్రభుత్వం తన ఆర్థిక బాధ్యతను తగ్గించి, రాష్ట్ర ప్రభుత్వాలపై భారం మోపే ప్రయత్నం చేస్తోంది. ఇది ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రాష్ట్రాలకు తీవ్ర నష్టం కలిగించడంతో పాటు, గ్రామీణ ఉపాధి అమలును అడ్డుకునే ప్రమాదం ఉందన్నారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా గ్రామసభలు, పంచాయతీలకు ఉన్న అధికారాలను తొలగించి, కేంద్రీకరణ పెంచడం ద్వారా ప్రజల భాగస్వామ్యాన్ని దెబ్బతీయాలని మోదీ ప్రభుత్వం చూస్తోందన్నారు. ఇది గ్రామీణ ప్రజాస్వామ్యంపై మరో దాడిగా ఆయన పేర్కొన్నారు. గ్రామీణ పేదలకు ఉపాధి హామీ అంటే అభివృద్ధి నినాదం కాదు, ఆకలితో పోరాడే ఆయుధం అని భూక్యా వీరభద్రం స్పష్టం చేశారు. కాబట్టి కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ ప్రజా వ్యతిరేక నిర?యాన్ని వెనక్కి తీసుకుని, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథాతథంగా కొనసాగించాలని, పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ హక్కుల హరణకు వ్యతిరేకంగా గ్రామీణ ప్రజలను సమీకరించి, సీపీఎం ఆధ్వర్యంలో వ్యవసాయ కార్మికులను సమీకరించి ఉద్యమాలు ఉధృతం చేస్తామని, ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్,వైరా సొసైటీ వైస్ చైర్మన్ కొణిదెన కోటేశ్వరరావు,సిపిఎం వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు డివిజన్ కమిటీ సభ్యులు తోట నాగేశ్వరావు,తుము సుధాకర్, చిత్తరు నాగరాజు,బాజోజి రమణ, శీలం వెంకటరెడ్డి,దాచపూరం ఉప సర్పంచ్ మాగంటి సునీల్, లింగాన్ని పాలెం మాజీ సర్పంచ్ తోటకుర రామయ్య,బాణాల వెంకట్రావమ్మ, బాణాల క ృష?మాచారి, సుంకర సామ్రాజ్యం,గరిడేపల్లి సుబ్బారావు, ముత్తమాల సంపూర? విజయరాజు తదితరులు పాల్గొన్నారు



# మార్గశిర బహుళ అమావాస్య సందర్భంగా వివిధ గోశాలలకు దాణా వితరణ కార్యక్రమం

**అక్షర విజేత ఖమ్మం:-** శ్రీ స్థంభాద్రి సేవా సమితి వారి ఆధ్వర్యంలో నేడు మార్గశిర బహుళ అమావాస్య తిథిని పురస్కరించుకొని నగర పెద్దలు, రుక్మిణి సిల్క్స్ యాజమాన్యం, స్థానిక దాల్ మిల్ యజమానులు, గ్రేయిన్ మార్కెట్ వ్యాపారులు, మిత్రులు, సేవా సమితి సభ్యులు తదితర గోభక్తుల ద్వారా సేకరించిన సుమారు రూ.61,100౯00ల విరాళములచే గొల్లగూడెం లోని ఓం శ్రీక ృష? గోశాల వారికీ రూ.38,000/-, టేకులపల్లి లోని శ్రీ వెంకటేశ్వర గోశాల వారికీ రూ 23,100/- విలువ గల బెల్లంబాక్స్ లు, తవుడు, మినప, పెసర, కంది, బొబ్బర చున్నీ, వరిపేలాలు, పచ్చిగడ్డి తదితరములకు సంభందించిన గో దాణాను ఆయా గోశాలల భాద్యులకు దాతల పక్షనా వితరణ చేయడమైనది. ఈ కార్యక్రమంలో సేవా సమితి కన్వీనర్ తూములూరి లక్ష్మీ నరసింహారావు, సూరినేటి మల్లేశం, దేవరశెట్టి రామారావు,మిట్టపల్లి ప్రభాకర్ రావు, వంగవీటి నవీన్, చల్లా రమేష్, కటకం ఉదయభాస్కర్, జంగిలి రమణ,జల్లేపల్లి శ్రీరాంరావు, పెనుగొండ ఉమా శంకర్, మైలవరపు భద్రయ్య, కారంశెట్టి నాగేశ్వర రావు, సుంకర యెల్లారావు, కందిబండ రమేష్, దేవరగట్ల నరసింహారావు, పాటు సభ్యులు మరియు గోభక్తులు, మహిళా భక్తులు తదితరులతో పాటు ఆయా గోశాలల భాద్యులు ఓం నారాయణ గారు, శ్రీమాన్ ఆరుట్ల శ్రీనివాసాచార్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశేషమైన ఈ రోజున గో దాణా కు సహకరించిన పెద్దలకు, దాతలందరకు, గోభక్తులకు ఆయా గోశాలల వారు ధన్యవాదములు తెలుపుతూ, శ్రీస్వామి వారి మరియు ముక్కోటి దేవతల నిలయమైన నడిచే ప్రత్యక్ష దైవం శ్రీ గోమాతల అనుగ్రహం కలగాలని ఆశిస్సులు అందించినారు.



# బీజేపీకి జై కొట్టిన పల్లెలు పతంగే బ్రహ్మానంద్, బీజేపీ జిల్లా అధ్యక్షులు

బజార్ హత్నూర్ మండలంలో

13 సర్పంచ్ స్థానాల్లో బీజేపీ విజయం.

గ్రామాభివ ృద్ధి బీజేపీతోనే

సాధ్యమని ప్రజల తీర్పు.

**అక్షర విజేత బోథ్ ప్రతినిధి:** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల కేంద్రంలో ఇటీవల నిర్వహించిన సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ మద్దతుదారులకు పల్లె ప్రజలు ఘన విజయాన్ని అందించారని బీజేపీ జిల్లా అధ్యక్షులు పతంగే బ్రహ్మానంద్ తెలిపారు. అత్యధిక గ్రామాల్లో బీజేపీ సర్పంచ్‌లను గెలిపించి, గ్రామాల అభివ ృద్ధి బీజేపీతోనే సాధ్యమని ప్రజలు స్పష్టంగా చాటి చెప్పారని అన్నారు. బజార్ హత్నూర్ మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందరరేగా మాట్లాడుతూ, పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ సొంత మండలంలోనే బీజేపీ 13 మంది సర్పంచ్‌లను గెలుచుకుని, మండలంలో అత్యధిక సర్పంచ్‌లు కలిగిన పార్టీగా బీజేపీ నిలిచిందని పేర్కొన్నారు. గ్రామాల అభివ ృద్ధికి నరేంద్ర మోదీ నేత ృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులు, సంక్షేమ పథకాలు, ఇతర సహకారాలపై ప్రజల్లో అవగాహన పెరిగిందన్నారు. బీజేపీ పట్టణాలకు మాత్రమే పరిమితమనే అపోహకు ఈ ఫలితాలు చెంపపెట్టులాంటివని వ్యాఖ్యానించారు. గ్రామ గ్రామాన, గడప గడపకు బీజేపీ విస్తరించిందని, రాబోయే ప్రతి ఎన్నికలోనూ బీజేపీ విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ధీమా వ్యక్తం చేశారు. అంతకు ముందు నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లను శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతన సర్పంచ్‌లు మెస్రం మాధవ్, అర్క యాదవ్ రావు, పెందూర్ సంగీత, మడావి సింధు, గారులే పూజ, కుడ్మెత విజయ, సూర్యవంశీ నిషాతాయి, గోటుముకులే సుభాష్, గెడో సావిత్రిబాయి, సిడాం హిరాబాయి, పెందూర్ గంగమణి, అరవింద్, కొడప పద్మలతో పాటు బీజేపీ మండల అధ్యక్షుడు పోరెడ్డి శ్రీనివాస్, నాయకులు కొత్త శంకర్, నానం రమణ, బొడ్డు భోజన్న, అల్కే గణేష్, సోషల్ మీడియా కన్వీనర్ గాజుల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.




# పీఎన్ఆర్ అపార్ట్మెంట్. సెట్ బ్యాక్ కోసం వదిలిపెట్టిన స్థలం

స్థలాన్ని కబ్జా చేసి ఏకంగా

o2 కమర్శియల్ అక్రమ

నిర్మాణం

**అక్షర విజేత రాజేంద్రనగర్ :** రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి సర్కిల్ లోని సెట్ బ్యాక్ కోసం వదిలేసిన స్థలాన్ని కబ్జా చేసి ఏకంగా %+%o2 కమర్శియల్ భవనాన్ని నిర్మించి అద్దెకు ఇచ్చి ప్రతి నేల వేళల్లో అద్దె వాసులు చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే ఉప్పర్ పల్లి లోని పీఎన్ఆర్ అపార్ట్మెంట్ నిర్మించే సమయంలో సెట్ బ్యాక్ కోసం ఈ స్థలాన్ని వదిలారని,ఇప్పుడు అది కాస్త కబ్జా చేసి భవనాన్ని నిర్మించారని చర్యలు తీసుకోవాలని రాజేంద్రనగర్ సర్కిల్ డిసి, తోపాటు టౌన్ ప్లానింగ్ అధికారిని కలసి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగింది,వీళ్ళు పట్టించుకోకపోవడంతో జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో చీఫ్ సిటీ ప్లానర్ అధికారిని కలసి పీఎన్ఆర్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఫిర్యాదు చేశారు.దింతో భవన యజమానులకు, నోటీస్ అండర్ సెక్షన్ 635 ఆఫ్ హెచ్ఎంసి యాక్ట్, 1955,నోటీసును 04.09.2024 సంవత్సరంలో అందజేశారు. 03.10.2024 సంవత్సరంలో షోకాస్ నోటీస్, 19.10.2024 లో స్పీకింగ్ ఆర్డర్ నోటీసు సైతం సర్కిల్ అధికారులు జారిచేసారు.దింతో సదరు వ్యక్తులు కోర్టు నుండి తమ భావాన్ని కూల్చవద్దని ఆర్డర్ తెచ్చుకున్నారు.ఆర్డర్ సమయం ముగిసిందని అయిన అధికారులు చర్యలు తీసుకోవడంలో వెనుకడుగు వేస్తున్నారు. అయితే ఎం జరిగిందో ఏమో తెలియదు కానీ ఇప్పటి వరకు చర్యలు తీసుకుని అక్రమంగా నిర్మించిన భవనాన్ని మంత్రం కూల్చలేకపోయారు. కేవల నోటీసులను జారీ చేసి చేతులు దులుపుకున్నారని అసోసియేషన్ సభ్యులు ఆరోపిస్తున్నారు.సదరు వ్యక్తులకే వత్తాసు పలుకుతున్నారని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అక్రమంగా నిర్మించిన భవనాన్ని కూల్చివేసి తమకు న్యాయం చేయాలనీ కోరుతున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారి ఏసిపి శ్రీధర్ వివరణ కోరగా అక్రమ భావానికి నోటీసులను జారీ చేసాము. కానీ వాళ్ళు కోర్టు నుండి తమ భవనాన్ని కూల్చావద్దని ఆర్డర్ తెచ్చుకున్నారు. ఆర్డర్ సమయం ముగిసింది. జీహెచ్ఎంసీ వార్డుల డీ లిమిటెష్ పనుల్లో బిజీగా ఉండడం వలన చర్యలు తీసుకోవడంలో ఆలస్యం జరిగింది వాస్తవమే,వారం రోజుల్లో ఆ భావాన్ని కూల్చి వేస్తాం.






# మేడ్చల్ నీటి సమస్య పై స్పందించిన ఎంపీ ఈటెల రాజేందర్

ఏనుగు సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో..





**అక్షర విజేత, మేడ్చల్ :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మేడ్చల్ మున్సిపాలిటీలోని బాలాజీ నగర్ లో గత ఆరు నెలల నుండి తీవ్రమైన నీటి సమస్యతోని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురైతున్న నేపథ్యంలో నేడు భారతీయ జనతా పార్టీ కంటెస్టెంట్ ఎమ్మెల్యే మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి వారిని కలిసి సమస్య గురించి తెలుసుకొని వెంటనే పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ తో మాట్లాడి ఒక్క బోరు సాంక్షన్ చేయించడం జరిగింది మరియు రామన్న శ్రీనివాస్ గౌడ్ కూడా స్పందించి వారు కూడా ఇంకొక బోర్ వేయిస్తానని మాట ఇవ్వడం జరిగింది.ఇదే కాకుండా ఈ సమస్యను శాశ్వత పరిష్కారం దిశగా పోరాడడానికి ముందుంటా అని హామీ ఇవ్వడం జరిగింది.

# నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు శుభాకాంక్షలు మండల అధ్యక్షులు గంగాధర్

కాంగ్రెస్ పార్టీ, గ్రామాల అభివృద్ధి కొరకు కృషి చేయాలి



**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలో నూతనంగా గెలిచిన సర్పంచ్ లకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గంగాధర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా గెలిచిన సర్పంచులు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు, ఆయా గ్రామాల అభివృద్ధి కొరకు కృషి చేయాలని పేర్కొన్నారు. నూతన సర్పంచులు ఎప్పటికీ గ్రామాలలో అందుబాటులో ఉండి గ్రామ సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతారావు ఆధ్వర్యంలో నిధులు తీసుకువచ్చి పార్టీలకు అతీతంగా పనిచేయాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ గ్రామపంచాయతీలను ఉత్తమ గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దాలన్నారు.

# గుడుంబా అరికట్టాలి.. కుటుంబాలను కాపాడాలి

ఎక్సైజ్ సూపరింటెండెంట్ కు విన్నపం

బిజెపి న్యాయవాది కొయ్యల ఏమాజి డిమాండ్





**అక్షర విజేత బెల్లంపల్లి :** విచ్చల విడిగా అక్రమంగా తయారు చేస్తున్న గుడుంబాను అరికట్టాలి అని, ప్రజల ప్రాణాలు కాపాడాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, న్యాయవాది కొయ్యల ఏమాజి డిమాండ్ చేశారు. వేమనపల్లి మండల%శీ% భుయ్యారం గ్రామ%శీ%లో గుడుంబా తయారీ దారులు విచ్చల విడిగా తయారు చేయడం వల్ల అనేక మంది ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రోజు భుయ్యారం గ్రామ గుడుంబా నిషేధ కమిటీ అధ్యక్షురాలు ముడిమడుగుల లావణ్య ఆధ్వర్యంలో మహిళలతో కలిసి ఏమాజి, దుర్గం ఎల్లయ్య ఆధ్వర్యంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నందగోపాల్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొయ్యల ఏమాజి మాట్లాడుతూ గ్రామంలో గుడుంబా వల్ల అనేక మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. చాలా మంది రోగాల బారిన పడుతున్నారని అన్నారు. గుడుంబా తాగి చాలా కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని తెలిపారు. గుడుంబా అరికట్టడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన ఆయన తప్పకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు దుర్గం ఎల్లయ్య, మహిళా అధ్యక్షురాలు ముడిమడుగుల లావణ్య, ఈశ్వరి, రాజేశ్వరి, బుచక్క, లక్ష్మీ, రామక్క, సత్తక్క, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ గా గెలుపొందిన కేతావత్ నీల మాకట్ లాల్ అభినందించిన ఎమ్మెల్యే





**అక్షర విజేత,దేవరకొండ :** చందంపేట మండలం యాపలపాయ తండా సర్పంచ్ గా 116 ఓట్లతో విజయం సాధించినకేతావత్ నీల మకట్లాల్ అభినందించి శాలువాతో సత్కరించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ సర్పంచ్ కేతావత్ నీలా మకట్లాల్ నాయక్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి నల్లగొండ టైగర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంత్రి దేవరకొండ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ సహకారంతో యపలపాయ తండా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడుపుతానని నా కోసం కష్టపడి నిరంతరం నా గెలుపు కోసం పనిచేసిన గ్రామ పెద్దలకు,ఉద్యోగస్తులకు యువతకు నా కోసం ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన మిత్రులకు నా కుటుంబ సభ్యులకు ప్రత్యేకమైన ధన్యవాదములు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# తిమ్మినేనిపాలెం పోలంపల్లి కొనసాగుతున్న బీటీ రోడ్డు పనులు

అభివృద్ధి దిశగా ఇది మరో కీలక అడుగు.

ఈ రోడ్డు నిర్మాణం పట్ల భట్టి విక్రమార్క గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన గ్రామ ప్రజలు.



**అక్షర విజేత ఖమ్మం:** తిమ్మినేనిపాలెం నుండి పోలంపల్లి వరకు చిన్నమండవ మీదుగా రూ. 9 కోట్ల వ్యయంతో 5.5 మీటర్ల (18 అడుగుల) వెడల్పుతో బీటీ రోడ్డు నిర్మాణం కొనసాగుతోంది. ఈ రోడ్డు పూర్తయితే చింతకాని మరియు ముదిగొండ మండల ప్రజలకు ఆంధ్ర ప్రాంతానికి వెళ్లేందుకు సులభమైన మార్గం అందుబాటులోకి వస్తుంది. రాకపోకలు సౌకర్యవంతంగా మారి వ్యాపారం, వ్యవసాయం, విద్య, వైద్య అవసరాలకు ఎంతో ఉపయోగపడుతుంది. ఈ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు కి, మరియు నిధుల మంజూరులో సహకరించిన చింతకాని మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు కి గ్రామ ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# అంబటి సుబ్బారావు ని పరామర్శించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంబటి సుబ్బారావు ఇటీవల హైదరాబాద్ లో గుండె ఆపరేషన్ చేయించుకొని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల మద్దులపల్లి లోని వారి స్వగృహం నందు విశ్రాంతి తీసుకుంటుండగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ వారి స్వగృహనికి వెళ్లి వారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని వారికీ మనోధైర్యం చెప్పి, వారు త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుణ్ని ప్రార్థించారు. ఈ సందర్బంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మా కమిటీ డైరెక్టర్ ఎన్. పి. చారీ, ఏదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి వెంకన్న, కేసిరెడ్డ్ సురేష్ రెడ్డి, భద్ర చారి తదితరులు వున్నారు.

# మోతీనగర్ అవంతి నగర్ కమ్యూనిటీ హాల్ పనుల పరిశీలన





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శుక్రవారం మోతీనగర్‌లోని అవంతి నగర్ తోటలో నిర్మాణంలో ఉన్న కమ్యూనిటీ హాల్ పనులను పరిశీలించారు. పనులు ఆలస్యంగా జరుగుతున్నాయన్న విషయాన్ని కాలనీవాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో, ఆయన పరిశీలించి వెంటనే అధికారులతో మాట్లాడారు. పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కమ్యూనిటీ హాల్ ప్రజలకు ఎంతో అవసరమైన సదుపాయమని, ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తనను నేరుగా సంప్రదించాలని ప్రజలకు సూచించారు. నిర్మాణ పనులు పూర్తయిన వెంటనే ప్రజల వినియోగానికి అందజేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మహేందర్, డివిజన్ ప్రెసిడెంట్ అంబటి శ్రీనివాస్, సిహెచ్ సత్యనారాయణ, తన్నీరు తిరుపతి, సత్యం, వెంకటేశ్వర్లు, జోసఫ్, కండోజర్, మాజిద్ ఖాన్, ఉదయ్ కుమార్, సత్యనారాయణ, శ్రీనివాస్, దినేష్, అశ్విన్, శేఖర్, అశోక్ కుమార్‌తో పాటు పెద్ద సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

# బౌద్ధనగర్ లో ఘనంగా బిఆర్ఎస్ నాయకులు రాజేష్ జన్మదిన వేడుకలు



**అక్షరవిజేత: సికింద్రాబాద్ :** బౌద్ధనగర్ డివిజన్ లో ఘనంగా బిఆర్ఎస్ నాయకులు రాజేష్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ పాల్గొని ఆయనను ఘనంగా శాలవతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనా మాట్లాడుతూ... మరి ఇంకా ఎన్నో ఇలాంటి జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆ యొక్క భగవంతుని ఆశీస్సులు ఎల్లపుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్, మాజీ కార్పొరేటర్ కంది నారాయణ, యువనేత రామేశ్వర్ గౌడ్, భారత్, పాకసాయి తదితరులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా ఊరడమ్మ జాతర మహోత్సవం







**అక్షరవిజేత,జహీరాబాద్ మండలం:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం ఖాసింపూర్ గ్రామంలో గ్రామదేవత ఊరడమ్మతల్లి జాతర మహోత్సవం ఐదు రోజులు అంగరంగ వైభవంగా జరిగింది,గత నాలుగు రోజుల నుంచి అమ్మవారికి భక్తుల పూజాకార్యక్రమాలు,బోనాల సమర్పణ,చివరి రోజు శుక్రవారం భక్తుల పూజలు,నైవేద్యాల సమర్పణ,ఒడి బియ్యం పోయడం,కల్లు సాక సమర్పించడం,జంతు బలి ఇవ్వడం,డప్పు చప్పుళ్ల నడుమ పోతురాజుల విన్యాసాలతో గావు తెంపడం జరిగింది,అలాగే ఆలయ సన్నిధిలో రంగంలో భవిష్యవాణి వినిపించడం జరిగింది, ఈ జాతర మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# పెళ్ళిళ్ళ సీజన్‌తో నగలకు భారీ డిమాండ్ మళ్ళీ పెరిగిన పసిడి, వెండి రేట్లు ప్రధాన నగరాల్లో నేటి ధరలు





ఏడాది చివరి నెలకు వచ్చేశాం.. చివరి త్రైమాసికంలో బంగారం, వెండి ధరల్లో హెచ్చుతగ్గులు చోటు చేసుకుంటూ అస్థిరంగా కొనసాగుతున్నాయి. ట్రంప్ అమెరిక అధ్యక్షుడిగా ఎంపిక అయ్యాక డాలర్ బలపడుతోంది. దీంతో దేశీయంగా బంగారం,వెండి ధరలు కొంత మేర దిగి వచ్చాయి. అయితే పెళ్ళిళ్ళ సీజన్ మొదలు కావడంతో నగలకు డిమాండ్ నెలకొంది. దీంతో తగ్గినట్లే తగ్గిన బంగారం, వెండి ధరలు మళ్ళీ ఈ రోజు స్వల్పంగా పెరిగాయి. కొన్ని రోజులుగా బంగారం, వెండి ధరలు దిగి వచ్చాయి. దీంతో పసిడి ప్రియులు నగల కొనుగోలుకి ఆసక్తిని చూపించారు. అయితే గత మూడు రోజులుగా దేశీయంగా తగ్గిన బంగారం, వెండి ధరలకు కళ్ళెం పడింది. ఈ రోజు పసిడి , వెండి ధరలు మళ్ళీ పెరిగాయి. పెట్టుబడుదరులతో పాటు సామాన్యులు కూడా కొనుగోళ్ళపై ఆసక్తిని చూపిస్తుండడంతో మళ్ళీ పసిడి ధరలకు రెక్కలు వచ్చాయి. అదే బాటలో వెండి కూడా పయనిస్తోంది. ఈ నేపథ్యంలో ఈరోజు(డిసెంబర్ 6 వ తేదీ శుక్రవారం) తెలుగురాష్ట్రాల్లోని ప్రధాన నగరాలతో పాటు దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.. గత కొన్ని రోజులు దేశీయంగా తగ్గిన గోల్డ్, సిల్వర్ ధరలకు ఈ రోజు బ్రేక్ పడింది. ఈ రోజు ఉదయం బులియన్ మార్కెట్‌లో బంగారం ధర మళ్లీ పెరిగింది. శుక్రవారం ఉదయం నాటికి 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 130 పెరిగింది. దీంతో ఈ రోజు రూ.77,900లకు చేరుకుంది.


### తెలుగు రాష్ట్రాల్లో నేటి పసిడి ధర

శివ ధనుస్సుని శ్రీ రాముడి కంటే ముందు ఎవరు ఎత్తారో తెలుసా. హైదరాబాద్ లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం రూ.77,900లుగా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 71,410లకు చేరుకుంది. ఇవే ధరలు తెలుగురాష్ట్రాల్లో ప్రధాన నగారాలైన విజయవాడ, విశాఖ పట్నం, వరంగల్, పొద్దుటూరు వంటి ప్రాంతాల్లో కొనసాగుతున్నాయి.

### దేశంలోని ప్రధాన నగరాల్లో నేటి పసిడి ధర

దేశ రాజధాని హస్తినలో 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 71,560లుగా కొనసాగుతోంది. 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 78, 050లకు చేరుకుంది. ముంబయిలో 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 7,1410లుగా ఉంది. 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 7,7900లకు చేరుకుంది. చెన్నై లో 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.7,1410 ఉంది. 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 7,790లకు చేరుకుంది. బెంగళూరు 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 7,1410ఉంది. 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 7,790 0 లుగా కొనసాగుతోంది. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో వెండి ధర కూడా స్వల్పంగా నమోదు అయింది. వెండి ధర కిలోకు ఏకంగా రూ. 1200 పెరిగింది. దీంతో హైదరాబాద్‌లో ఈ రోజు కిలో వెండి ధర మళ్ళీ రూ. 101,100 లకు చేరుకుంది. అయితే దేశ రాజధాని ఢిల్లీలో కిలో వెండి ధర రూ. 92,100లుగా కొనసాగుతోంది. అయితే బంగారం, వెండి ధరలు ఈ రోజు మళ్ళీ పుంజుకోవడానికి కారణం పెళ్ళిళ్ళ సీజన్.. స్థానిక నగల దుకాణంలో ఉన్న డిమాండ్ అని తెలుస్తోంది.

# వడ్డీ రేట్లు యధాతథం..



రెపోరేటు 6.50 శాతంగా కొనసాగిస్తున్నట్లు ప్రకటించిన గవర్నర్ శక్తికాంత దాస్

దేశ ఆర్థిక వృద్ధి రేటు మందగించిన నేపథ్యంలో ద్రవ్య విధాన కమిటీ సమావేశంలో ఆర్‌బీఐ కీలక నిర్ణయం తీసుకుంది. ఆర్‌బీఐ నగదు నిల్వల నిష్పత్తి ని 4.50 శాతం నుంచి 4 శాతానికి తగ్గించింది. ఈ నిర్ణయం బ్యాంకింగ్ వ్యవస్థలో లిక్విడిటీని పెంచడంలో సహాయపడుతుందని, తద్వారా బ్యాంకులు వృద్ధిని వేగవంతం చేయడానికి మరింత ఎక్కువ రుణాలను పంపిణీ చేయగలవని భావిస్తున్నారు. ఆర్‌బీఐ తీసుకున్న ఈ నిర్ణయం రూ.1.16 లక్షల కోట్ల నగదును పెంచడంలో దోహదపడుతుంది. నుండి ఉపశమనం ఇవ్వలేదు. సెంట్రల్ బ్యాంక్ తన పాలసీ రేటులో అంటే రెపో రేటులో ఎలాంటి మార్పు చేయలేదు. రెపో రేటు 6.50 శాతం వద్ద కొనసాగుతోందని, ఫిబ్రవరి 2023 నుండి రెపో రేటులో ఎటువంటి మార్పు లేదని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ ప్రకటించారు. వడ్డీ రేట్లలో ఎలాంటి మార్పు చేయకపోవడం వరుసగా ఇది 11వసారి. 2023 ఫిబ్రవరి నుంచి కేంద్ర బ్యాంకు ఈ రేటును ఇలాగే కొనసాగిస్తూ వస్తోంది. క్యాష్ రిజర్వ్ రేషియోలో 50 బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్లు ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ ప్రకటించారు. 4.50 శాతం నుండి 4 శాతానికి తగ్గించారు. నగదు నిల్వల నిష్పత్తి తగ్గింపును రెండు దశల్లో అమలు చేయనున్నారు. దీంతో బ్యాంకింగ్ వ్యవస్థలోకి రూ.1.16 లక్షల కోట్ల అదనపు నగదు అందుబాటులోకి వస్తుంది. ఆర్‌బీఐ మానిటరీ పాలసీ కమిటీ మూడు రోజుల సమావేశం డిసెంబర్ 4న ప్రారంభం కాగా, ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను శుక్రవారం(డిసెంబర్ 6) ప్రకటించారు. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం, వృద్ధిని కొనసాగించడంతోపాటు ధరలను స్థిరంగా ఉంచడమే మా లక్ష్యం అని ఆర్‌బిఐ గవర్నర్ అన్నారు. అదే సమయంలో వృద్ధిని కొనసాగించడం ముఖ్యమని, ఇది ఆర్‌బిఐ చట్టంలో కూడా ఉందన్నారు. జిడిపి వృద్ధి రేటు క్షీణతపై ఆర్‌బిఐ గవర్నర్ మాట్లాడుతూ, ఆర్థిక వృద్ధి రేటు క్షీణతకు కారణం పారిశ్రామిక ఉత్పత్తి క్షీణత. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో పారిశ్రామిక వృద్ధిరేటు 7.2 శాతం కాగా, రెండో త్రైమాసికంలో 2.1 శాతానికి తగ్గింది. తయారీ రంగం వృద్ధి రేటు తగ్గిందని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో డిమాండ్ పెరిగిందని, అయితే పట్టణ ప్రాంతాల్లో డిమాండ్ తగ్గుతోందని ఆర్‌బీఐ గవర్నర్ తెలిపారు. ఆర్‌బీఐ వృద్ధి రేటు అంచనాను తగ్గించింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో, ఆర్‌బిఐ జిడిపి వృద్ధి రేటు 6.6 శాతంగా అంచనా వేసింది. ఇది అంతకుముందు 7.2 శాతం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో జీపీపీ వృద్ధి రేటు 6.6 శాతంగా, నాల్గవ త్రైమాసికంలో 6.8 శాతంగా ఆర్‌బీఐ అంచనా వేసింది.

# ట్రంప్ రాకతో దూసుకుపోతున్న క్రిప్టోకరెన్సీ లక్ష డాలర్లు దాటిన బిట్‌కాయిన్ విలువ



దేశవ్యాప్తంగానే కాదు.. ప్రపంచవ్యాప్తంగా పుష్ప-2 సినీ ప్రపంచాన్ని దున్నేస్తూ దూసుకుపోతోంది. పుష్ప-2 ను 'ది రూలర్' క్యాప్షన్‌తో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చిన విషయం తెలిసిందే..! సినీ ప్రపంచంలో ఇది రూల్ చేస్తుంటే.. సరిగ్గా ఇదే సమయంలో 'క్రిప్టో' ప్రపంచంలో బిట్‌కాయిన్ రూల్ చేస్తోంది..! క్రిప్టో కరెన్సీలో రారాజుగా వెలుగొందుతున్న బిట్‌కాయిన్ విలువ తాజాగా లక్ష డాలర్ల స్థాయిని దాటి రికార్డు సృష్టించింది. క్రిప్టో ప్రపంచంలో 'ది రూలర్'గా ఎవరికీ అందనంత ఎత్తుకు చేరుకుంది. క్రిప్టో కరెన్సీకి పూర్తి మద్దతు ప్రకటించిన డోనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకోక ముందే ఇంత భారీగా పెరుగుదల నమోదు చేసుకున్న బిట్ కాయిన్, జనవరిలో ఆయన అధ్యక్ష బాధ్యతలు చేపట్టే సమయానికి 1.25 లక్షల డాలర్లకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. ఈ ఏడాది జూలై చివర్లో, డొనాల్డ్ ట్రంప్ నాష్‌విల్లే బిట్‌కాయిన్ కాన్ఫరెన్స్‌కు చేరుకున్నప్పుడు ప్రపంచానికి ఓ సందేశం ఇచ్చారు. తాను అధికారంలోకి రాగానే అమెరికాను ప్రపంచానికి క్రిప్టో రాజధానిగా మారుస్తానని చెప్పారు. ఆ ఒక్క రోజే బిట్‌కాయిన్ ధరలో 4 శాతం కంటే ఎక్కువ పెరిగి ధర 67 వేల డాలర్లకు చేరుకుంది. నవంబర్ మొదటి వారంలో అమెరికన్ ఎన్నికల ఫలితాలు వస్తున్నప్పుడు, బిట్‌కాయిన్ ధర 67 నుండి 68 వేల డాలర్ల మధ్య ఉంది. అయితే ప్రపంచంలోనే అతిపెద్ద క్రిప్టోకరెన్సీ అయిన బిట్‌కాయిన్ ధర ఇంత త్వరగా లక్ష డాలర్లు దాటుతుందని నాష్‌విల్లే సదస్సులోగానీ, అమెరికా ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించిన తర్వాత గానీ ఊహించలేదు. నవంబర్ 5 నుండి బిట్‌కాయిన్ ధర 50 శాతానికి పైగా పెరిగింది. ఏడాది క్రితం నాటి ధరతో పోల్చితే.. బిట్‌కాయిన్‌లో ఇన్వెస్ట్ చేసినవారు 145 శాతానికి పైగా సంపాదించారు.

### ఆల్ టైమ్ రికార్డు ధర

ధర 7 శాతం కంటే ఎక్కువ పెరుగుదలతో %వి%102,656.65 వద్ద ప్రస్తుతం ట్రేడవుతోంది. ట్రేడింగ్ సెషన్‌లో బిట్‌కాయిన్ ధరలు గరిష్టంగా 103,900.47కి చేరుకుంది. ఈ ట్రెండ్ చూస్తుంటే ఏ రకంగా చూసినా దీని ధర మరింత పెరిగే అవకాశం ఉందని క్రిప్టో మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. బిట్‌కాయిన్ ధర త్వరలో 1.25 లక్షల డాలర్లకు చేరుకోవచ్చని భావిస్తున్నారు. వచ్చే ఏడటాది జనవరి 20 తర్వాత బిట్‌కాయిన్ ఈ ధరకు చేరుకోవచ్చని అంచనా వేస్తున్నారు. అప్పటికి డోనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేస్తారు. అలాగే క్రిప్టోకరెన్సీ, దాని మార్కెట్‌కు సంబంధించి కొన్ని సానుకూల ప్రకటనలు, నిర్ణయాలు కూడా తీసుకునే అవకాశం ఉంది. యూఎస్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్‌చేంజ్ కమిషన్ (%ూజుజ%)కు అధిపతిగా పాల్ ఆట్కిన్స్‌ను నియమించనున్నట్టు ట్రంప్ ఇప్పటికే సంకేతం ఇచ్చారు. ఆయన గతంలో %ూజుజ% కమిషనర్‌గా క్రిప్టో పాలసీ రూపకల్పనకు నాయకత్వం వహించారు. ప్రస్తుతం యూఎస్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్‌చేంజ్ కమిషన్‌కు నేతృత్వం వహిస్తున్న గ్యారీ గెన్స్‌లర్ కఠినమైన నిబంధనలు, స్క్రూటినీ అమలు చేస్తున్నారు. ట్రంప్ నాయకత్వం సరళీకృత విధానాలతో ముందుకెళ్లనుంది. అందుకే క్రిప్టో మార్కెట్ సానుకూలంగా స్పందిస్తోంది.

### మారిన ట్రంప్ వైఖరి

డోనాల్డ్ ట్రంప్ మొదటి నుంచి క్రిప్టో కరెన్సీకి అనుకూలంగా లేరు. ఆయన మొదటి పర్యాయం అమెరికా అధ్యక్షుడిగా పనిచేసిన సమయంలో క్రిప్టో కరెన్సీని ఒక 'స్కామ్'గా అభివర్ణించారు. అయితే ట్రంప్ హయాంలో కార్పొరేట్ ట్యాక్స్ తగ్గించడం వల్ల మార్కెట్లో లిక్విడిటీ పెరిగి అది క్రిప్టో కరెన్సీలో పెట్టుబడులను ప్రోత్సహించింది. తర్వాత క్రిప్టో ప్రపంచం సామర్థ్యాన్ని గ్రహించిన ట్రంప్.. తాజా ఎన్నికల ప్రచారంలో తనను తాను "క్రిప్టో-ఫ్రెండ్లీ"గా ప్రకటించుకోవడంతో పాటు అమెరికాను క్రిప్టో కరెన్సీకి రాజధానిగా మార్చుతానని ప్రకటించారు.

# వాటి జోలికి వెళ్లొద్దు సెబీ

అనామక ఆన్‌లైన్ వేదికల ద్వారా లభించే అన్‌లిస్టెడ్ డెట్ సెక్యూరిటీస్‌తో జాగ్రత్తగా ఉండాలని, వాటికి జోలికి వెళ్లరాదని గురువారం ఇన్వెస్టర్లను మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ హెచ్చరించింది. ఈ అన్‌రిజిస్టర్డ్ ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్స్‌పై ఎటువంటి నియంత్రణా ఉండదని, మదుపరుల రక్షణ వ్యవస్థ కూడా లేదని ఓ ప్రకటనలో సెబీ పేర్కొన్నది. కంపెనీల చట్టం 2013ను ఉల్లంఘిస్తూ 200లకుపైగా ఇన్వెస్టర్లకు అన్‌లిస్టెడ్ సెక్యూరిటీస్‌ను అక్రమ సంస్థలు ఆఫర్ చేస్తున్నాయని సెబీ గుర్తించింది. ఈ క్రమంలోనే పైవిధంగా మదుపరులను అప్రమత్తం చేసింది. వీటిలో పెట్టుబడులు పెడితే చాలా ప్రమాదమని గుర్తుచేసింది. కాగా, లిస్టెడ్ డెట్ సెక్యూరిటీల్లో పెట్టుబడుల కోసం బీఎస్ఈ, ఎన్ఎస్ఈ ఆథరైజ్డ్ స్టాక్‌బ్రోకర్లు నిర్వహించే రిజిస్టర్డ్ ఆన్‌లైన్ బాండ్ ప్లాట్‌ఫామ్స్‌ల్లోకి మాత్రమే వెళ్లాలని ఈ సందర్భంగా సెబీ సూచించింది. ఇదిలావుంటే గత 30 రోజుల్లో ఎలాంటి లావాదేవీలు జరుపని క్లయింట్స్ ఖాతాల్లోని ఫండ్స్ సెటిల్మెంట్‌కు సెబీ నడుం బిగించింది. 3 పనిదినాల్లో సమస్యను పరిష్కరించేలా స్టాక్ బ్రోకర్లకు సెబీ సూచిస్తున్నది. అలాగే ఈక్విటీ మార్కెట్లలో క్లోజ్ యాక్షన్ సెషన్‌ను సెబీ పరిచయం చేయాలని చూస్తున్నది. దేశంలోని ఈక్విటీ క్యాష్ మార్కెట్‌లో స్టాక్స్ క్లోజింగ్ ధర నిర్ధారణకే దీన్ని ప్రతిపాదిస్తున్నది. ఇక ఎక్స్చేంజీల రిపాజిటరీ ప్లాట్‌ఫామ్‌పై ఐపీవో డాక్యుమెంట్లను అప్‌లోడ్ చేయాల్సిందిగా మర్చంట్ బ్యాంకర్లను సెబీ ఆదేశించింది. మరోవైపు ఫిజికల్ సెటిల్మెంట్ తప్పనిసరిగా ఉన్న డెరివేటివ్స్ మార్కెట్‌లో సెటిల్మెంట్ రిస్క్‌లను పరిష్కరించేందుకు ఫ్యూచర్స్‌లోకి ఐటీఎం ఆప్షన్స్ డివాల్వింగ్‌పై ఓ కన్సల్టేషన్ పేపర్‌ను సెబీ ఇచ్చింది.

# అవగాహనతోనే అందలం!



భారతీయ బాలికల్లో నెలసరి కాలం.. ఇప్పటికీ అనేక అనుమానాలు, అపోహలతోనే గడుస్తున్నది. దాదాపు 88 శాతం టీనేజీ అమ్మాయిలకు రుతుస్రావం గురించి సరైన అవగాహన లేదని ఇటీవలి ఓ సర్వేలో తేలింది. ఫలితంగా వేల సంఖ్యలో ఆడపిల్లలు.. నెలలో వారంపాటు చదువుకు దూరంకావాల్సి వస్తున్నది. ఇది వారి పురోగతికి అడ్డంకిగా మారుతూ.. భవిష్యత్తును ప్రమాదంలో పడేస్తున్నది. వారి కలలను దూరం చేస్తున్నది. చైల్డ్ రైట్స్ అండ్ యూ నివేదిక ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా ప్రతిరోజూ 80 కోట్ల మంది బాలికలు, మహిళలు 'రుతుస్రావం' పొందుతున్నారు. వీరిలో 50కోట్ల మందికి.. నెలసరిపై సరైన అవగాహన ఉండటంలేదు. ఈ సందర్భంగా పరిశుభ్రత పాటించే సౌకర్యాలు కూడా లేవు. చాలామందికి 'రుతుస్రావం' రోజుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కనీస అవగాహన కూడా ఉండటం లేదు. భారత్ విషయానికి వస్తే.. దాదాపు 23 శాతం మంది బాలికలు.. నెలసరి సమయంలో పాఠశాలలకు గైర్హాజరు అవుతున్నారట. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తున్నది. ఈ క్రమంలో కౌమారదశలో ఉన్న బాలికల్లో రుతుస్రావం గురించిన విద్యను అందించాల్సిన అవసరం ఉన్నది. ఈ సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? పరిశుభ్రతను ఎలా పాటించాలి అనే విషయాల గురించి అవగాహన కల్పించాలి. నెలసరి అనేది తమ శరీరానికి అవమానకరమైనది కాదనే విషయం ప్రతి బాలికా తెలుసుకోవాలి. పునరుత్పత్తిలో కీలకంగా ఉంటూ.. తమకు గర్వాన్ని తీసుకొస్తుందనే సంగతిని గుర్తెరగాలి. అప్పుడే.. బాలికలకు సాధికారత, సమానత్వంతోపాటు గౌరవం కూడా దక్కుతుంది. నెలసరి గురించిన సరైన అవగాహన ఉన్నప్పుడే.. పీరియడ్స్ టైమ్‌లోనూ ప్రతి ఆడపిల్లా భయపడకుండా పాఠశాలలకు వెళ్తుంది.

### ఒక విముక్తి మార్గం..

బాలికల్లో రుతుక్రమ ఆరోగ్యంపై అవగాహన లేకపోవడం.. వారిని ప్రతికూల వాతావరణంలోకి తోసేస్తుంది. నెలసరి ఆరోగ్య అక్షరాస్యత.. వారికి ప్రాథమిక సమాచారం కన్నా ఎక్కువ. చాలామందికి ఒకరకమైన విముక్తి మార్గం కూడా! ఇది ఆడపిల్లల ఆరోగ్యానికి భరోసా ఇస్తుంది. రుతుక్రమ ఆరోగ్యంపై అవగాహన కల్పించడం ద్వారా బాలికలు తమ ఆరోగ్యంపట్ల మరింత ఎక్కువ శ్రద్ధ వహిస్తారు. తమ రుతుచక్రాలను సమర్థంగా నిర్వహించడాన్ని అర్థం చేసుకుంటారు. అదే సమయంలో ఏదైనా వైద్య సహాయం అవసరమయ్యే లక్షణాలను గుర్తించి, భవిష్యత్తులో ఎలాంటి సమస్యలూ రాకుండా చికిత్స తీసుకునే అవకాశం ఉంటుంది. ఈ విషయంపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతోపాటు అబ్బాయిలకు కూడా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉన్నది. అప్పుడే 'నెలసరి' అవమానాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో వారుకూడా భాగస్వాములు అవుతారు. చివరిగా.. 'నెలసరి'పై అవగాహన అంటే.. కేవలం సానిటరీ ఉత్పత్తులను అందించడమే కాదు. అమ్మాయిల ఆత్మగౌరవాన్ని కాపాడటం. వారిలో ఆత్మవిశ్వాసాన్ని రగిలించడం. బాలికలు ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించడానికి.. ఒక తరాన్ని ప్రేరేపించడం.

## తలనొప్పి ఎక్కువ సార్లు వస్తుందా

# ఈ వ్యాధులు కావచ్చు జాగ్రత్త!



తలనొప్పే కదా అని ఎప్పుడూ తేలికగా తీసుకోకూడదు. తలనొప్పి మీకు ఎక్కువ సార్లు వస్తుందంటే ఖచ్చితంగా జాగ్రత్త పడాల్సిందే. తలనొప్పి ఎక్కువ సార్లు వస్తూ ఉంటే మాత్రం ఈ సమస్యల వల్లే అని తెలుసుకోండి. తలనొప్పి రావడం అనేది సర్వ సాధారణం. అప్పుడప్పుడు తలనొప్పి వస్తూ ఉంటుంది. తల నొప్పి కారణంగా ఎలాంటి పని మీద కూడా శ్రద్ధ ఉండదు. బ్రెయిన్ సరిగా పని చేయదు. ఏ పని మీద కూడా ధ్యాస ఉండదు. తలనొప్పి అప్పుడప్పుడు కాకుండా.. ఎక్కువగా వస్తూ ఉంటే మాత్రం ఖచ్చితంగా జాగ్రత్త పడాల్సిందే. తలనొప్పి రావడం అనేది సర్వ సాధారణం. అప్పుడప్పుడు తలనొప్పి వస్తూ ఉంటుంది. తల నొప్పి కారణంగా ఎలాంటి పని మీద కూడా శ్రద్ధ ఉండదు. బ్రెయిన్ సరిగా పని చేయదు. ఏ పని మీద కూడా ధ్యాస ఉండదు. తలనొప్పి అప్పుడప్పుడు కాకుండా.. ఎక్కువగా వస్తూ ఉంటే మాత్రం ఖచ్చితంగా జాగ్రత్త పడాల్సిందే

1 / 5

తొలనొప్పి రావడానికి చిన్న కారణాలను కూడా అస్సలు వదలకూడదు. తలనొప్పితో పాటు ఇతర లక్షణాలు ఉంటే మాత్రం ఏమాత్రం తేలికగా తీసుకోకూడదు. తలనొప్పి రావడానికి అనేక కారణాలు ఉన్నాయి. తొలనొప్పి రావడానికి చిన్న కారణాలను కూడా అస్సలు వదలకూడదు. తలనొప్పితో పాటు ఇతర లక్షణాలు ఉంటే మాత్రం ఏమాత్రం తేలికగా తీసుకోకూడదు. తలనొప్పి రావడానికి అనేక కారణాలు ఉన్నాయి.

2 / 5

డీహైడ్రేషన్, ఆకలి, నిద్ర లేమి సమస్యలు, వర్క్ ప్రెజర్, ఆర్థిక సమస్యలు, ఒత్తిడి వంటివి అనేక కారణాల వల్ల తలనొప్పి వస్తుంది. నీళ్లు తక్కువగా తాగడం వల్ల డీహైడ్రేషన్‌కి గురై తలనొప్పి వస్తుంది. డీహైడ్రేషన్, ఆకలి, నిద్ర లేమి సమస్యలు, వర్క్ ప్రెజర్, ఆర్థిక సమస్యలు, ఒత్తిడి వంటివి అనేక కారణాల వల్ల తలనొప్పి వస్తుంది. నీళ్లు తక్కువగా తాగడం వల్ల డీహైడ్రేషన్‌కి గురై తలనొప్పి వస్తుంది.

3 / 5

హార్మోన్ల మార్పుల వల్ల కూడా తలనొప్పి వస్తుంది. వీటితో పాటు గర్భాధారణలో సమస్యలు ఉన్నప్పుడు కూడా తలనొప్పికి కారణం కావచ్చు. బ్రెయిన్ ట్యూమర్ వలన కూడా తలనొప్పి వస్తుంది. హార్మోన్ల మార్పుల వల్ల కూడా తలనొప్పి వస్తుంది. వీటితో పాటు గర్భాధారణలో సమస్యలు ఉన్నప్పుడు కూడా తలనొప్పికి కారణం కావచ్చు. బ్రెయిన్ ట్యూమర్ వలన కూడా తలనొప్పి వస్తుంది.

4 / 5

అంతే కాకుండా కళ్లలో, మెడల్లో ఉండే సమస్య వలన కూడా తలనొప్పి వస్తుంది. డయాబెటీస్, బీపీ సమస్యలు ఎక్కువగా ఉండటం వల్ల కూడా తలనొప్పి ఎటాక్ చేస్తుంది. కాబట్టి ఎక్కువ సార్లు తలనొప్పి వస్తూ ఉంటే మాత్రం ఖచ్చితంగా జాగ్రత్త పడాలి. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నా వైద్య నిపుణుల్ని సంప్రదించడం మేలు.) అంతే కాకుండా కళ్లలో, మెడల్లో ఉండే సమస్య వలన కూడా తలనొప్పి వస్తుంది. డయాబెటీస్, బీపీ సమస్యలు ఎక్కువగా ఉండటం వల్ల కూడా తలనొప్పి ఎటాక్ చేస్తుంది. కాబట్టి ఎక్కువ సార్లు తలనొప్పి వస్తూ ఉంటే మాత్రం ఖచ్చితంగా జాగ్రత్త పడాలి. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నా వైద్య నిపుణుల్ని సంప్రదించడం మేలు.)

# మంత్రి ఆదేశాలు కాంగ్రెస్ కార్యకర్తపై థర్డ్ డిగ్రీ

ప్రజాపాలనగా చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష నేతలతోపాటు మంత్రులకు, ఎమ్మెల్యేలకు నచ్చని కాంగ్రెస్ నాయకులపైనా పోలీసుల వేధింపులు కొనసాగుతున్నాయి. ఇటీవల వచ్చిన యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష ఎన్నికల ఫలితాలు వరంగల్ జిల్లా అధికార పార్టీలో మరోసారి చిచ్చురేపాయి. వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పోటీ చేసిన మంత్రి కొండా సురేఖ అనుచరుడు బత్తిని అఖిల్‌పై ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య అనుచరుడు పరమేశ్వర్ మూడు వేల ఓట్ల ఆధిక్యంతో గెలిచారు. పరమేశ్వర్ గెలుపు సందర్భాన్ని వా ట్సాప్‌లో పోస్టు చేశారనే కారణంతో అధికార పార్టీ కార్యకర్తలను పోలీసులతో కొట్టించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని మిల్స్ కాలనీ పోలీసు స్టేషన్ ఇన్‌స్పెక్టర్ జూపల్లి వెంకటరత్నం అకారణంగా కాంగ్రెస్ కార్యకర్తలను అర్ధరాత్రి పోలీసు స్టేషన్‌కు తీసుకువచ్చి కొట్టారని ఎమ్మెల్సీ సారయ్య వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝాకు ఫిర్యాదు చేశారు. యూత్ కాంగ్రెస్ ఎన్నిక ఫలితాలపై వాట్సాప్‌లో పోస్టు చేస్తే పోలీసులు కొట్టడం ఏమిటిని ప్రశ్నించారు. బాధితుడి పెండ్లి ఆదివారం ఉ న్నదని చెప్పినా వినకుండా అర్ధరాత్రి అకారణంగా కొ ట్టారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

# చెరిగిపోతుందా ఆ చరిత్ర?



హిమాలయ పర్వతాన్ని చూసినప్పుడు ప్రవరాఖ్యుని స్పందనను అల్లసాని పెద్దన 'అటజని కాంచె' పద్యంలో అద్భుతంగా వర్ణించారు. అలాగే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను చూసినప్పుడు కూడా అదే అనుభూతి కలుగుతుంది. ఎందుకంటే, ఆయన వ్యక్తిత్వం హిమాలయ శిఖరం అంతటి మహోన్నతమైనది. తెలంగాణ ప్రజల మనసులో కేసీఆర్ స్థానం అత్యున్నతమైనది. అంతేకానీ, ఎవరో వచ్చి చెరిపేస్తాం.. చింపేస్తామంటే చెరిగిపోయేది కాదు కేసీఆర్ చరిత్ర. హిమాలయాల్లో మంచు నిత్యం కరుగుతూనే ఉంటుంది. అంతమాత్రాన హిమాలయ పర్వతం మాయమవుతుందా? అట్లాగే కేసీఆర్ ఆనవాళ్లు కూడా చెరిగిపోవు. చెరిపేస్తామంటూ కొందరు చెలరేగిపోతున్నారంటే అది వారి మూర?త్వమే. కేసీఆర్ అనేక పుస్తకాలు చదవడమే కాదు, ఆయనే స్వయంగా తెలంగాణ రాష్ట్రానికి ఓ పుస్తకం అయ్యారు. ఆయనపై వందలాది మంది కవులు, రచయితలు వేలకొద్దీ పుస్తకాలు రాశారు. ఆయన చేసిన మంచి పనుల మీదా పుస్తకాలు అచ్చయ్యాయి. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో ఆయన విజన్‌ను ఎవరూ అందుకోలేరు. 'సన్ ఆఫ్ ది సాయిల్' అని గోసుల శ్రీనివాస్, 'తెలంగాణ వనమాలి' అని జూలూరు గౌరీశంకర్ వంటి రచయితలు రాసిన పుస్తకాలు తెలంగాణకు కేసీఆర్ సాధించిపెట్టిన కీర్తికి అంకితమిచ్చిన అతి చిన్న బహుమానాలు మాత్రమే. అంతేకాదు, తెలంగాణ బాగు కోసం కేసీఆర్ చేసిన కృషికి, సుపరిపాలనకు జ్వాలా నరసింహారావు అక్షర రూపమిచ్చారు. 'కేసీఆర్ ప్రగతి ప్రాంగణం' అని బొట్ల మహర్షి అద్భుతంగా వర్ణించారు. ఇక నెర్రెలిచ్చిన బీడులకు గోదావరి పరవళ్లు పెట్టిన తీరును శ్రీధర్‌రావు దేశ్‌పాండే 'కాళేశ్వరం ప్రాజెక్టు-తెలంగాణ ప్రగతి రథం' అంటూ ప్రపంచానికి చూపించారు. 'నాయకుడు.. ఒక సామాన్యుడి విజయ ప్రస్థానం' అంటూ మీడియా ఫ్యాక్టరీ ఆయనలోని నాయకత్వ లక్షణాలను, తెలంగాణ కోసం పోరాడిన విధానాన్ని అద్భుతంగా కండ్లకు కట్టింది. ఇవే కాదు, 'కేసీఆర్.. ది ఆర్ట్ ఆఫ్ పాలిటిక్స్' అంటూ చిమ్మని మనోహర్ ఒక అద్భుతాన్ని ఆవిష్కరించారు. వ్యక్తిగా, ఉద్యమకారుడిగా, వ్యూహకర్తగా, పాలనాదక్షుడిగా%ॆ% ఇలా కేసీఆర్‌లోని అన్ని కోణాలను కండ్లకు కట్టారు. కేసీఆర్‌పై పద్మశ్రీ శ్రీభాష్యం విజయసారథి సంస్కృతంలో పుస్తకం రాయడం విశేషం. కేసీఆర్ పేరిట ఇలా ఎన్నో, ఎన్నెన్నో పుస్తకాలు వచ్చాయి. కానీ, కేసీఆర్ పేరుందనే ఒకే ఒక్క కారణంతో బడి పిల్లలకు ఇవ్వాల్సిన లక్షల పుస్తకాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చింపివేయడం ఆయన కురచ బుద్ధికి నిదర్శనం. ఆ ఒక్క పుస్తకంలో కొన్ని పేజీలు చింపినంత మాత్రాన కేసీఆర్ పేరు కనిపించకుండా పోతుందా? ఆ బడి పిల్లల మనసుల్లో, వారి అమ్మానాన్నల హృదయాల్లో కేసీఆర్ వేసిన ముద్ర చెరిగిపోతుందా? బాగైన బడుల్లో.. దేశానికే గుర్తింపు తెచ్చిపెట్టిన గురుకులాల్లో కేసీఆర్ కనిపించకుండా ఉంటారా? పుస్తకాలు అందరూ చదువుతారు. కానీ, పుస్తకాలు కొందరే రాస్తారు. కానీ, పుస్తకమయ్యే వారు చాలా అరుదుగా ఉంటారు. వారు లెక్కలేనన్ని పుస్తకాలకు రచనా వస్తువు అవుతారు. లక్షలాది మెదళ్లకు పదును పెడతారు. భావితరాలకు బాట వేసినవారవుతారు. చరిత్రకారులుగా.. చరిత్ర సృష్టించినవారిగా చరిత్రలో నిలిచిపోతారు. అలాంటి అరుదైన, అద్భుతమైన మనీషి కేసీఆర్. కేసీఆర్ తన ప్రాణాలను పణంగా పెట్టి దీక్ష చేసినా.. సాన పట్టి తన మాటలను తూటాల్లా పేల్చినా.. అదంతా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం, తెలంగాణ బాగు కోసమే. ఆయన ఎన్నడూ తుపాకీ పట్టలేదు. కానీ, తూటాల్లాంటి తన మాటలతో, మిస్సైల్‌ను మించిన శక్తివంతమైన తన మేధస్సుతో ఢిల్లీని గడగడలాడించారు. ఢిల్లీ గద్దెపై ఉన్నవారికి ముచ్చెమటలు పట్టించారు. కేసీఆర్ అంటే అందరిలాంటి రాజకీయ నాయకుడు కాదు. ఉద్యమం వేరు.. రాజకీయం వేరు అన్న స్పష్టతతో పనిచేసిన పరిపక్వత కలిగిన అధినాయకుడు. ఉద్యమంలో ఆగ్రహాన్ని చూపించారు. స్వరాష్ట్రం ఏర్పాటయ్యాక అంతకుమించిన ప్రణాళికతో, ఆలోచనతో అభివృద్ధిలో తెలంగాణను పరుగులు పెట్టించారు. అసలు సమస్య ఎక్కడ ఉంది? దానికి పరిష్కారం ఏమిటనేది ఆలోచించారు. అందుకే, అనతికాలంలోనే కరెంటు కష్టాలు తీర్చారు. నీళ్ల గోస లేకుండా చేశారు. అందుకే, తెలంగాణ పచ్చబడింది. ఏటికేడు వరి దిగుబడిలో కొత్త రికార్డులు సృష్టిస్తున్నది. కాంగ్రెస్ సర్కార్ వలె అధికారంలోకి వచ్చీరాగానే పక్క పార్టీల నేతలపై కేసీఆర్ దాడులు చేయించలేదు. అక్రమ కేసులు బనాయించలేదు. ఏకంగా తన ప్రభుత్వాన్నే కూల్చేందుకు ఆంధ్రా తొత్తులతో కలిసి కొందరు కుట్రలు చేసినా చట్ట ప్రకారమే నడుచుకున్నారు తప్ప.. ఎక్కడా కక్షసాధింపులకు పాల్పడలేదు. చిల్లర మాటలు మాట్లాడలేదు. ఎందుకంటే, ఆయన ఆలోచనంతా తెలంగాణ గురించే. కేసీఆర్ వ్యక్తిత్వం, ఆలోచన, తపన ఏమిటనేది వాళ్లు, వీళ్లు కాదు.. స్వయంగా మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ తన పుస్తకంలో ప్రస్తావించారు. కేసీఆర్‌కు, ఇతర నాయకులకు తేడా ఏమిటో స్పష్టంగా ఆ పుస్తకంలో రాశారు. గతంలో యూపీఏ కూటమిలో టీఆర్ఎస్ పార్టీ చేరిన విషయం తెలిసిందే. అదే సమయంలో జేఎంఎం కూడా యూపీఏలో ఉన్నది. శిబూసోరెన్‌కు కేంద్ర మంత్రివర్గంలో స్థానం కల్పించారు. కానీ, తన పార్టీకి మరో మంత్రి పదవి ఇవ్వాలని ఆయన పట్టుబట్టారు. అదే సమయంలో ఏ శాఖ కావాలని కేసీఆర్‌ను ప్రణ బ్ అడిగారట. అప్పుడు ఆయన.. 'ప్రణబ్ జీ..! నా లక్ష్యం ఏమిటో మీకు తెలుసు. నాకు ప్రత్యేక తెలంగాణ కావాలి. ఏ శాఖను కేటాయించారనేది నాకు ముఖ్యం కాదు. మీరేది కేటాయించినా సమ్మతమే. కానీ, దయచేసి తెలంగాణ మాత్రం ఇవ్వండని కేసీఆర్ కోరారు' అని ప్రణబ్ తన పుస్తకం 1996-2012'లో ప్రస్తావించారు. ఇది కేసీఆర్ గొప్పతనానికి ఓ ప్రత్యక్ష ఉదాహరణ. ఉద్యమ జెండా ఎత్తిన నాటినుంచి నేటిదాకా.. ప్రతీ క్షణం, ప్రతీ రోజు తెలంగాణ బాగు కోసం, తెలంగాణ భవిత కోసం ఆలోచించిన మహోన్నత వ్యక్తి కేసీఆర్. అందుకే రాష్ట్ర సాధన ఉద్యమాన్ని దేశ స్వాతంత్ర్య పోరాటం లాగా కార్యదీక్షతో చేశారు. రాష్ట్ర సాధన దీక్షబూని ఆమరణ దీక్షకు దిగారు. రాదనుకున్న రాష్ట్రాన్ని సాధించి చూపెట్టారు. జరగదనుకున్న అభివృద్ధిని చేసి చూపించారు. మొత్తంగా తెలంగాణను ప్రపంచానికి సరికొత్తగా పరిచయం చేశారు. భారత స్వాతంత్ర్యోద్యమం అనగానే గాంధీ, నెహ్రూ, అంబేద్కర్, పటేల్, చంద్రశేఖర్ ఆజాద్, భగత్‌సింగ్ లాంటి మహనీయులు గుర్తుకువస్తారు. అలాగే తెలంగాణ అనగానే గుర్తొచ్చేవారిలో కేసీఆర్ ముందుంటారు. దీన్ని ఎవరూ మార్చలేరు.

# తెలంగాణ తల్లికి అవమానం





నాడు తెలంగాణ ఉద్యమంపై, ఉద్యమకారులపై తుపాకీ ఎక్కుపెట్టిన రేవంత్‌రెడ్డి నేడు తెలంగాణ ఆనవాళ్లపై, అస్తిత్వంపై, ఆత్మగౌరవంపై కర్కశంగా దాడి చేస్తున్నారు. పేనుకు పెత్తనం ఇస్తే నెత్తంతా కొరిగిందన్నట్టున్నది ప్రస్తుతం తెలంగాణ పరిస్థితి. తెలంగాణ ఉద్యమ సమయంలో మేధావులు ఎంతో మేధోమథనం చేసి సిరి సంపదలకు నెలవైన తెలంగాణ నేలకు తల్లి రూపాన్నిచ్చారు. ఆ తల్లి మెడలో కనకంబు మణిహారం, ఓ చేతిలో జొన్న కంకి, మరో చేతిలో తెలంగాణ సాంస్కృతిక చిహ్నమైన బతుకమ్మ, నెత్తిన బంగారు కిరీటం పెట్టి మన సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా, రాజసం ఉట్టిపడేలా, చూస్తేనే చేతులెత్తి మొక్కేలా తెలంగాణ తల్లిని ప్రతిష్ఠించారు. కానీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికార అహంతో ప్రస్తుత తెలంగాణ తల్లి విగ్రహాన్ని శక్తి హీనంగా, పేదరికం ఉట్టిపడేలా రూపొందించారు. పేద, మధ్యతరగతి, ధనిక వర్గాలనేవి దైవాధీనం. కానీ, మన తల్లి కలలో సైతం ఉన్నతంగానే ఉండాలని కోరుకుంటామన్న విషయాన్ని ఆయన మరిచారు. ఏ కొడుకైనా తన తల్లిని ఉన్నతంగా గౌరవంగా చూడాలనే కలలు గంటాడు. అందుకు తగ్గట్టుగా శ్రమ పడి తన తల్లికి ఆభరణాలు, పట్టువస్త్రాలు సమకూర్చుతాడు. కానీ, రేవంత్‌రెడ్డి తెలంగాణ తల్లి అంటే పేదరికానికి చిహ్నంగా ఉండాలన్న తీరులో రూపొందించారు. మన దేశంలోని 130 కోట్ల భారతీయులు కొలిచే భరతమాత సైతం నెత్తిన కిరీటంతో, ఆభరణాలతో, చేతిలో త్రిశూలంతో నిండుగా అమ్మతనం ఉట్టిపడే ఆహార్యంతో దర్శనమిస్తుంది. తెలుగు తల్లి కూడా అలాంటి ఆహార్యంతో ఉంటుంది. సంపద, శక్తి, సంస్కృతి తొణికిసలాడుతూ దర్శనమిచ్చే తెలంగాణ తల్లిని ముఖ్యమంత్రి పదవి చేపట్టగానే దొరల తల్లి, ఉన్నత వర్గాల తల్లి అంటూ అత్యంత హేయంగా మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి తన అక్కసును వెళ్లగక్కారు. అన్నట్టుగానే ఇప్పుడు ఆ తల్లి రూపాన్ని మార్చేసి పైశాచికానందాన్ని పొందుతున్నారు. బాధ్యత గల ముఖ్యమంత్రి పదవిలో ఉన్న రేవంత్‌రెడ్డి తెలుసుకోవాల్సిన విషయం ఏమంటే తెలంగాణ సమాజం సిరిసంపదలను లక్ష్మీదేవిగా, శక్తిని ఆదిపరాశక్తి దుర్గామాతగా కొలుస్తుంది. తెలంగాణ తల్లి చేతిలో ఉండే బతుకమ్మ సబ్బండ వర్గాలు కలిసిమెలిసి జీవించాలన్న సాంస్కృతిక సందేశం ఇచ్చే చిహ్నం. అడవిలో సహజంగా పెరిగే తీరొక్క పూలను తెచ్చి మన ఆడబిడ్డలు అందమైన బతుకమ్మగా పేరుస్తారు. వాటన్నింటినీ ఒకచోట పేర్చి అందమైన బతుకమ్మకు రూపం పోస్తారు. అంతటి విశిష్టత గల బతుకమ్మను తెలంగాణ తల్లి చేతిలోంచి మాయం చేయడం తెలంగాణ అస్తిత్వాన్ని కనుమరుగు చేసే ప్రయత్నమనే చెప్పాలి. తల్లి ఏ రూపాన ఉన్నా తల్లే. కానీ, రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి ఒక చేతిలో వరి, మొక్కజొన్న పంటను పెట్టి, మరో చేతిని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల చిహ్నమైన హస్తం గుర్తుగా ప్రచారం కోసం ఉంచినట్టు రూపొందించారు. కొత్తగా కచేరీలో చేరిన వాడికి దీర్ఘాలు ఎక్కువ అన్నట్టు కాంగ్రెస్ ఆనవాళ్లను పదిలపర్చడం కోసం రేవంత్‌రెడ్డి పడుతున్న ఆరాటం కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నది.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తెలంగాణ సంస్కృతిపై, ఆత్మగౌరవంపై రేవంత్‌రెడ్డి వరుసగా దాడులు చేస్తూనే ఉన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ ప్రతీకలైన కాకతీయ కళాతోరణాన్ని, హైదరాబాద్‌కు మకుటం లాంటి చార్మినార్‌ను తెలంగాణ అధికారిక చిహ్నం నుంచి తొలగించేందుకు ప్రయత్నించి భంగపడ్డారు. ఉద్యమ సమయంలో మార్మోగిన 'జయ జయహే తెలంగాణ' గీతానికి సమకూర్చిన సంగీతాన్ని మార్చారు. ఆ గేయం ఇప్పుడు సినీ పాట తరహాలో ఉన్నదని పలువురు మేధావులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్ఠించడం కోసం కేటాయించిన స్థలంలో రాష్ట్రంతో ఎలాంటి సంబంధం లేని రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ప్రతిష్ఠించడం అత్యంత హేయనీయం. పద్నాలుగేండ్లు అహరహం పోరాడి తెలంగాణ ఉద్యమాన్ని ముందుండి నడిపిన మహా మనీషి కేసీఆర్. అంతేకాదు, రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా పదేండ్లు పనిచేసి తెలంగాణను అన్ని రంగాల్లో అగ్రపథాన నిలిపిన మహనీయుడు. అలాంటి మహోన్నత వ్యక్తి ఆనవాళ్లు లేకుండా చేస్తానని తరచూ గొప్పలకు పోతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అందుకోసం అనేక రకాలుగా ప్రయత్నిస్తున్నాడు. అందులో భాగంగానే తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీసేందుకు అనేక తంటాలు పడుతూ అక్కసును వెళ్లగక్కుతున్నారు. ఆఖరికి తన అధికారాన్ని చాటుకోవడానికి అమ్మ రూపంపై కూడా దాడికి తెగబడుతున్నారు. నాలుగు కోట్ల ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అయిన తెలంగాణ రాష్ట్రాన్ని ఆగమాగం చేస్తూ రేవంత్‌రెడ్డి తన కురచ బుద్ధిని ప్రదర్శిస్తున్నారు. తల్లి రూపాన్ని మార్చడమంటే అది తెలంగాణ అమరవీరులకు జరిగిన అవమానంగానే భావించాలి. ఇలాంటి చిల్లర చేష్టలతో రాష్ట్రాన్ని పాలిస్తే తెలంగాణ చరిత్రలో రేవంత్‌రెడ్డి సాంస్కృతిక విధ్వంసకారుడిగా మిగిలిపోవడం ఖాయం. నాలుగేండ్ల తర్వాత మళ్లీ తెలంగాణ బిడ్డల పేగుబంధమైన బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే మన తెలంగాణ తల్లిని మనం అంగరంగ వైభవంగా పునఃప్రతిష్ఠించుకోవాలని ప్రతినబూనుదాం. జై తెలంగాణ!!

# దూకుడు తగ్గించాల్సిందే!



ఈకాలం పిల్లల్లో దూకుడు స్వభావం పెరుగుతున్నది. పెంపకంలో లోపం, తల్లిదండ్రుల గారాబమే ఇందుకు కారణంగా కనిపిస్తున్నది. అయితే, వారిని అదుపులో పెట్టడానికి అరవడం, తిట్టడం, కొట్టడం చేస్తే.. మరీ మొండిగా తయారయ్యే ప్రమాదం ఉంది. అది వాళ్ల ఎదుగుదల మీదా ప్రభావం చూపుతుంది. కాబట్టి.. పిల్లల్లో దూకుడు స్వభావాన్ని తగ్గించాలంటే, వారిని కాస్త నెమ్మదిగానే దగ్గరికి తీసుకోవాలి. అదెలాగంటే..

**ప్రశాంతతే ప్రధానం:** కొందరు పిల్లల్లో కోపం, విసుగు, అసహనం ఎక్కువగా ఉంటాయి. అలాంటివారితో ఎలాంటి సందర్భాల్లోనైనా ప్రశాంతంగానే వ్యవహరించాలి. వారు ఏదైనా తప్పుచేస్తే.. అందరిముందూ కోప్పడకుండా ప్రశాంతంగా వారిని దగ్గరికి తీసుకోవాలి. మీ భావోద్వేగాలు నియంత్రణలోనే ఉన్నాయని పిల్లలకు తెలిసేలా వ్యవహరించాలి. అప్పుడే పరిస్థితి తీవ్రతరం కాకుండా ఉంటుంది.

**భావోద్వేగాలతో బంధం:** పిల్లల్లో ప్రతికూల భావోద్వేగాలు ఉన్నప్పుడే.. వారిలో దూకుడు, నిరాశ, కోపం అనేవి పెరుగుతాయి. అలాంటి సమయంలో కొందరు తీవ్రమైన ఒత్తిడికి గురవుతారు. కాబట్టి.. మీ పిల్లలు తీవ్రమైన భావోద్వేగాలకు గురైనప్పుడు వారికి మద్దతుగా నిలవాలి. వాళ్ల ఫీలింగ్స్‌ను అర్థం చేసుకోవాలి. వారి భావాలను నిర్భయంగా పంచుకోవడానికి కావాల్సిన వాతావరణాన్ని కల్పించాలి. ఏదైనా విషయంలో వారు కలత చెందినట్లు అనిపిస్తే.. వారు ప్రశాంతంగా మారడానికి తగిన సమయం ఇవ్వాలి. వారిని కాసేపు అలా ఒంటరిగా వదిలేయాలి.

**స్నేహ హస్తం:** పిల్లలతో కఠినంగా ఉండకుండా.. స్నేహితులుగా మెలగండి. వారితో సరదాగా సమయం గడపడం వల్ల పిల్లల మనసులో ఉండే సంకోచాలు దూరమైపోతాయి. స్కూల్ నుంచి రాగానే హోమ్‌వర్క్ చేయమంటూ విసిగించకుండా.. స్కూల్‌లో సమయాన్ని ఎలా గడిపారో తెలుసుకోండి. దాంతో వాళ్లు మీకు మరింత దగ్గరవుతారు.

**దృష్టిని మళ్లించాల్సిందే:** కొన్నిసార్లు పిల్లల దృష్టిని మళ్లించడం కూడా వారిని కూల్ చేస్తుంది. పిల్లలు దూకుడు స్వభావాన్ని మార్చుకునేందుకు ప్రయత్నిస్తూ ఉంటే.. వారికి సపోర్ట్ చేయాలి. ఇవన్నీ కాకుండా, పరిస్థితి మరీ చేయి దాటిపోతున్నట్లు అనిపిస్తే.. చైల్డ్ సైకాలజిస్ట్ లేదా థెరపిస్ట్‌ని కలవడం మంచిది.

# ఇల్లు కొనుగోలు చేసేటప్పుడు ఈ సర్టిఫికెట్ చాలా ముఖ్యం.. అదేంటో తెలుసా?



నాన్-ఎన్కంబరెన్స్ సర్టిఫికేట్ పొందడానికి మీరు తహసీల్ కార్యాలయానికి వెళ్లి ఒక ఫారమ్ నింపాలి. ఈ ఫారమ్‌పై రెండు రూపాయల నాన్-జ్యుడీషియల్ స్టాంప్ కూడా ఉంటుంది. ఫారమ్ లో సర్టిఫికేట్ కోరడానికి గల కారణం, మీ చిరునామా రుజువు ధ ృవీకరించిన.. ఇల్లు కొనడం సామాన్యులకు ఒక కల లాంటిది. నేటి ద్రవ్యోల్బణం పెరుగుతున్న నేపథ్యంలో చాలా మంది ఇల్లు కొనడానికి రుణాలు తీసుకోవలసి వస్తుంది. మీరు ఇల్లు కూడా కొంటుంటే బిల్డర్ నుండి పొందవలసిన ముఖ్యమైన పత్రాల గురించి మీరు తెలుసుకోవాలి. ఆస్తిలో పెట్టుబడి చాలా ముఖ్యమైనది. అందుకే ఈ ప్రక్రియలో చేసే ఏదైనా పొరపాటు భవిష్యత్తులో గణనీయమైన సమస్యలను కలిగిస్తుంది. అటువంటి పరిస్థితిలో కొనుగోలుదారు ఆస్తి పత్రాలను తనిఖీ చేసేటప్పుడు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం. అలాంటి ఒక పత్రం నాన్-ఎన్‌కంబరెన్స్ సర్టిఫికేట్. ఇది ఆస్తి రిజిస్ట్రీ, మ్యుటేషన్ పత్రాల వలె ముఖ్యమైనది.

### ఈ సర్టిఫికెట్ ఎందుకు అవసరం?

ఏదైనా ఆస్తిని కొనుగోలు చేయడానికి రిజిస్ట్రేషన్ పత్రాలు, మ్యుటేషన్ పత్రాలు ఎంత ముఖ్యమో, నాన్-కంబరెన్స్ సర్టిఫికేట్ కూడా అంతే ముఖ్యమైనదని నిపుణులు అంటున్నారు. ఢిల్లీ, ముంబై వంటి ప్రధాన నగరాల్లోని కొనుగోలుదారులకు ఇది మరింత కీలకం. అందువల్ల బిల్డర్ నుండి ఇల్లు కొనుగోలు చేసేటప్పుడు నాన్-కంబరెన్స్ సర్టిఫికేట్ పొందాలని నిర్ధారించుకోండి. బిల్డర్ నుండి ఇల్లు కొనుగోలు చేసేటప్పుడు ఆస్తికి నాన్-కంబరెన్స్ సర్టిఫికేట్ పొందండి.

### నాన్-ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్ అంటే ఏంటి?

ఎన్ కంబరెన్స్ సర్టిఫికెట్ అనేది మీ ఆస్తికి సంబంధించిన అన్ని ఆర్థిక లావాదేవీల వివరాలను కలిగి ఉన్న రికార్డు. నాన్-ఎన్ కంబరెన్స్ సర్టిఫికెట్ అనేది మీ ఆస్తిపై ఎటువంటి రిజిస్టర్డ్ ఎన్ కంబరెన్స్‌లు లేవని ప్రకటించే చట్టపరమైన పత్రం. మీరు మీ గ ృహ రుణాన్ని తిరిగి చెల్లించిన తర్వాత మీ ఎన్ కంబరెన్స్ సర్టిఫికెట్ అన్ని తిరిగి చెల్లింపు వివరాలను తెలియజేస్తుంది. నాన్-ఎన్ కంబరెన్స్ సర్టిఫికెట్ సాధారణంగా ఆస్తికి సంబంధించిన 12 సంవత్సరాల లావాదేవీ సమాచారాన్ని కలిగి ఉంటుంది. అంటే ఇది ఆస్తి మొత్తం చరిత్రను కలిగి ఉంటుంది. దానిని ఎవరు కొనుగోలు చేశారు? ఎవరు విక్రయించారు? దాని విలువ, దానిపై ఏవైనా రుణాలు ఉన్నాయా అనే దానితో సహా వివవరాలు ఉంటాయి.

### సర్టిఫికెట్ ఎక్కడ పొందాలి?

ప్రచురితమైన ఒక నివేదిక ప్రకారం, నాన్-ఎన్కంబరెన్స్ సర్టిఫికేట్ పొందడానికి మీరు తహసీల్ కార్యాలయానికి వెళ్లి ఒక ఫారమ్ నింపాలి. ఈ ఫారమ్‌పై రెండు రూపాయల నాన్-జ్యుడీషియల్ స్టాంప్ కూడా ఉంటుంది. ఫారమ్ లో సర్టిఫికేట్ కోరడానికి గల కారణం, మీ చిరునామా రుజువు ధ ృవీకరించిన కాపీ కూడా ఉండాలి. ఫారమ్ లో సర్వే నంబర్, స్థానం, ఆస్తికి సంబంధించిన ఇతర వివరాలు ఉండాలి. దరఖాస్తును పూర్తి చేసిన తర్వాత దానిని సబ్-రిజిస్ట్రార్ కార్యాలయానికి సమర్పించండి. మీకు 20 నుండి 30 రోజుల్లో సర్టిఫికేట్ అందుతుంది.

# 4 రోజులుగా పెరుగుతున్న పతంజలి ఫుడ్స్ షేర్లు.. ఇన్వెస్టర్లకు రూ.3900 కోట్ల లాభం


కంపెనీ షేర్లు వరుసగా నాలుగు రోజులుగా పెరుగుతూనే ఉన్నాయి. డిసెంబర్ 15వ తేదీ సోమవారం నుండి కంపెనీ షేర్లు క్రమంగా పెరుగుతున్నాయి. డేటా ప్రకారం.. కంపెనీ షేర్లు డిసెంబర్ 15వ తేదీన రూ.531.20 వద్ద ముగిశాయి.. పతంజలి ఫుడ్స్ షేర్లు తిరిగి మునుపటి ఊపును పొందినట్లు కనిపిస్తోంది. డిసెంబర్ 15 నుండి కంపెనీ షేర్లు దాదాపు 7% లాభపడ్డాయి. దీని వలన పెట్టుబడిదారులకు దాదాపు రూ.3,900 కోట్ల లాభాలు వచ్చాయి. ముఖ్యంగా ఈ పెరుగుదల మరోసారి కంపెనీ విలువను రూ.61,000 కోట్లకు పెంచింది. ఈరోజు శుక్రవారం ట్రేడింగ్ సెషన్‌లో పతంజలి ఫుడ్స్ షేర్లు 2.75% వరకు పెరిగాయి. పతంజలి ఫుడ్స్ గురించి స్టాక్ మార్కెట్ డేటా ఏం చెబుతుందో తెలుసుకుందాం.

### షేర్లలో పెరుగుదల:

వారంలోని చివరి ట్రేడింగ్ రోజున పతంజలి షేర్లు గణనీయమైన పెరుగుదలను చూస్తున్నాయి. మధ్యాహ్నం 12:50 గంటలకు కంపెనీ షేర్లు 1.20 శాతం పెరిగి రూ.558.30 వద్ద ట్రేడవుతున్నాయి. ట్రేడింగ్ సెషన్‌లో కంపెనీ షేర్లు 2.75 శాతం పెరిగి రూ.566.85కి చేరుకున్నాయి. కంపెనీ షేర్లు రూ.555.65 వద్ద ప్రారంభమయ్యాయి. అయితే అంతకుముందు రోజు అవి రూ.551.70 వద్ద ముగిశాయి. శుక్రవారం కంపెనీ షేర్లు 52 వారాల కనిష్ట స్థాయి నుండి 13 శాతానికి పైగా పెరిగాయి. ఈ వారం ప్రారంభంలో కంపెనీ షేర్లు గతంలో రూ.500 వద్ద 52 వారాల కనిష్ట స్థాయికి చేరుకున్నాయి. దీని తరువాత కంపెనీ షేర్లు గణనీయమైన పెరుగుదలను చూశాయి.

### వరుసగా 4 రోజుల్లో..

కంపెనీ షేర్లు వరుసగా నాలుగు రోజులుగా పెరుగుతూనే




ఉన్నాయి. డిసెంబర్ 15వ తేదీ సోమవారం నుండి కంపెనీ షేర్లు క్రమంగా పెరుగుతున్నాయి. డేటా ప్రకారం.. కంపెనీ షేర్లు డిసెంబర్ 15వ తేదీన రూ.531.20 వద్ద ముగిశాయి. డిసెంబర్ 19న రూ.566.85కి పెరిగాయి. అంటే కంపెనీ షేర్లు దాదాపు 7 శాతం లాభపడ్డాయి. అయితే ఒక నెలలో కంపెనీ షేర్లు 4 శాతానికి పైగా పడిపోయాయి. గత ఆరు నెలల్లో కంపెనీ షేర్లు 2 శాతానికి పైగా పెరిగాయి. గత ఐదు సంవత్సరాలలో కంపెనీ దాదాపు 61 శాతం పెట్టుబడిదారులకు తిరిగి ఇచ్చింది. వరుసగా నాలుగు రోజులు లాభాలు నమోదు చేయడంతో కంపెనీ వాల్యుయేషన్ గణనీయంగా పెరిగింది. డిసెంబర్ 15న కంపెనీ వాల్యుయేషన్ రూ.57,785.44 కోట్లుగా ఉందని, డిసెంబర్ 19న ట్రేడింగ్ సెషన్‌లో రూ.61,663.54 కోట్లకు చేరుకుందని డేటా చూపిస్తుంది. అంటే ఈ కాలంలో కంపెనీ వాల్యుయేషన్ లేదా పెట్టుబడిదారుల లాభాలు రూ.3,878.1 కోట్లు పెరిగాయి. కంపెనీ క్రమంగా పెరుగుతోంది. రాబోయే రోజుల్లో కంపెనీ షేర్లు మరిన్ని లాభాలను చూడవచ్చని నిపుణులు భావిస్తున్నారు.

# బహుమతిగా రూ.80 లక్షలు తీసుకున్నందుకు పన్ను చెల్లించాలా? కోల్‌కతా బెంచ్ కీలక తీర్పు!





తన బ్యాంకు ఖాతాలో జరిగిన పెద్ద లావాదేవీలకు అవసరమైన పత్రాలను ఆయన సమర్పించారు. అయితే, శాఖ సంత ృప్తి చెందలేదు. అతని కేసును సెక్షన్ 148 కింద తిరిగి అంచనా వేయడానికి ఎంపిక చేశారు. డాక్టర్ చౌదరి మరో ఐటీఆర్ దాఖలు.. ఆదాయపు పన్ను అప్పీలేట్ ట్రిబ్యునల్ కోల్‌కతా బెంచ్ ఒక బహుమతి కేసులో ఒక ముఖ్యమైన తీర్పును జారీ చేసింది. ఈ కేసులో నివాసి అయిన డాక్టర్ చౌదరి తన బావమరిది నుండి రూ.80 లక్షల బహుమతిని అందుకున్నాడు. ఆదాయపు పన్ను శాఖ ఈ మొత్తాన్ని ఆదాయంగా పన్ను విధించడానికి ప్రయత్నించింది. కానీ బంధువుల నుండి అందుకున్న బహుమతులపై పన్ను విధించలేరని ITAT (Income Tax Appellate Tribunal ) కోల్‌కతా స్పష్టం చేసింది. తన ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు చేశారు. మొత్తం ఆదాయం రూ.20 లక్షలు. రూ.5.5 లక్షల పన్నును చూపించారు. అయితే అతని బ్యాంకు ఖాతాలో కొన్ని పెద్ద లావాదేవీలను గమనించిన తర్వాత ఆదాయపు పన్ను శాఖ వివరణ కోరింది. అతనికి సెక్షన్ 131 కింద నోటీసు అందింది. తరువాత డాక్టర్ చౌదరికి సెక్షన్ 133(6) కింద మరో నోటీసు వచ్చింది. తన బ్యాంకు ఖాతాలో జరిగిన పెద్ద లావాదేవీలకు అవసరమైన పత్రాలను ఆయన సమర్పించారు. అయితే, శాఖ సంత ృప్తి చెందలేదు. అతని కేసును సెక్షన్ 148 కింద తిరిగి అంచనా వేయడానికి ఎంపిక చేశారు. డాక్టర్ చౌదరి మరో ఐటీఆర్ దాఖలు చేయాల్సి వచ్చింది. సెక్షన్ 142(1) కింద ఆయనకు నోటీసు కూడా అందింది. దానికి ఆయన స్పందించారు. అయినప్పటికీ డాక్టర్ చౌదరి ప్రతిస్పందనతో పన్ను అధికారి సంత ృప్తి చెందలేదు. అలాగే సెక్షన్ 147 కింద సెక్షన్ 143(3) తో కలిపి అసెస్‌మెంట్ ఆర్డర్ జారీ చేశారు. ఈ క్రమంలో పన్ను అధికారి డాక్టర్ చౌదరి మొత్తం ఆదాయాన్ని రూ.1.5 కోట్లు 1.5 మిలియన్లు)గా అంచనా వేసి రూ.6.9 మిలియన్లు 6.9 మిలియన్లు) పన్ను డిమాండ్ విధించారు. ఈ అసెస్‌మెంట్ ఆర్డర్‌తో బాధపడిన డాక్టర్ చౌదరి కి అప్పీల్ చేసుకున్నారు. అన్ని ఆధారాలు, ఆదేశాలు, డాక్టర్ చౌదరి వాదనలను జాగ్రత్తగా పరిశీలించింది. డాక్టర్ చౌదరి అప్పీల్‌ను ఆయన పాక్షికంగా అంగీకరించారు. కానీ రూ.5.5 మిలియన్ల గిఫ్ట్ డీడ్‌కి సంబంధించిన ఒక సమస్యను తోసిపుచ్చారు. తదనంతరం డాక్టర్ చౌదరి కోల్‌కతాలోని లో అప్పీల్ దాఖలు చేసి నవంబర్ 4, 2025న కేసులో గెలిచారు. తన నిర?యంలో కోల్‌కతా, సెక్షన్ 56(2) ప్రకారం బావమరిది బంధువు నిర్దిష్ట వర్గంలోకి వస్తుందని స్పష్టం చేసింది. అందువల్ల అటువంటి బంధువు నుండి అందుకున్న ఏదైనా బహుమతి అతని మొత్తం ఆదాయంలో భాగంగా లెక్కించవద్దని స్పష్టం చేసింది.

## లాంగ్ డ్రైవ్‌లో నిద్ర వస్తుందా? రూ. 99 కడితే చాలు..

# హైవేలో పక్కనే ఆపేసి ఇలా ఒక కునుకు తీయండి!

లాంగ్ డ్రైవ్ చేస్తున్న వాళ్లకి మధ్యలో పవర్ న్యాప్ తీసుకోవడం అనేది ఒక పెద్ద సమస్య. హైవేలో అక్కడక్కడ వచ్చే హోటల్స్ లో రూమ్స్ తీసుకోవాలంటే చాలా ఖరీదు. లేదా కారులోనే కాసేపు పడుకుందామంటే కాళ్లు చాపుకోలేము. అదే.. లాంగ్ డ్రైవ్ చేసే వాళ్ళకి మధ్యలో కులికిపాట్లు కామన్ ప్రాబ్లం. ఇవి చాలా డేంజర్ కూడా. నిద్ర సమస్య వల్ల సగం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. కనీసం ఐదు నుంచి ఆరు గంటలు డ్రైవ్ చేస్తున్నప్పుడు కనీసం అరగంట అయిన గ్యాప్ ఇవ్వాలని నిపుణులు కూడా చెబుతుంటారు. అవసరమైతే ఓ అరగంట పవర్ మ్యాప్ తీసుకోవడం వల్ల ప్రమాదాల్ని 99 శాతం తగ్గించవచ్చు. అయితే లాంగ్ డ్రైవ్ చేస్తున్న వాళ్లకి మధ్యలో పవర్ న్యాప్ తీసుకోవడం అనేది ఒక పెద్ద సమస్య. హైవేలో అక్కడక్కడ వచ్చే హోటల్స్ లో రూమ్స్ తీసుకోవాలంటే చాలా ఖరీదు. లేదా కారులోనే కాసేపు పడుకుందామంటే కాళ్లు చాపుకోలేము. అదే సీట్లో ఇరుక్క సర్దుకుని పడుకోవాల్సి వస్తుంది. దీంతో బాడీపెయిన్స్ ఇంకా పెరిగే అవకాశం ఉంటుంది. వీటన్నిటికీ ఒక చిన్న ఐడియా తో చెక్ పెట్టారు పవర్ నాప్ డాట్ కామ్ అనే కంపెనీ. హైవేలో చిన్న చిన్న కంటైనర్లను ఏర్పాటు చేశారు. ఇందులో ఏసీ, మంచి బెడ్స్, కప్పుకోవడానికి దుప్పట్లు అన్నీ ఉంటాయి. getpow-ernap.comఅనే వెబ్‌సైట్‌లో మీరు ఏ హైవే లో వెళ్తున్నారో ఎంటర్ చేస్తే దగ్గరలో ఉన్న పవర్ నాప్ కంటైనర్ మీకు చూపిస్తుంది. గంటసేపు మీరు ఈ కంటైనర్‌లో పడుకోవాలంటే కేవలం 99 రూపాయలు కడితే చాలు. ఆన్ లైన్ లో




పేమెంట్ చేసిన వెంటనే మీకు పాస్ కోడ్ వస్తుంది. అది కంటైనర్ కున్న నెంబర్ లాకింగ్ లో ఎంటర్ చేస్తే డోర్ ఓపెన్ అవుతుంది. గంటపాటు మీరు హ్యాపీగా నిద్రపోవచ్చు. ఒక్క కంటైనర్‌లో ఆరుగురు నిద్రపోయే అవకాశం ఉంటుంది. మొత్తం కంటైనర్ గంట పాటు బుక్ చేసుకోవాలనుకుంటే కేవలం 399 చెల్లిస్తే సరిపోతుంది. ఇప్పటికే విజయవాడ, వైజాగ్, చెన్నై ఇలాంటి లాంగెస్ట్ హైవేలో ఈ కంటైనర్లను ఏర్పాటు చేశారు. త్వరలో దేశవ్యాప్తంగా ఇలాంటివి ఏర్పాటు చేయనుంది కంపెనీ.

# మీరు వరిని పండిస్తున్నారా? వీటిని కూడా పెంచండి.. రెండింతల లాభం!



ఈ రెండింటి పెంపకం ఒకే భూమి నుండి రెండు ఆదాయాలను ఉత్పత్తి చేస్తాయి. ఇంకా పీతలు దోమలు, ఇతర తెగుళ్ళను తింటాయి. పురుగుమందుల అవసరాన్ని తగ్గిస్తాయి. ఇంకా పీతల పెంపకం వ్యవసాయ భూమి నీటిని ఉపయోగిస్తుంది. ప్రత్యేక చెరువుల అవసరాన్ని తొలగిస్తుంది. ఇంకా.. భారతీయ రైతులు సాంప్రదాయకంగా వరిని పండిస్తున్నారు. కానీ మారుతున్న కాలం, మార్కెట్ డిమాండ్ల ద ృష్ట్యా, వ్యవసాయంలో మార్పు అవసరం అయింది. నేడు రైతుల ఆదాయాన్ని పెంచే, స్థిరమైన వ్యవసాయాన్ని నిర్ధారించే ఒక నమూనా అవసరం. ఈ దిశలో వరితో పాటు పీతల పెంపకం ఒక కొత్త రకమైన పెంపకంతో కూడిన వ్యాపారమే. ఈ పీతల పెంపకం అనేది వరిపంటలో భాగంగా ఉంటుంది. అటు వరి పెంపకంతో పాటు పీతల పెంపకం కూడా జరుగుతుంది. ఈ విధంగా రెండింటి ద్వారా లాభాలు పొందవచ్చు. వరి పొలంలో ఉన్న నీటిని పీతలను పెంచడానికి ఉపయోగించవచ్చు. ఇది ఖర్చులను కూడా తగ్గిస్తుంది.

# కేవలం రూ.1748 రీఛార్జ్‌తో 336 రోజుల వ్యాలిడిటీ.. జియోలో సూపర్ ప్లాన్




రిలయన్స్ జియోలో రకరకాల మొబైల్ రీఛార్జ్ ప్లాన్స్ అందుబాటులో ఉన్నాయి. తక్కువ ధరల్లో ఎక్కువ వ్యాలిడిటీ ఇచ్చే ప్లాన్స్ కూడా ఉన్నాయి. అయితే కేవలం 1748 రూపాయలతో ఏకంగా 336 రోజుల వ్యాలిడిటీ అందించే ప్లాన్ ఉంది. మరి ప్రయోజనాలు ఏంటో తెలుసుకుందాం.. మీకు జియో ప్రీపెయిడ్ సిమ్ ఉంటే ఏ ప్లాన్ తక్కువ ధరకు ఎక్కువ చెల్లుబాటును అందిస్తుందో తెలుసుకోవడం ముఖ్యం. 336 రోజుల చెల్లుబాటును అందించే సరసమైన ప్లాన్ గురించి తెలుసుకుందాం. అది కేవలం రూ.1748కి. ఈ ప్లాన్‌తో మీరు పొందే ప్రయోజనాలను తెలుసుకుందాం. మీకు డేటా అవసరం లేకుండా కేవలం కాలింగ్ ప్లాన్ మాత్రమే కావాలనుకుంటే ఈ రూ.1748 ప్లాన్ అనుకూలంగా ఉండవచ్చు. చాలా మంది తమ తల్లిదండ్రుల కోసం ఈ ప్లాన్‌ను ఎంచుకుంటున్నారు. ఎందుకంటే వారికి ఇంట్లో ఉంటుంది. ఎందుకంటే వారి డేటా అవసరాలను తీర్చగలదు. అయితే ఈ సరసమైన ప్లాన్ కాలింగ్ సదుపాయాలు ఉంటాయి.

# చదివింది 8.. చిన్న కిరాణా షాపుతో ప్రారంభించి నేడు రూ.8000 కోట్లకు.. దుబాయ్‌లోని బుర్జ్ ఖలీఫాలో నివాసం!



15 సంవత్సరాల వయస్సులో పాఠశాల నుండి బయటకు వచ్చిన తర్వాత అతను తన తల్లి ఇచ్చిన 50,000 రూపాయలతో ఒక చిన్న కిరాణా దుకాణాన్ని ప్రారంభించాడు. అయితే సుమారు 80,000 రూపాయల మొత్తం పెట్టుబడి ఉన్నప్పటికీ వ్యాపారం రెండేళ్లలోనే.. సతీష్ సన్వాల్ కథ ఒక సినిమా స్క్రిప్ట్ లాంటిది. మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్ వీధుల నుండి అతను ప్రపంచంలోనే ఎత్తైన భవనం బుర్జ్ ఖలీఫాలో నివసించడానికి ప్రయాణించాడు. అతను ఎనిమిదో తరగతి వరకు మాత్రమే చదువుకున్నాడు. 15 సంవత్సరాల వయస్సులో సతీష్ 50,000 రూపాయలతో కిరాణా దుకాణాన్ని ప్రారంభించాడు. అయితే, అతను అక్కడ విజయం సాధించలేకపోయాడు. విధి అతన్ని దుబాయ్‌కు తీసుకెళ్లింది. అక్కడ అతని సంపద పెరిగింది. అతని %ూచీూశ% హోల్డింగ్స్ గ్రూప్ దుబాయ్‌లోని రియల్ ఎస్టేట్, స్టాక్ మార్కెట్లలో ఆధిపత్యం చెలాయిస్తుంది. నేడు అతను 8,000 కోట్ల రూపాయల విలువైన సామ్రాజ్యాన్ని కలిగి ఉన్నాడు. సతీష్ సన్వాల్ విజయ ప్రయాణం గురించి తెలుసుకుందాం.

### 15 సంవత్సరాల వయసులో..

సతీష్ సన్వాల్ వ్యవస్థాపక ప్రయాణం మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో ప్రారంభమైంది. 15 సంవత్సరాల వయస్సులో పాఠశాల నుండి బయటకు వచ్చిన తర్వాత అతను తన తల్లి ఇచ్చిన 50,000 రూపాయలతో ఒక చిన్న కిరాణా దుకాణాన్ని ప్రారంభించాడు. అయితే సుమారు 80,000 రూపాయల మొత్తం పెట్టుబడి ఉన్నప్పటికీ వ్యాపారం రెండేళ్లలోనే కుప్పకూలింది. ఈ ప్రారంభ వైఫల్యం అతన్ని ఆపలేదు. బదులుగా పెద్దది సాధించడానికి నేర్పింది. 20 సంవత్సరాల వయస్సులో అతను పెద్ద రిస్క్ తీసుకున్నాడు. అలాగే పరిమిత వనరులతో అవకాశాల కోసం దుబాయ్‌కు వెళ్లాడు.

# బిగ్ అప్‌డేట్.. ఇక మొబైల్‌లో చూపించే రైల్వే టికెట్లు చెల్లవు.. రైల్వే కీలక నిర?యం



ప్రయాణికుల టికెట్లను తనిఖీ చేస్తున్న సమయంలో టికెట్ ఇన్స్పెక్టర్ కు టిక్కెట్లపై అనుమానం వచ్చింది. తరువాత టిక్కెట్లను పరిశీలించినప్పుడు అన్ని టిక్కెట్లు ఏఐ ఉపయోగించి రూపొందించినట్లు వెల్లడైంది. ఈ సంఘటన తర్వాత రైళ్లలో రిజర్వ్ చేయని కంపార్ట్‌మెంట్లలో.. ఎరుగుతున్న డిజిటల్ మోసాన్ని అరికట్టే లక్ష్యంతో నిర?యాత్మక చర్యలో భాగంగా రిజర్వ్ చేయని టిక్కెట్లను ఎలా ధ ృవీకరించాలో గణనీయంగా మార్చే కొత్త నియమాన్ని భారత రైల్వే ప్రవేశపెట్టింది. ఇటీవలి అప్‌డేట్‌లో భాగంగా ప్రయాణికులు ఇకపై తమ ఫోన్‌లలో రిజర్వ్ చేయని టిక్కెట్లను చూపించడంపై మాత్రమే ఆధారపడకూడదని భారతీయ రైల్వేలు ఒక నియమాన్ని రూపొందించాయి. బదులుగా, టికెట్ భౌతిక ప్రింటౌట్ ఇప్పుడు తప్పనిసరి. టెక్నాలజీ దుర్వినియోగం ద్వారా దోపిడీకి గురవుతున్న లొసుగులను మూసివేయడం లక్ష్యంగా పెట్టుకున్న ఒక అడుగు. భారత రైల్వేలు చేసిన కొత్త టికెటింగ్ నిబంధనల మార్పుల గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యం. అయితే రైళ్లలో రిజర్వ్ చేయని కంపార్ట్‌మెంట్లలో ప్రయాణించే ప్రయాణికులు తమ మొబైల్ ఫోన్‌లలో రైలు టిక్కెట్లను డౌన్‌లోడ్ చేసుకుని ప్రయాణించడానికి ఈ సౌకర్యం అమలులో ఉంది. ఇది టికెట్ కౌంటర్ల వద్ద ఎక్కువసేపు వేచి ఉండటాన్ని నివారించింది. రైల్వే స్టేషన్‌కు తొందరపడి వచ్చే ప్రయాణికులకు చాలా ఉపయోగకరంగా ఉంది. అయితే భారతీయ రైల్వేలు ఇప్పుడు ఈ విధానాన్ని నిషేధించాయి. అంటే, రిజర్వ్ చేయని కంపార్ట్‌మెంట్లలో ప్రయాణించే ప్రయాణికులు తమ రైలు టిక్కెట్ల ఫోటోకాపీని తీసుకొని రైలులో ప్రయాణించాలని భారతీయ రైల్వేలు సూచించాయి. ఈ ఆకస్మిక నిర?యం ఎందుకు తీసుకున్నారో తెలుసుకుందాం. దేశంలో పెరుగుతున్న డిజిటల్ మోసాలను అరికట్టడానికి భారత రైల్వే ఈ కొత్త నియమాన్ని ప్రవేశపెట్టినట్లు సమాచారం. ఇటీవల జైపూర్‌లో రైలులో ప్రయాణించే విద్యార్థుల ప్రయాణ టిక్కెట్లను టికెట్ ఇన్‌స్పెక్టర్ తనిఖీ చేస్తున్నాడు. ఆ సమయంలో విద్యార్థులు తమ మొబైల్ ఫోన్‌లలో కలిగి ఉన్న అన్ని టిక్కెట్లు నిజమైన టిక్కెట్లుగా కనిపించాయి.



## నా ఇష్టాన్ని ఎవరూ అర్థం చేసుకోలేదు.. పెళ్లి రద్దు తర్వాత తొలిసారి స్పందించిన స్మృతీ

స్మృతీ మందాన.. ప్రముఖ క్రికెటర్ గా భారీ పాపులారిటీ సొంతం చేసుకున్న ఈమె.. ఈ మధ్యకాలంలో ఎక్కువగా వ్యక్తిగత కారణాలవల్ల వార్తల్లో నిలుస్తున్న విషయం తెలిసిందే. ప్రముఖ సంగీత స్వరకర్త పలాశ్ ముచ్చల్ తో ప్రేమలో పడి ,ఈ ఏడాది నవంబర్ లో నిశ్చితార్థం చేసుకున్నారు. పెళ్లికి కూడా అన్ని ఏర్పాట్లు జరిగిపోయాయి. అయితే సడన్ గా స్మృతీ మందాన తండ్రి హాస్పిటల్ పాలవడం.. ఆ మరుసటి రోజు పలాశ్ ముచ్చల్ కూడా హాస్పిటల్లో అనారోగ్యంతో చేరారు. త్వరలోనే పెళ్లి కూడా చేసుకోబోతున్నారు అనుకున్న ఈ జంట సడన్గా పెళ్లిని రద్దు చేసుకుంటూ సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు. వెంకీ చేతిలో బ్యాగ్ మల్లీశ్వరి 2.0! ఇకపోతే వీరిద్దరూ పెళ్లి రద్దు చేసుకోవడానికి అసలు కారణాన్ని తెలియజేయలేదు. కానీ తమ నిర్ణయాన్ని గౌరవించాలని, తమ గోప్యతకు భంగం కలిగించకూడదు అంటూ సోషల్ మీడియా వేదికగా అభ్యర్థించిన విషయం తెలిసింది. ఇకపోతే ఇప్పుడు పెళ్లి రద్దు తర్వాత తొలిసారి ఒక కార్యక్రమంలో పాల్గొన్న స్మృతీ మందాన చేసిన కామెంట్లు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. ముఖ్యంగా తనను ఎవరు అర్థం చేసుకోలేదని, ఇక దానికంటే మించింది మరొకటి లేదు అంటూ చెప్పుకొచ్చింది. అఖండ 2 ఓవర్సీస్.. ఇది పెద్ద పరీక్షే! ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన అమెజాన్ సంభవ్ సమ్మిట్ లో పాల్గొన్న స్మృతీ మందాన మాట్లాడుతూ.. "క్రికెట్ కంటే నాకు మరేది కూడా ఇష్టం లేదు. ఇండియన్ జెర్సీ ధరించామంటే సమస్యలన్నింటినీ పక్కన పెట్టేసి.. ఎలాగైనా సరే విజయం సాధించాలనే కోరిక మనలో బలంగా పాతుకుపోతుంది. ముఖ్యంగా ఆ ఆలోచన మాత్రమే జీవితంపై దృష్టి పెట్టడానికి సహాయపడుతుంది. నిజానికి నాకు చిన్నప్పుడే బ్యాటింగ్ పట్ల ఎంతో పిచ్చి ఉండేది. కానీ దానిని ఎవరూ అర్థం చేసుకోలేదు. అయితే నా మనసులో నేను ఎప్పటికైనా ప్రపంచ ఛాంపియన్ అని పిలవబడాలని కోరుకున్నాను. కి ఊపిరి పోసే ప్రాజెక్ట్ ఏది..? నిజానికి నేను ముక్కు సూటిగా మాట్లాడే వ్యక్తిని. దేని గురించి ఎక్కువగా ఆలోచించి నా జీవితాన్ని కష్టాల మయం చేసుకోను. నేను నమ్మేది ఒక్కటే తెరవెనుక ఎంత పనిచేసిన మైదానంలో ఏం చేస్తున్నారు అనేదే అందరూ చూసి తీర్పు ఇస్తారు. కానీ నేను.. నన్ను లేదా జట్టు గురించి తీర్పు చెప్పేది మనం తెర వెనుక చేసే పని మాత్రమే". అంటూ స్మృతి మందాన చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఈమె చేసిన కామెంట్లు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. బాలయ్య 'అఖండ-2'.. బోయపాటికి ఇప్పుడు అవసరం! స్మృతీ మందాన విషయానికి వస్తే.. స్మృతి శ్రీనివాస్ మందాన ఈమె భారత మహిళా జాతీయ జట్టు తరపున ఆడే భారత క్రికెటర్ గా పేరు సొంతం చేసుకుంది. తన అద్భుతమైన ప్రదర్శనతో ఎన్నో విజయాలను అందుకుంది. 2018 జూన్ లో భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు ఈమెను ఉత్తమ మహిళ అంతర్జాతీయ క్రికెటర్ గా పేర్కొంది. ఐసిసి వన్డే ప్లేయర్ ఆఫ్ ది ఇయర్ గా 2018లో ఎంపికయింది అలాగే అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఈమెకు ఉత్తమ మహిళా క్రికెటర్ గా అవార్డును ప్రధానం చేశారు.

## అఖండ 2 ఓవర్సీస్.. ఇది పెద్ద పరీక్షే!



నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్ లో వస్తున్న 'అఖండ 2: తాండవం' పై అంచనాలు ఎలా ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. డివోషనల్ టచ్ తో కూడిన మాస్ సినిమా కావడంతో ఫ్యామిలీస్, మాస్ ఆడియెన్స్ ఈ సినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే ఇప్పుడు ఈ సినిమా ఓవర్సీస్ బిజినెస్ వ్యవహారం ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. అఖండ ముందు వరకు బాలకృష్ణ సినిమాలకు ఓవర్సీస్ లో ఒక లిమిటెడ్ మార్కెట్ ఉండేది. కానీ అఖండ సినిమా ఆ లెక్కలను మార్చేసింది. దీంతో సీక్వెల్ కు అక్కడ భారీ డిమాండ్ ఏర్పడింది. తాజా సమాచారం ప్రకారం ఓవర్సీస్ రైట్స్ మొత్తం ఒకే బయ్యర్ తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే మొదట అనుకున్న డీల్ కు, ఇప్పటి పరిస్థితికి కొంత తేడా వచ్చింది. సినిమా విడుదల వాయిదా పడటం, అనుకున్న సమయానికి రాకపోవడంతో ఫైనాన్షియల్ గా డీల్స్ లో కొన్ని మార్పులు జరిగాయట. మారుతి లిస్ట్ లో మెగాస్టార్..? దీంతో ఇప్పుడు నార్త్ అమెరికాలో 'అఖండ 2' బ్రేక్ ఈవెన్ టార్గెట్ రివైజ్ అయినట్లు సమాచారం. లేటెస్ట్ ట్రేడ్ లెక్కల ప్రకారం ఈ సినిమా అక్కడ సేఫ్ జోన్ లోకి రావాలంటే ఏకంగా 1.5 మిలియన్ డాలర్లు రాబట్టాల్సి ఉందట. ఇది చిన్న టార్గెట్ ఏమీ కాదు. బాలయ్య కెరీర్ లోనే ఇది ఓవర్సీస్ లో అత్యంత పెద్ద టార్గెట్ అని చెప్పవచ్చు. గతంలో బాలయ్య సినిమాలు అక్కడ మంచి విజయాలు సాధించినా, ఈ మార్క్ ను టచ్ చేయడం అనేది ఒక సవాలే. ఎందుకంటే బాలకృష్ణ కెరీర్ లో అక్కడ హైయెస్ట్ గ్రాసర్స్ గా నిలిచిన సినిమాలు కూడా ఈ నెంబర్ కు కొంచెం దూరంలోనే ఆగిపోయాయి. ఉదాహరణకు సూపర్ హిట్ అయిన 'భగవంత్ కేసరి' అక్కడ సుమారు 1.26 మిలియన్ డాలర్లు రాబట్టింది. అలాగే 'వీరసింహారెడ్డి' కూడా దాదాపు అదే రేంజ్ లో కలెక్షన్స్ సాధించింది. అంటే ఇప్పుడు 'అఖండ 2' హిట్ అనిపించుకోవాలంటే బాలయ్య తన పాత రికార్డులను బద్దలు కొట్టడమే కాకుండా, కెరీర్ బెస్ట్ ఫిగర్స్ ను నమోదు చేయాల్సి ఉంటుంది. వెంకీ చేతిలో బ్యాగ్ మల్లీశ్వరి 2.0! నిజానికి 1.5 మిలియన్ డాలర్లు అనేది మిగతా స్టార్ హీరోలకు సాధారణ విషయం కావచ్చు కానీ, బాలయ్య మార్కెట్ కు ఇది గట్టి టార్గెట్. సినిమా టాక్ ఏమాత్రం తేడా కొట్టినా బయ్యర్లకు నష్టాలు తప్పవు. కేవలం ఆరంభంలో వచ్చే ఓపెనింగ్స్ మీదే కాకుండా, లాంగ్ రన్ ఉంటేనే ఈ బ్రేక్ ఈవెన్ మార్క్ ను దాటగలరు. అయితే అఖండ సిరీస్ కు ఉన్న బ్రాండ్ ఇమేజ్, శివ తత్వం సెంటిమెంట్ వర్కవుట్ అయితే ఈ టార్గెట్ ను రీచ్ అవ్వడం అసాధ్యమేమీ కాదు. కాకపోతే కంటెంట్ ఎక్స్ట్రార్డినరీగా ఉండాలి. మామూలు హిట్ టాక్ వస్తే సరిపోదు, బ్లాక్ బస్టర్ టాక్ వస్తేనే నార్త్ అమెరికాలో బాలయ్య ఈ 1.5 మిలియన్ డాలర్ల మార్క్ ని దాటగలరు. మరి బాలయ్య ఈ టార్గెట్ ను ఎలా ఛేదిస్తారో చూడాలి.

## బాలయ్య 'అఖండ-2'.. బోయపాటికి ఇప్పుడు అవసరం!



**ప్రపంచవ్యాప్తంగా పాన్ ఇండియా రేంజ్ లో రిలీజ్ కానున్న అఖండ 2పై ఆడియన్స్ లో భారీ అంచనాలు ఉన్నాయి.**

టాలీవుడ్ సీనియర్ హీరో నందమూరి బాలకృష్ణ లీడ్ రోల్ లో బోయపాటి శ్రీను తెరకెక్కించిన లేటెస్ట్ మూవీ అఖండ 2: తాండవం. ఇప్పటికే ప్రేక్షకుల ముందుకు వచ్చి బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచిన అఖండకు సీక్వెల్ గా రూపొందిన ఆ సినిమా డిసెంబర్ 12వ తేదీన రిలీజ్ కానుంది. మరికొన్ని గంటల్లో ప్రీమియర్స్ తో సందడి మొదలు కానుంది. ప్రపంచవ్యాప్తంగా పాన్ ఇండియా రేంజ్ లో రిలీజ్ కానున్న అఖండ 2పై ఆడియన్స్ లో భారీ అంచనాలు ఉన్నాయి. ఒక్కో అప్డేట్ తో మేకర్స్ వాటిని పెంచుకుంటూ పోతున్నారు. కొత్త కొత్త అప్డేట్స్ తో సందడి చేస్తూ మంచి బజ్ క్రియేట్ చేస్తున్నారు. ఏదేమైనా సినిమా ఇప్పుడు బ్లాక్ బస్టర్ హిట్ అవుతుందని అంతా ఎక్స్పెక్ట్ చేస్తున్నారు. మారుతి లిస్ట్ లో మెగాస్టార్..? మేకర్స్ కూడా అదే నమ్మకంతో ఉన్నారు. ముఖ్యంగా డైరెక్టర్ బోయపాటి శ్రీను అని చెప్పాలి. ఎందుకంటే ఆయనకు ఇప్పుడు భారీ హిట్ అవసరం. చాలా కీలకం కూడా. బాలయ్యతో అఖండ చేసి పెద్ద విజయాన్ని సొంతం చేసుకున్న బోయపాటి.. ఆ తర్వాత నుంచి ఇప్పటి ఒక్క మూవీ మాత్రమే రూపొందించారు. అదే రామ్ పోతినేని స్కంద. భారీ అంచనాల మధ్య రెండేళ్ల క్రితం రిలీజ్ అయిన స్కంద మూవీ డిజాస్టర్ గా మిగిలింది. ఆ సమయంలో బోయపాటి శ్రీను విమర్శలు కూడా ఎదుర్కొన్నారు. స్కంద తర్వాత అఖండ 2 తాండవంతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఆ సినిమాతో కమ్ బ్యాక్ ఇవ్వాలని చూస్తున్నారు. ఇవ్వాల్సిన అవసరం కూడా ఎంతైనా ఉంది. వెంకీ చేతిలో బ్యాగ్ మల్లీశ్వరి 2.0! అయితే బోయపాటి, బాలయ్య కాంబినేషన్ కు ఎలాంటి క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. ఇప్పటికే వారి కాంబినేషన్ లో వచ్చిన సినిమాలు అన్నీ సూపర్ హిట్లే. ఒక్కటి కూడా నిరాశపరిచిందని చెప్పలేం. సింహా, లెజెండ్, అఖండ.. మూడు కూడా ఆడియన్స్ ను ఆకట్టుకున్నాయి. బాక్సాఫీస్ వద్ద కమర్షియల్ గా కూడా వర్కౌట్ అయ్యాయి. కాబట్టి ఇప్పుడు అఖండ 2 క్లిక్ అవుతుందని కూడా అంచనాలు ఉన్నాయి. ఆ సినిమా కోసం బోయపాటి కొన్ని నెలల పాటు స్క్రిప్ట్ వర్క్ చేశారు. దర్శకత్వం వహించే విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకున్నారు. బాలయ్య ఇమేజ్ కు తగ్గట్టు మూవీని తీర్చిదిద్దారని తెలుస్తోంది. అదే సమయంలో అఖండ విజయం.. బోయపాటికి నెక్స్ట్ మూవీ విషయంలో హెల్ప్ అవుతుంది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తో ఆయన తన తదుపరి సినిమా చేయనున్నారని సమాచారం. మరి అఖండ 2 తాండవం ఎలాంటి రిజల్ట్ సాధిస్తుందో వేచి చూడాలి.



## ప్రభాస్ ను నమ్మి.. రూ.4500 కోట్లా?

ప్రభాస్ సినిమాల లైనప్ చూస్తే ఇండస్ట్రీలో ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. బాహుబలి తర్వాత ఆయన మార్కెట్ రేంజ్ పెరిగిన మాట వాస్తవమే అయినా, ప్రతీ సినిమాకు వందల కోట్ల బిజినెస్ జరగడం అనేది చిన్న విషయం కాదు. ప్రస్తుతం ప్రభాస్ చేతిలో ఉన్న ఐదు సినిమాలు బడ్జెట్ పరంగానే కాదు, బిజినెస్ పరంగా కూడా భారీగానే ఉన్నాయి. అయితే ఈ సినిమాలపై మార్కెట్ లో వినిపిస్తున్న లెక్కలు చూస్తుంటే ఆశ్చర్యం కలగకమానదు. ముందుగా మారుతి దర్శకత్వంలో వస్తున్న 'ది రాజా సాబ్' పై బయట బజ్ కాస్త తక్కువగానే ఉన్నా, హారర్ కామెడీ జానర్ కాబట్టి సేఫ్ జోన్ లోనే ఉంది. దీనికి దాదాపు రూ. 400 కోట్ల వరకు బిజినెస్ జరిగే ఛాన్స్ ఉందట. ఇక హను రాఘవపూడి 'ఫౌజీ' సినిమా వార్ డ్రామాగా వస్తోంది. దర్శకుడికి ఉన్న క్లాస్ ఇమేజ్, ప్రభాస్ మాస్ ఇమేజ్ కలిస్తే.. ఈ సినిమా మీద ట్రేడ్ లో రూ. 600 కోట్ల వరకు అంచనాలు ఉన్నాయి. మారుతి లిస్ట్ లో మెగాస్టార్..? ఇక అసలైన మార్కెట్ పెద్ద సినిమాల దగ్గరే ఉంది. ప్రశాంత్ నీల్ 'సలార్ 2' కు పార్ట్ 1 సక్సెస్ బాగా ప్లస్ అవుతుంది. ఆ హైప్ తో ఈజీగా రూ. 800 నుంచి 900 కోట్ల బిజినెస్ ఆశించవచ్చు. అలాగే సందీప్ రెడ్డి వంగాతో చేయబోయే 'స్పిరిట్' సినిమాపై ఉన్న క్రేజ్ వేరు. ఈ కాంబినేషన్ కున్న డిమాండ్ దృష్ట్యా రూ. 1200 కోట్ల వరకు బిజినెస్ జరిగినా ఆశ్చర్యం లేదు. వీటన్నింటిలో పెద్దది 'కల్కి 2'. మొదటి భాగం గ్లోబల్ గా ఆడింది కాబట్టి, రెండో భాగం బిజినెస్ అంతకు మించి ఉండబోతోంది. రైట్స్ పరంగా చూసుకుంటే ఇది రూ. 1350 కోట్ల మార్కును టచ్ చేసే అవకాశం ఉంది. ఇలా చూస్తే ప్రతీ సినిమా తనదైన స్థాయిలో మార్కెట్ ను సెట్ చేసుకుంటూ పోయేలా కనిపిస్తోంది. అయితే ఇవన్నీ ప్రస్తుతం వినిపిస్తున్న ప్రాథమిక అంచనాలు మాత్రమే. వెంకీ చేతిలో బ్యాగ్ మల్లీశ్వరి 2.0! ఈ ఐదు సినిమాల మొత్తం లెక్కలు ఒకసారి గమనిస్తే అసలు విషయం అర్థమవుతుంది. రాజా సాబ్ నుంచి కల్కి 2 వరకు ప్రభాస్ లైనప్ లో ఉన్న సినిమాలన్నింటినీ కలిపి చూస్తే.. రాబోయే రోజుల్లో ప్రభాస్ మీద జరగనున్న టోటల్ బిజినెస్ లెక్కలు మారుతున్నాయి. ట్రేడ్ వర్గాల అంచనా ప్రకారం.. ఈ ఐదు సినిమాల మొత్తం బిజినెస్ దగ్గర దగ్గర రూ. 4000 వేల నుంచి 4500 కోట్ల వరకు జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఒక హీరో మార్కెట్ ఈ రేంజ్ లో ఉండటం విశేషమే. అయితే ఇంత భారీ బిజినెస్ జరగడం ఎంత గొప్పో, అంతే రిస్క్ తో కూడుకున్న పని కూడా. ఏ చిన్న తేడా వచ్చినా బయ్యర్లు నష్టపోయే ప్రమాదం ఉంది. కేవలం కాంబినేషన్ల క్రేజ్ మీదే కాకుండా కంటెంట్ కూడా స్ట్రాంగ్ గా ఉంటేనే ఈ నెంబర్లు సాధ్యమవుతాయి. మరి బాక్సాఫీస్ దగ్గర ప్రభాస్ ఈ టార్గెట్ ను ఎలా రీచ్ అవుతారో, ఈ 4500 కోట్ల మార్కును ఎలా జస్టిఫై చేస్తారో వేచి చూడాలి.



## రిసార్ట్ లో ప్రగ్యా హెయలు.. హాట్ ట్రీట్ కి ఫ్యాన్స్ గుండెల్లో గుబులు!



ప్రగ్యా జైస్వాల్.. సినిమాల కంటే నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ ప్రేక్షకులను అలరించే ఈ ముద్దుగుమ్మ.. ఎప్పటికప్పుడు తన హాట్ ట్రీట్ తో కుర్రకారు గుండెల్లో గుబులు పుట్టిస్తోంది అనడంలో సందేహం లేదు. ఇందులో భాగంగానే తాజాగా ఫ్యామిలీ, ఫ్రెండ్స్ తో కలిసి వెకేషన్ లో భాగంగా ఒక రిసార్ట్ కు వెళ్లిన ఈమె.. అక్కడ తన అందాలతో హాట్ ఫోజులతో కుర్రకారుకు నిద్ర లేకుండా చేస్తోందని చెప్పవచ్చు. తాజాగా ఇంస్టాగ్రామ్ వేదికగా ప్రగ్యా జైస్వాల్ షేర్ చేసిన ఈ ఫోటోలు చూసి అభిమానులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. మారుతి లిస్ట్ లో మెగాస్టార్..? ముఖ్యంగా సీబ్లూ, ఎల్లో కలర్ కాంబినేషన్ లో షర్టు, షార్ట్ ధరించి తన అందాలతో మెస్మరైజ్ చేసిన ఈమె.. మరో ఫోటోలో బికినీ అందాలతో ఆశ్చర్యపరిచింది. ఇంకొన్ని ఫోటోలలో షిప్పులో ఫ్యామిలీ, ఫ్రెండ్స్ తో ఎంజాయ్ చేస్తున్న ఫోటోలు అలాగే రిసార్ట్ లో వారు ఇష్టంగా తీసుకున్న డెసర్ట్ కు సంబంధించిన ఫోటోలను కూడా ప్రగ్యా జైస్వాల్ షేర్ చేసింది. ఇక ప్రస్తుతం వెకేషన్ లో ఈమె చిల్ అవుతూ ఎంజాయ్ చేస్తున్న మూమెంట్స్ కి సంబంధించిన ఫోటోలు అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ ఫోటోలలో ప్రగ్యా జైస్వాల్ ను చూస్తుంటే ఈమె ఏ రేంజ్ లో వెకేషన్ ని ఆస్వాదిస్తుందో అర్థం అవుతోంది అంటూ కామెంట్లు చేస్తున్నారు. మొత్తానికైతే ఇలా వెకేషన్స్ తో తన మైండ్ ను మరింత రీఫ్రెష్ చేసుకుంటుంది ఈ ముద్దుగుమ్మ. వెంకీ చేతిలో బ్యాగ్ మల్లీశ్వరి 2.0! ప్రగ్యా జైస్వాల్ విషయానికి వస్తే.. మధ్యప్రదేశ్ లోని జబల్పూర్ లో జన్మించిన ఈమె.. పూణేలోని సింబయాసిస్ లా స్కూల్లో చదివింది. సింబయాసిస్ విశ్వవిద్యాలయంలో చదువుతున్నప్పుడు వివిధ రకాల అందాల పోటీలలో పాల్గొని విజయాన్ని అందుకున్న ఈమె.. క్రమంగా మోడల్గా ఎదిగింది. కళా , సంస్కృతి రంగంలో ఈమె సాధించిన విజయానికి 2014 జనవరి 22న సింబయాసిస్ సాంస్కృటిక్ పురస్కారం లభించింది . కాలక్రమేనా మోడల్గా అవతరించిన ప్రగ్యా జైస్వాల్ ఫెమినా మిస్ ఇండియా 2018 పోటీలలో పాల్గొని.. మిస్ ఫ్రెష్ ఫేస్, మిస్ డ్యాన్సింగ్ క్వీన్, మిస్ ఫ్రెండ్ ఆఫ్ ఎర్త్ వంటి టైటిల్స్ ను సొంతం చేసుకుంది. మిలీనియం హైపర్ మార్కెట్ ఫర్ దుబాయ్, డాబర్ వాటిక, ఎఫ్బిబి, రిలయన్స్ డిజిటల్ వంటి పాపులర్ బ్రాండ్స్ కు అంబాసిడర్ గా కూడా పనిచేసింది. అఖండ 2 ఓవర్సీస్.. ఇది పెద్ద పరీక్షే! ఇక మరొకవైపు సినీ రంగంలోకి కూడా అడుగుపెట్టింది ఈ ముద్దుగుమ్మ. 2015లో ఒకేసారి తెలుగు, హిందీ, తమిళ్ భాషలలో చిత్రాలు చేసి సినీ రంగంలోకి అరంగేట్రం చేసింది. అలా 2015లో మిర్చి లాంటి కుర్రాడు అనే సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది. క్రిష్ దర్శకత్వంలో వరుణ్ తేజ్ హీరోగా వచ్చిన కంచే సినిమాలో హీరోయిన్గా నటించి భారీ పాపులారిటీ అందుకుంది. అంతేకాదు ఇందులో ఉత్తమ నటన కనబరిచినందుకు ఈమెకు ఉత్తమ నటి విభాగంలో గద్దర్ అవార్డు కూడా లభించింది. అఖండ, డాకు మహారాజ్ సినిమాలతో ప్రేక్షకులను అలరించింది ఈ ముద్దుగుమ్మ.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com